Published from Visakhapatnam PRGI NO:APTEL/25/A1888

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




విశాఖపట్నం Visakhapatnam | సంపుటి : 01 Vol.No : 01 | సంచిక : 230 Issue No : 230 | ఆదివారం Sunday | ఆగస్టు 9, 2026 9 AUGUST 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## గొడ్డలి పార్టీ కుట్రలను ఎప్పటికప్పుడు

# తిప్పికొట్టాలి

## కేడర్‌కు చంద్రబాబు పిలుపు

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, అదే సమయంలో 'గొడ్డలి పార్టీ' చేస్తున్న కుట్రలు, దుష్ప్రచారాలను ఎప్పటికప్పుడు సమర్థంగా తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో యూనిట్ ఇంఛార్జ్‌ల కోసం నిర్వహించిన శిక్షణా తరగతులకు ఆయన హాజరై ప్రసంగించారు. కార్యకర్తల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకే ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పార్టీ భావజాలాన్ని అర్థం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు.

- చేసిన మంచిని చెప్పకపోతే, తప్పుడు ప్రచారమే నిజమనుకుంటారు
- టీడీపీ యూనిట్ ఇంఛార్జ్‌ల కోసం శిక్షణా తరగతులు
- ప్రభుత్వ పథకాలు, మంచి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచన
- డీఎస్సీపై ప్రతిపక్షం చేసిన దుష్ప్రచారాన్ని సమర్థంగా ఎదుర్కొన్నామని వెల్లడి
- పార్టీలో క్రమశిక్షణ తప్పితే జీరో టాలరెన్స్ విధానం ఉంటుందని హెచ్చరిక
- ప్రతి ఎన్నికలోనూ గతంలో కంటే ఎక్కువ ఓట్లు సాధించాలని లక్ష్య నిర్దేశం



2 లో

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు వివరించాలి. అలా చేయకపోతే, తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మే ప్రమాదం ఉంటుంది. అందుకే చిన్నపామునైనా పెద్ద కర్రతో కొట్టాలి. గొడ్డలి పార్టీ చేసే కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలి" అని స్పష్టం చేశారు. ఇటీవల డీఎస్సీ పరీక్షల నిర్వహణలో గొడ్డలి పార్టీ దుష్ప్రచారం చేసేందుకు ప్రయత్నించిందని, అయితే దానికి ప్రభుత్వం గట్టిగా కౌంటర్లు ఇవ్వగలిగిందని గుర్తుచేశారు. "పరీక్షల నిర్వహణలో ఎలాంటి తప్పిదాలు జరగలేదని మేము వాస్తవాలు చెప్పడం వల్లే.. గొడ్డలి పార్టీ మినహా కొన్ని ఇతర పార్టీలకు చెందిన నేతలు కూడా తప్పులు జరగలేదని బహిరంగంగా చెబుతున్నారు.

ప్రపంచం ఎలా మారుతుందో చెప్పలేం..కానీ,

# గెలవాలంటే..!

## యువతకు మోదీ కీలక సందేశం

- ఎప్పటికప్పుడు నేర్చుకునేవారే విజయం సాధిస్తారన్న మోదీ
- టెక్నాలజీతో ఉద్యోగాలు, పరిశ్రమలు మారుతున్నాయని వ్యాఖ్య
- యువత నిర్ణయాలు 'వికసిత్ భారత్'పై ప్రభావం చూపుతాయని వెల్లడి
- వచ్చే 30-35 ఏళ్లు యువతకు కీలకమని హితవు
- పరిశోధన, కొత్త ఆలోచనల్లో అవకాశాలు పెరుగుతున్నాయని వెల్ల

న్యూఢిల్లీ : ప్రపంచం వేగంగా మారుతోంది.. టెక్నాలజీతో పాటు ఉద్యోగాలు, పరిశ్రమలు కూడా కొత్త రూపం దాలుస్తున్నాయని ప్రధాని మోదీ అన్నారు. ఈ ప్రయాణంలో ఎప్పటికప్పుడు నేర్చుకుంటూ ఉండేవారే భవిష్యత్తులో విజయం సాధిస్తారని అన్నారు.ఐఐటీ ఢిల్లీ స్నాతకోత్సవంలో శనివారం మోదీ ప్రసంగించారు. ప్రపంచంలో వ్యూహాత్మక మార్పులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. టెక్నాలజీ అభివృద్ధి ఈ మార్పులకు ప్రధాన కారణమని పేర్కొన్నారు. రాబోయే 20-30 ఏళ్లలో ప్రపంచం ఎలా ఉంటుందో కచ్చితంగా చెప్పలేమన్నారు. అయితే మార్పులు సవాళ్లతో పాటు కొత్త అవకాశాలను కూడా తీసుకొస్తాయని తెలిపారు.



ప్రస్తుత తరం యువతకు ప్రత్యేక బాధ్యత ఉందని మోదీ అన్నారు. వచ్చే 30-35 ఏళ్లలో వారు తీసుకునే నిర్ణయాలు 'వికసిత్ భారత్' ప్రయాణంపై ప్రభావం చూపుతాయని చెప్పారు. తాము తీసుకునే ప్రతి నిర్ణయం దేశానికి ఎలా ఉపయోగపడుతుందో యువత ఆలోచించాలని సూచించారు.

- మిగతా 2లో..

## ప్రజాదరణతో...

- 13వ రోజుకు చేరిన "ఇంటింటికీ తెలుగుదేశం"
- ఒక్కరోజే 3.56 లక్షల ఇళ్ల సందర్శన
- 13 రోజుల్లో మొత్తం 37.21 లక్షల ఇళ్లను టీడీపీ శ్రేణులు
- ప్రతి ఇంటికీ కూటమి పభుత్వ '2 ఏళ్ల నమ్మకం
- అభివృద్ధి, సంక్షేమం' ఫలాలు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో సాధించిన అపూర్వ అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఇంటింటికీ తెలుగుదేశం - 2 ఏళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమం విజయవంతంగా 13వ రోజుకు చేరుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుండి విశేష ఆదరణ లభిస్తుండటంతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు రోజురోజుకూ మరింత ఉత్సాహంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. కార్యక్రమంలో భాగంగా 13వ రోజు ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా 3.56 లక్షల ఇళ్లను టీడీపీ శ్రేణులు సందర్శించారు. దీంతో గత 13 రోజుల్లో మొత్తంగా 37.21 లక్షల ఇళ్లను టీడీపీ నాయకులు, కార్యకర్తలు సందర్శించారు.

- మిగతా 2లో..

అప్పులు పెంచి.. ఆదాయం తగ్గించి..

# ఇదేనా ప్రగతి?

### రైతు, మహిళ, యువత జీవితాల్లో మార్పు లేకుండా ప్రోగ్రెస్ ఎలా సాధ్యం?

- లెక్కల్లో గొప్పలు.. ప్రజల జీవితాల్లో పతనం ఇదేనా మీ పాలన?
- పెట్టుబడులు, ఉద్యోగాలు, సంక్షేమంపై వాస్తవాలు చెప్పే ధైర్యం మీకుందా?
- ప్రజల జీవితాల్లో ప్రోగ్రెస్ ఏది?
- ప్రచారం కాదు.. వాస్తవాలు చెప్పండి
- పెట్టుబడులు ఎక్కడ.. ఉద్యోగాలు ఎక్కడ?
- అప్పులపై అసలు లెక్కలేంటి?
- సంపద సృష్టి.. ఆదాయం ఎందుకు లేదు?
- రైతుకు మేలు ఎక్కడ జరిగింది?
- మహిళలకు హామీలు ఏమయ్యాయి?
- యువతకు ఉద్యోగాలు ఎక్కడున్నాయి?
- పథకాల అమలులో ఎందుకీ జాప్యం?
- జగన్ పాలనపై గణాంకాలే సాక్ష్యం
- నాడు-నేడు అభివృద్ధి ఏమైంది?
- ఆరోగ్యశ్రీకి బిల్లుల పెండింగ్ ఎందుకు?
- పోలవరంపై మాటలు.. పనులు ఎక్కడ?
- వెన్నుపోటు పార్టీ కూటమి
- అమరావతి పేరుతో రియల్ ఎస్టేట్
- వైట్ పేపర్లు.. వాస్తవాలు మాత్రం లేవు
- ప్రోగ్రెస్ రిపోర్ట్ కాదు.. ప్రజల తీర్పే ముఖ్యం
- ఆదాయం తగ్గితే ప్రగతి ఎలా?
- ద్రవ్య లోటు ఒట్టి బూటకమా?
- ప్రాథమిక లోటు ఎందుకు పెరిగింది?
- సంక్షేమంలో కోత.. ప్రచారంలో పెరుగుదల
- ప్రజల సమస్యలపై ప్రభుత్వం ఎందుకు ఉలిక్కిపడుతోంది?
- లెక్కలు ఒకటి.. ప్రచారం మరొకటి
- పెట్టుబడులపై ప్రభుత్వ లెక్కలు బూటకమేనా?
- ప్రోగ్రెస్ ఉందో లేదో ప్రజలే చెబుతారు
- మాజీమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్



ప్రజాభూమి ప్రతినిధి,హైదరాబాద్ : వెన్నుపోటు పార్టీ కూటమి ప్రభుత్వం విడుదల చేసిన ప్రోగ్రెస్ రిపోర్ట్ పచ్చి అబద్ధాల పుట్ట అని, వైట్ పేపర్లు, ప్రోగ్రెస్ రిపోర్టుల పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలను దారుణంగా మోసం చేస్తున్నారని ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ధ్వజమెత్తారు.

వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలపై వెన్నుపోటు పార్టీ కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబునాయుడు చేస్తున్న అసత్య ప్రచారాలను, అప్పులపై చెబుతున్న బూటకాలను ఆయన ఆధారాలతో సహా తిప్పికొట్టారు.

2 లో



మూడేళ్లుగా మహిళా రిజర్వేషన్ చట్టాన్ని ఎందుకు అమలు

# చేయలేదు?..

## కేంద్రానికి రాహుల్ గాంధీ ప్రశ్న

- మహిళా రిజర్వేషన్ బిల్లుపై రిజిజుకు రాహుల్ కౌంటర్
- 2023లోనే బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని వెల్లడి
- మహిళా రిజర్వేషన్లను డీలిమిటేషన్‌తో ముడిపెట్టొద్దని వ్యాఖ్య
- 2023 చట్టాన్ని ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని డిమాండ్

న్యూఢిల్లీ : మహిళా రిజర్వేషన్ బిల్లుపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు చేసిన వ్యాఖ్యలకు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ కౌంటర్ ఇచ్చారు. 2023లోనే కాంగ్రెస్ పూర్తి మద్దతుతో బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని గుర్తుచేశారు. మూడేళ్లు గడిచినా చట్టాన్ని ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు.'పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిగా మీకంటే ఈ విషయం గురించి ఎవరికీ ఎక్కువగా తెలియదు. మహిళా రిజర్వేషన్ బిల్లు 2023లోనే కాంగ్రెస్ పూర్తి మద్దతుతో ఏకగ్రీవంగా ఆమోదం పొందింది' అని రాహుల్‌గాంధీ 'ఎక్స్'లో పేర్కొన్నారు.మహిళా రిజర్వేషన్లను డీలిమిటేషన్‌తో ఎందుకు ముడిపెడుతున్నారని ప్రశ్నించారు. 2023లో ఆమోదించిన చట్టాన్ని ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని స్పష్టం చేశారు.


2 పేజీలో..

## జూరాలకు పోటెత్తుతున్న వరద..

### 30 గేట్లు ఎత్తి నీటి విడుదల

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్ : జూరాల ప్రాజెక్టుకు వరద ఉద్ధృతి కొనసాగుతోంది. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో అధికారులు ప్రాజెక్టు 30 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు.

- మిగతా 2 లో..





2 పేజీలో..

అస్సాంలో వరదల

# బీభత్సం

### 98 మంది మృతిఅస్సాం

అస్సాం : అస్సాంలో వరద ఉధృతి కొనసాగుతోంది. శనివారం నాటికి రాష్ట్రవ్యాప్తంగా 1.55 లక్షల మందికి పైగా ప్రజలు వరద ప్రభావానికి గురయ్యారు. చరైదేవ్ జిల్లాలో మరో వ్యక్తి మృతి చెందడంతో ఈ ఏడాది వరదల్లో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 98 కి చేరినట్లు అధికారులు తెలిపారు. గత రోజుతో పోలిస్తే వరద ప్రభావిత జిల్లాల సంఖ్య 15 నుంచి 13కి తగ్గినప్పటికీ, ప్రజలపై వరద ప్రభావం ఇంకా కొనసాగుతూనే ఉంది. గోలఘాట్ జిల్లాలో అత్యధికంగా 58,750 మంది నిరాశ్రయులు కాగా, ఆ తర్వాతి స్థానాల్లో శివసాగర్ (48,286), జోహాట్ (25,259) జిల్లాలు తీవ్రంగా నష్టపోయాయి.

మెగా డీఎస్సీని దగా


# డీఎస్సీగా మార్చారు..

- లోకేశ్ రాజీనామా చేయాలి : రోజా డిమాండ్
- డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలన్న రోజా
- లంచాలు తీసుకుని అనర్హులకు ఉద్యోగాలు ఇచ్చారని ఆరోపణ
- ప్రధాని మోదీ స్పందించి చర్యలు తీసుకోవాలన్న రోజా



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఏపీ డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాల ప్రక్రియలో తీవ్ర అక్రమాలు జరిగాయని, దీనిపై తక్షణమే సీబీఐ విచారణకు ఆదేశించాలని మాజీ మంత్రి, వైసీపీ నేత రోజా డిమాండ్ చేశారు. వైసీపీ పిలుపు మేరకు నగరిలో చేపట్టిన మూడో రోజు రిలే నిరాహార దీక్షలో ఆమె మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ ఈ అక్రమాలపై ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. మెరిట్ ఉన్న అర్హులైన అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వకుండా, లంచాలు దండుకుని అనర్హులకు కట్టబెట్టారని తీవ్రంగా ఆరోపించారు. ఈ ఘటనలపై మంత్రి నారా లోకేశ్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ స్పందించి రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

2 పేజీలో..



వైసీపీవి దిగజారుడు

# రాజకీయాలు

- నిమ్మల రామానాయుడు
- డీఎస్సీ నియామకాలను అడ్డుకోవడానికి వైసీపీ 356 పిటిషన్లు వేయించిందన్న నిమ్మల
- జగన్ అండ్ కో రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని మండిపాటు
- ఐదేళ్ల పాలనలో ఉద్యోగాలు ఎందుకు భర్తీ చేయలేదో జగన్ చెప్పాలని డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాలను అడ్డుకోవడానికి గతంలో 356 పిటిషన్లు వేయించిన వైసీపీ, ఇప్పుడు నిరుద్యోగుల పేరుతో ఆందోళనలు చేయడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మండిపడ్డారు. పాలకొల్లు నియోజకవర్గంలో రూ.2 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఈరోజు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. డీఎస్సీపై జగన్ అండ్ కో రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని, వారి కుట్రలకు ప్రభుత్వం తలొగ్గేది లేదని స్పష్టం చేశారు.

పదేళ్ల పాటు అభ్యర్థులు కష్టపడి కోచింగ్ తీసుకుని ఉద్యోగాలు సాధిస్తే, వైసీపీ మాత్రం స్వార్థ ప్రయోజనాల కోసం నిరుద్యోగుల భవిష్యత్తుతో ఆడుకుంటోందని నిమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఏటా డీఎస్సీ వేస్తానని హామీ ఇచ్చిన జగన్ మాట తప్పడమే కాకుండా... తన ఐదేళ్ల పాలనలో ఎందుకు ఉద్యోగాలు భర్తీ చేయలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న జగన్ వెంటనే వైసీపీ అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలని అన్నారు. చరిత్రలో 2 లక్షలకు పైగా టీచర్ పోస్టులను భర్తీ చేసిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందని పేర్కొన్నారు.

# అప్పులు పెంచి.. ఆదాయం తగ్గించి.. ఇదేనా ప్రగతి?

సంక్షేమం, అభివృద్ధిని విస్మరించి డొల్ల ప్రచారాలు చేసుకుంటున్న వెన్నుపోటు పార్టీ కూటమి ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజాక్షేత్రంలో ప్రజలు కచ్చితంగా తగిన బుద్ధి చెప్పడం ఖాయమని హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన బుగ్గన రాజేంద్రనాథ్ స్పష్టం చేశారు.

**ప్రెస్‌మీట్‌లో బుగ్గన రాజేంద్రనాథ్ ఇంకా ఏం మాట్లాడారంటే" :** రెండేళ్ల వెన్నుపోటు పార్టీ కూటమి ప్రభుత్వ పాలనపై సీఎం చంద్రబాబునాయుడు విడుదల చేసిన ఆర్థిక శ్వేతపత్రం ఒక అబద్ధాల పుట్ట. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా రాష్ట్రం అంధకారంలో ఉన్నట్లు, పాతరాతి యుగంలో ఉన్నట్లు చిత్రీకరించడం ఆయనకు అలవాటే. మొదట ఒక వైట్ పేపర్ రిలీజ్ చేసి ఏమీ లేదని చెప్పడం, ఆ తర్వాత తానేదో వెలుగు నింపినట్లు ప్రచారం చేసుకోవడం ఆయన మోడస్ ఆపరెండి. తానే సెల్‌ఫోన్, కంప్యూటర్ కనిపెట్టినట్లు, హైదరాబాద్ కట్టినట్లు, చివరికి సంక్రాంతి పండుగ కూడా నేర్పించినట్లు ప్రచారం చేసుకోవడం విడ్డూరం. ప్రజాస్వామ్యంలో ప్రోగ్రెస్ రిపోర్ట్ ప్రజలు ఇవ్వాలి గానీ, తనకు తానే ఇచ్చుకోవడం ఏంటి?అప్పు ఒక బూటకం అని, 'లోటు ఒక మిథ్య' అని చెప్పడం ప్రపంచంలోనే పెద్ద వింత. వైఎస్సార్సీపీ హయాంలో రూ.12 లక్షల కోట్లు, రూ.14 లక్షల కోట్లు అప్పు చేశారని పచ్చి అబద్ధాలు చెప్పారు. నిజానికి 'కాగ్' (కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్) లెక్కల ప్రకారం, మా ప్రభుత్వం దిగిపోయే నాటికి చేసిన వాస్తవ అప్పు కేవలం రూ.7.22 లక్షల కోట్లు మాత్రమే. అందులోనూ అంతకు ముందు చంద్రబాబు ప్రభుత్వం చేసిన అప్పు రూ.3.91 లక్షల కోట్లు అయితే, మా హయాంలో చేసిన అప్పు కేవలం రూ.3.31 లక్షల కోట్లు మాత్రమే.అదే ఈ రెండేళ్లలో వెన్నుపోటు పార్టీ కూటమి అంతకు మించిన అప్పు చేసి, ఆర్థిక లోటును దారుణంగా పెంచింది. సూపర్ సిక్స్ సూపర్‌హిట్ అయిందని చెప్పుకోవడానికి చంద్రబాబుకు అసలు సిగ్గుండాలి. రాష్ట్రంలో ఏ ఒక్క రైతు కూడా ఈ రెండేళ్ల పాలనలో సంతోషంగా లేడు. పంటలకు మద్దతు ధర లేదు, ఇన్‌పుట్ సబ్సిడీ లేదు, ఉచిత పంటల బీమా బంద్ చేశారు. ఆడబిడ్డ నిధి కింద ప్రతి నెలా రూ.1500 ఎవరికిచ్చారు? అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేలు ఎవరికైనా ఇచ్చారా? ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3 వేల భృతి ఏమైంది? ఏటా మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను అరాకొర అమలు చేసి చేతులు దులుపుకున్నారు. సూపర్‌సిక్స్ పేరుతో ఇంటింటికీ వెళ్లి ఓట్లు వేయించుకుని ప్రజలను దారుణంగా మోసగించారు.మీ పాలనలో ప్రోగ్రెస్ ఉందా లేదా అనేది తెలుసుకోవడానికి ఇన్ని రిపోర్టులు, ఇన్ని పుస్తకాలు అవసరం లేదు. ఒక సామాన్యుడిని, ఒక రైతును, ఒక మహిళను, ఒక కార్మికుడిని, ఒక యువకుడిని అడిగితే చాలు. రైతును మీ పంటకు మంచి ధర ఉందా, ఇన్సూరెన్స్ వచ్చిందా, మద్దతు ధర అమలవుతోందా, ఇన్‌పుట్ సబ్సిడీ అందుతోందా అని అడిగితే లేదనే సమాధానం వస్తోంది. మహిళను అడిగితే ఆదాయం పెరిగిందా, హామీ ఇచ్చిన పథకాల ప్రయోజనాలు పూర్తిగా అందుతున్నాయా? అంటే లేదనే చెబుతున్నారు. కార్మికుడి ఆదాయం పెరగలేదు, నిత్యావసరాల ధరలు మాత్రం పెరిగాయి. యువతను అడిగితే ఉద్యోగ అవకాశాలు ఎక్కడున్నాయని ప్రశ్నిస్తున్నారు. ఏ ఒక్క రంగంలో అయినా ధరలు తగ్గాయని, ప్రజల ఆదాయం పెరిగిందని చెప్పగలిగితే చెప్పండి. అప్పుడు ఇంత పెద్ద పుస్తకాలు, రిపోర్టులు అవసరం లేదు. ప్రజల జీవన విధానంలో మార్పు కనిపించకుండా ప్రోగ్రెస్ ఎలా వచ్చింది? రైతు జీవితంలో మార్పు లేదు, మహిళ జీవితంలో మార్పు లేదు, కార్మికుడి జీవితంలో మార్పు లేదు, యువతకు ఉద్యోగాలు లేవు, విద్యార్థులకు గతంలో ఉన్న నాడు--నేడు తరహా అభివృద్ధి కనిపించడం లేదు. ఆరోగ్యశ్రీలో నెట్‌వర్క్ ఆసుపత్రుల బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో పేదలకు వైద్యం అందడం కూడా ఇబ్బందిగా మారింది. మరోవైపు ప్రతిపక్ష నేతగా జగన్‌గారు ప్రజా సమస్యలపై బయటకు వస్తే ఎందుకు తట్టుకోలేకపోతున్నారు? మామిడి రైతుల సమస్య కోసం వెళ్లినా, పొగాకు రైతుల సమస్య కోసం వెళ్లినా, మత్స్యకారుల



సమస్యల కోసం వెళ్లినా ప్రభుత్వం ఎందుకు ఉలిక్కిపడుతోంది? ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం ప్రతిపక్ష నాయకుడి బాధ్యత. జగన్‌గారు బయటకు వస్తే ప్రజలు స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో తరలి రావడం, ప్రభుత్వ సమావేశాలకు ప్రజలను సమీకరించాల్సి రావడం ఎందుకో ప్రభుత్వం ఒక్కసారి ఆలోచించాలి. ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు వచ్చిందా లేదా అన్నదే అసలు ప్రోగ్రెస్‌కు కొలమానం. జగన్‌గారు బయటకు వస్తే ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి రావడాన్ని మీకు సంబంధించిన మీడియా సంస్థలు కూడా తట్టుకోలేక పిచ్చి విమర్శలు చేస్తున్నాయి. ఇలాంటి మీడియా మీకు మంచి చేస్తుందో, చెడు చేస్తుందో మీరే ఆలోచించాలి. ఇంగ్లిష్‌లో ఒక సామెత ఉంది. 'విత్ ఫ్రెండ్స్ లైక్ దిస్, హూ నీడ్స్ ఎనమీస్' అని.. అంటే 'ఇలాంటి మిత్రులు ఉంటే మీకు శత్రువులతో పనేముంది?' అని అర్థం. మరో సామెత కూడా ఉంది. 'ఓ గాడ్, హెల్ప్ మీ ఫ్రమ్ మై ఫ్రెండ్స్, సో దట్ ఐ కెన్ ఫైట్ మై ఎనిమీస్' అని. అందుకే ఒక్కసారి ఆలోచించండి. మీకు సంబంధించిన మీడియా వాస్తవాలను చూపించకుండా కేవలం జగన్‌గారి పర్యటనలపై విమర్శలు చేయడం మీకు ఏమైనా మేలు చేస్తుందా? ప్రజలు చూస్తున్న వాస్తవాన్ని పక్కనపెట్టి, దానికి భిన్నంగా ప్రచారం చేస్తే పబ్లిక్ దాన్ని నిజమని నమ్ముతుందా? ఒక్కసారి మీరే ఆలోచించండి. గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో జగన్‌గారి నేతృత్వంలో రాష్ట్రంలో ప్రతి రంగంలోనూ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం. ఇవన్నీ వాస్తవాలు కాదా అని ప్రశ్నిస్తున్నాను. 15,004 గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా 1.35 లక్షల యువతకు శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. వైద్య, ఆరోగ్య రంగంలో పెను మార్పులు తీసుకొచ్చాం. గ్రామీణ వైద్యం కోసం 10,032 విలేజ్ క్లినిక్స్ నిర్మించాం. నాడు--నేడు ద్వారా ప్రభుత్వ ఆస్పత్రుల రూపురేఖలు మార్చడానికి రూ.17 వేల కోట్లు ఖర్చు చేశాం. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒకేసారి 17 మెడికల్ కాలేజీలు చేపట్టి, అయిదింటిని పూర్తి చేశాం. ఇవన్నీ కళ్లకు కనిపిస్తున్న వాస్తవాలు.10,778 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి రైతన్నకు అడుగడుగునా తోడుగా నిలిచాం. ఉచిత పంటల బీమా కింద 54.5 లక్షల మంది రైతులకు రూ.8 వేల కోట్లు చెల్లించాం. నాడు--నేడు మనబడి కార్యక్రమంలో మొదటి దశలో 15,715 స్కూళ్లు, రెండో దశలో 22,344 ప్రభుత్వ బడులను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దాం. రూ.25 వేల కోట్ల ఖర్చుతో 4 నూతన పోర్టులు, 6 ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చేపట్టాం. అమ్మ ఒడి ద్వారా రూ.26 వేల కోట్లు. ఎస్సార్ ఆసరా ద్వారా రూ.25,500 కోట్లు, చేయూత ద్వారా రూ.20 వేల కోట్లు అక్కచెల్లెమ్మల ఖాతాల్లో నేరుగా జమ చేశాం. మీరు ఇప్పుడు కొత్తగా 'అప్పు అనేది ఒక బూటకం. ద్రవ్యలోటు ఒక మిథ్య' అంటున్నారు. అప్పు బూటకం అయితే అది ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమేనా? ప్రపంచంలో అందరికీ వర్తిస్తుందా? ఒక సామాన్యుడు బ్యాంకులో తీసుకున్న అప్పు కూడా బూటకమేనా? ప్రైవేట్ సంస్థలు తీసుకునే రుణాలు కూడా బూటకమేనా? హెరిటేజ్‌కి ఉన్న అప్పులు కూడా బూటకమేనా?. 2024 ఎన్నికల ముందు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై రూ.10 లక్షల కోట్లు, రూ.12 లక్షల కోట్లు, రూ.15 లక్షల కోట్ల అప్పులు అంటూ మీరు చేసిన ప్రచారం కూడా బూటకమే కదా?మీరు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన లెక్కలు, కాగ్ లెక్కల ప్రకారమే 2024 నాటికి రాష్ట్ర ప్రత్యక్ష అప్పు రూ.4.92 లక్షల కోట్లు, గ్యారెంటీలతో కలిపితే రూ.6.47 లక్షల కోట్లు, విద్యుత్ రంగ బకాయిలను కలిపితే సుమారు రూ.7.22 లక్షల కోట్లుగా ఉంది. ఇందులో మా హయాంలో చేసిన అప్పు, మీరు చేసిన అప్పు లెక్కలు స్పష్టంగా ఉన్నాయి. ద్రవ్య లోటు కూడా మా హయాంలో ఏటా రూ.39,500 కోట్ల నుంచి రూ.62,500 కోట్ల వరకు ఉంటే.. మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత 2024--25లో అది రూ.81 వేల కోట్లకు చేరింది. 2025--26 ప్రొవిజనల్ లెక్కల్లో సుమారు రూ.81,500 కోట్లుగా ఉంది.

**అందుకే మీకు సూటిగా ఒక ప్రశ్న..** మీకు అనుకూలంగా ఉన్నప్పుడు అప్పు పెద్ద సమస్యగా కనిపించి, ఇప్పుడు అదే అప్పు బూటకం అని ఎలా అంటారు? అప్పు నిజం అయితే ప్రజలపై మీరు చేసిన విమర్శలు కూడా నిజం కావాలి. అప్పు బూటకం అయితే మీరు గతంలో చేసిన ప్రచారం మొత్తం బూటకమే కదా?. మీరు ఎన్ని ప్రోగ్రెస్ రిపోర్టులు, పుస్తకాలు విడుదల చేసినా ప్రజల జీవితాల్లో మార్పు కనిపించకపోతే దానికి అర్థం లేదు. 2019--24 మధ్య ఆంధ్రప్రదేశ్ స్థూల ఉత్పత్తి వృద్ధిలో దక్షిణ భారత్‌లో మొదటి స్థానంలో, దేశంలో ఐదో స్థానంలో ఉందని కేంద్ర ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయి. రాష్ట్రంలో ఈ రెండేళ్లలో పారిశ్రామిక పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనపై మీరు చెబుతున్న లెక్కల్లో వాస్తవాన్ని పార్లమెంట్‌లో కేంద్రం ఇచ్చిన సమాధానమే వాస్తవాన్ని చెబుతోంది. 10 ప్రతిపాదనల్లో కేవలం రెండు మాత్రమే పూర్తయ్యాయని, కేవలం రూ.6,900 కోట్ల పెట్టుబడి, 22 వేల ఉద్యోగాలే వచ్చాయని పార్లమెంట్‌లో సమాధానం ఇచ్చారు. మరి ఏకంగా రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులు, 20 లక్షల ఉద్యోగావకాశాలు వచ్చాయని ఎలా చెబుతారు?.

ఒకవైపు ఆర్థిక లోటు, అప్పు బూటకం అంటున్నారు. మరోవైపు సంపద సృష్టిస్తున్నామని చెబుతున్నారు. అదే నిజమైతే, మీరు అంటున్నట్లు సంపద సృష్టిస్తే ఆదాయం ఎందుకు పెరగడం లేదు? రాష్ట్ర సొంత ఆదాయం ఎందుకు తగ్గుతోంది? రైతుకు మద్దతు ధర, ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ అందుతున్నాయా? మహిళలకు హామీ ఇచ్చిన ఏటా రూ.18 వేలు, మూడు ఉచిత సిలిండర్లు, పెన్షన్, అమ్మఒడి పూర్తిగా అందుతున్నాయా? యువతకు ఉద్యోగాలు ఎక్కడున్నాయి? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా ప్రోగ్రెస్ అని చెప్పడం ఎలా?.

గత ప్రభుత్వ హయాంలో, జగన్‌గారి నేతృత్వంలో రాష్ట్రంలో వచ్చిన మార్పులివి. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా 1.35 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు. 10,032 విలేజ్ క్లినిక్‌లు. 10,778 రైతు భరోసా కేంద్రాలు. నాడు--నేడు కార్యక్రమం ద్వారా వేలాది పాఠశాలలు, ఆస్పత్రుల సమగ్ర అభివృద్ధి. ఒకేసారి 17 మెడికల్ కాలేజీల నిర్మాణం మొదలు. వాటిలో 5 కాలేజీలు పూర్తి. కొత్తగా పోర్టులు, ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు. అమ్మఒడి, రైతు భరోసా, ఉచిత పంటల బీమా, ఆసరా, చేయూత, కాపునేస్తం, బీసీ నేస్తం, ఇళ్ల పట్టాలు వంటి అనేక కార్యక్రమాలు అమలు చేశాం. ఇవన్నీ డిస్ట్రక్షన్ అయితే.. ప్రజలకు మేలు చేసే కన్స్ట్రక్షన్ అంటే ఏమిటో మీరు చెప్పాలి.ఈ నేపథ్యంలో పాలన అంటే నాలుగు గోడల మధ్య కూర్చుని, రూముల్లో ప్రెస్ మీట్లు పెట్టి ప్రోగ్రెస్ రిపోర్టులు రాయడం కాదని.. ధైర్యం ఉంటే బస్సు స్టాండ్లకు, రైల్వే స్టేషన్లకు, గ్రామాలలోని గృహిణుల వద్దకు వెళ్లాలని.. అప్పుడే కూటమి పాలనలో అభివృద్ధి జరిగిందో లేదో ప్రజలే చెబుతారని బుగ్గన రాజేంద్రనాథ్ తేల్చి చెప్పారు. అబద్ధాలు, మోసాలతో ఎక్కువ కాలం జనాలను మభ్య పెట్టలేరని.. వెన్నుపోటు పార్టీ కూటమి ప్రభుత్వ అబద్ధాలను రాబోయే రోజుల్లో తిప్పికొట్టి ప్రజాక్షేత్రంలో తగిన బుద్ధి చెప్పడం ఖాయమని బుగ్గన రాజేంద్రనాథ్ హెచ్చరించారు.

## బొద్దింకల వేటలో రాహుల్ !

బొద్దింకలను బుట్టలో వేసుకోవడమెలా? ఇప్పుడు ఇదే ఆలోచనతో కాంగ్రెస్ అప్రకటిత అగ్రనేత రాహుల్ గాంధీ తన ప్రయత్నంలో తను ఉన్నారని చెప్పాలి. బొద్దింకలకు మద్దతుగా ఆయన కార్యక్రమాలు చేస్తున్నారు. నిజానికి ఈ బొద్దింకల వెనక కాంగ్రెస్ పార్టీ కూడా ఉందన్న టాక్ ఒకటి రాజధానిలో చక్కర్లు కొడుతోంది. మోడీని పడగొట్టాలంటే రాహుల్‌తో కావడం లేదు. ఆయన జనం దగ్గర పెద్దగా ప్రతిష్టను సంపాదించలేకపోయారు. యూపిఎ ప్రభుత్వం ఓడినప్పటి నుంచి నానా కష్టాలు పడ్డా లాభం లేకుండా పోతోంది. రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, రిజర్వేషన్లు ఎత్తేస్తారని బాగా ప్రచారం చేయడంతో గత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కొంత పుంజుకుంది. అయితే ఇది రాహుల్ నాయకత్వాన్ని పుంజుకునేంతగా మాత్రం కాదు. ఇప్పుడు ఇటీవల దేశంలో ఓ కుదుపు కుదిపిన బొదింకలను బుట్టలో వేసుకునే ప్రయత్నం లో ఉన్నారు. వారి ఆందోళనకు మద్దతుగా పార్లమెంట్‌లో పోరాడుతున్నారు. అలాగే వారితో కలసి పని చేసేందుకు ఉత్సాహ పడుతున్నారు. ఇటీవల ఉద్యమంలో పాల్గొన్న కొందరు విద్యార్థులతో కలసి మీడియా ముందుకు వచ్చారు. ప్రయాగ్ రాజ్‌లో జెన్‌జీలతో కలసి ఆందోళనకు పిలుపునిచ్చారు. ఇవన్నీ కూడా ఓ క్రమపద్ధతిలో మోడీని ఢీకొనేందుకు చేస్తున్న ప్రయత్నాలుగా గుర్తించాలి. తాజాగా రైతులు కూడా మళ్లీ రోడ్డెక్కబోతున్నారు.ఈ ఇద్దరిని కలిపితే వాలిలా తన బలం కూడా పెరుగుతుందని భావిస్తున్నట్లుగా ఉంది. ఇకపోతే ఇటీవల రాహుల్ తన ఆహార్యాన్ని కూడా మార్చారు. జీన్స్, టి షర్ట్‌తోనే ఎక్కువగా కనిపిస్తున్నారు. ఖద్దరు బట్టలను ఉత్తికి అవతల పడేశారు. యువతరం మనసులో ఏముందో గుర్తించి అందుకు అనుగుణంగా పార్టీ విధానాలు, నినాదాలను సవరించుకుంటేనే భవిష్యత్తు ఉంటుందని భావిస్తున్నారు. తమిళనాడు ఎన్నికల ఫలితందీనిని రుజువు చేస్తోంది. ఎన్నికలు రాగానే సరికొత్త సంక్షేమ పథకాలను ప్రకటించి ఓటర్లకు డబ్బు పంచితే చాలన్న భావన ఇప్పటివరకు ఉండేది. తమిళనాడు ఎన్నికలు ఇందుకు భిన్నంగా ఫలితాలను ఇచ్చాయి. టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ డబ్బు పంచకుండాఇ, పెద్దగా ప్రకటనలు చేయకుండా ద్రవిడ పార్టీలను దెబ్బతీసారు. తమిళనాడులో యువతను ఆకట్టుకోవడం ద్వారా విజయ్ అధికారంలోకి వచ్చారు. విజయ్ కూడా ద్రవిడ పార్టీలతో పోటీపడి సంక్షేమ పథకాలు ప్రకటించినా ప్రజలు వాటి గురించి పట్టించుకోలేదు. నిజానికి నేటి తరానికి చెందిన యువత కేవలం సంక్షేమ పథకాలను మాత్రమే కోరుకోవడం లేదు. ప్రభుత్వంలో జవాబుదారీతనం కోరుకుంటున్నారు. ఢిల్లీ నుంచి గల్లీ దాకా వివిధ స్థాయిల్లో జవాబుదారీతనం ఇప్పుడు లోపించింది. అధికార దుర్వినియోగం పెచ్చరిల్లింది. పాలకులు విలాసాలు పెరిగాయి. ప్రభుత్వాలలో ఏ స్థాయిలో కూడా జవాబుదారీతనం కనిపించడం లేదు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ ఒక్క ఫైలు కూడా దానంతట అది కదిలే పరిస్థితి లేదు. లంచం ఇవ్వనిదే కాగితం కదలని పరిస్థితి. ఈ కారణంగానే ఈ దేశ యువతలో ఆశలు, ఆకాంక్షలతో పాటు నిరాశా నిస్పృహలు చోటుచేసుకుంటున్నాయి. అందుకే అవకాశం రాగానే మార్పును ఆహ్వానిస్తున్నారు. పరీక్షా పేపర్ల లీక్ విషయంలో మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యంగానే వ్యవహరించింది. తాము చేసే పనులే మంచివనే పరిస్థితికి మోడీ వచ్చేశారు. అందుకే ఆయన ప్రజల గుండెచప్పుడు వినలేకపోతున్నారు. జెన్‌జీలంతా బొద్దింకల రూపంలో నిరసనలు తెలపడంతో కొంత సర్దుకున్నా, పూర్తిగా సర్దుకునేందుకు సిద్ధం కావడం లేదు. దీన్ని అవకాశంగా తీసుకుని రాహుల్ దూకుడు ప్రదర్శిస్తున్నారు. అందుకే దేశంలోని రాజకీయ పార్టీలు బొద్దింకల పేరు ఎత్తగానే భయపడుతున్నాయి. నిన్నటి తరం ఆలోచనలతో, పాత చింతకాయ పచ్చడి విధానాలతో నడుస్తున్న పార్టీలకు ఎన్నికలలో నవతరం నుంచి ప్రతిఘటన ఎదురవుతోంది. యువతరంలో ఆశలు,ఆకాంక్షలు పెరుగుతున్న సమయంలోనే నిరాశా నిస్పృహలు కూడా వారిని కమ్మేస్తున్నాయి. బొద్దింకల ఢిల్లీ ఆందోళన ఇందుకు తాజా ఉదాహరణ. ఈ బొద్దింకలను పట్టేస్తే..మనకు తిరుగు లేదని అందరూ ఆలోచన చేస్తున్నారు. రాహుల్ గాంధీ ఓ అడుగు ముందుకు వేసి వారికి మద్దతుగా పోరాట పంథా అవలంబిస్తున్నారు. పార్లమెంట్ లోపలా, బయటా ఇప్పుడు, విద్యార్థులు, యువత గురించి గట్టిగా మాట్లాడు తున్నారు. యవతరంతో కనెక్ట్ కాని పార్టీలు మెల్లగా తెరమరుగవుతాయని గుర్తించారు. ప్రధాని మోదీ కూడా సామాజిక మాధ్యమాల్లో యువతరం వెలిబుచ్చుతున్న అభిప్రాయాలను ఎప్పటికప్పుడు తెలుసుకొని తదనుగుణంగా వ్యూహాలు రూపొందించుకోవాలని పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ ఘూవత్ కూడా ఇదే విషయాన్ని ప్రకటించారు. స్వాతంత్ర్య సంగ్రామాన్ని ముందుండి నడిపించిన కాంగ్రెస్ పార్టీ... ఆ తర్వాత దేశాన్ని సుదీర్ఘ కాలం పరిపాలించింది. తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నుంచి లాల్‌బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్‌సింగ్ కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రధానమంత్రులుగా పనిచేశారు. కాంగ్రెస్ నాయకుల పెడ ధోరణులు కారణంగా నేటి తరానికి దూరం అయ్యారు. పార్టీని ఎప్పటికప్పుడు యువతతో కనెక్ట్ చేసుకునే పనిని కాంగ్రెస్ నాయకులు చేయలేదు. విధానాలను, ఆలోచనలను సవరించుకొని నవీకరించుకోవడంలేదు. డెబ్బై అయిదేళ్లు పైబడిన ప్రధాని నరేంద్ర మోదీ ఈ దేశం యువతతో కనెక్ట్ అవుతుండగా... వయసులో చిన్నవాడైన రాహుల్‌గాంధీ యువతను ఆకట్టుకోలేకపోయారు. ఆలస్యంగా అయినా ఇప్పుడు రాహుల్ యువత గురించి ఆలోచి స్తున్నారు. అయితే బొద్దింకల పార్టీ రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించింది. కేవలం ప్రెజర్ గ్రూపుగా పనిచేస్తామని అభిజిత్ దీప్కే ప్రకటించారు. ఈ క్రమంలో రాహుల్ బుట్టలో పడతారా లేక సొంతగా తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తారా అన్నది ముున్ముందు తేలనుంది. ఓ వైపు రాజ్యాంగం బుక్, మరోవైపు బొద్దింకల ఎజెండాతో ముందుకు సాగడం ద్వారా జాతీయ స్థాయిలో విజయం సాధించి అధికారం చేపట్టాలన్న లక్ష్యంతో రాహుల్ సాగుతున్నారు.

## ప్రపంచం ఎలా మారుతుందో
## చెప్పలేం..కానీ, గెలవాలంటే..!

పరిశోధన, కొత్త ఆలోచనల్లోనూ యువతకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని మోదీ చెప్పారు. ప్రధానమంత్రి రీసెర్చ్ ఫెలోషిప్, రీసెర్చ్ డెవలప్‌మెంట్ అండ్ ఇన్నోవేషన్ పథకం ద్వారా యువ పరిశోధకులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. జాతీయ పరిశోధనా సంస్థను ఏర్పాటు చేశామని చెప్పారు. పరిశోధన రంగానికి రూ.1 లక్ష కోట్ల వరకు నిధులు సమకూరుస్తున్నట్లు వెల్లడించారు.'వన్ నేషన్.. వన్ సబ్‌స్క్రిప్షన్' ద్వారా ప్రముఖ అంతర్జాతీయ పరిశోధనా జర్నల్స్ దేశంలోని చిన్న పట్టణాలకూ అదనపు ఖర్చు లేకుండా అందుతున్నాయని మోదీ తెలిపారు. ఐఐటీ ఢిల్లీలో 3,000 మందికి పైగా విద్యార్థులకు పట్టాలు అందించారు. ఇందులో 587 మంది పీహెచ్‌డీ విద్యార్థులు ఉన్నారు. అదే కార్యక్రమంలో ఐఐటీ ఢిల్లీ సోనిపట్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన 'పరమ్ ప్రజ్ఞ' ఏఐ ఆధారిత సూపర్ కంప్యూటింగ్ సదుపాయాన్ని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. ఇది ఏఐ, డేటా సైన్స్, ఆధునిక కంప్యూటింగ్, పరిశోధనకు ఉపయోగపడనుంది.

## ప్రజాదరణతో...

ఈ పర్యటనల్లో భాగంగా కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో సాధించిన ప్రగతిని, పేదలకు అందుతున్న సంక్షేమ ఫలాలను ప్రతి ఇంటికీ వెళ్ళి, ప్రతి కుటుంబానికి వివరించారు. ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీల అమలు తీరును, ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల విశేషాలను ప్రజలకు తెలియజేస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి పార్టీ అధ్యక్షులు, ఇన్‌ఛార్జిలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. ప్రతి చోటా పండుగ వాతావరణంలో టీడీపీ శ్రేణులు పర్యటిస్తున్నారు.

## గొడ్డలి పార్టీ కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలి

ఇప్పుడు అదే డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన టీచర్లే గొడ్డలి పార్టీ తీరును తప్పుపడుతూ ఆందోళనలు చేపట్టారు" అని చంద్రబాబు వివరించారు.ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించి వాస్తవాలు ప్రజల ముందు ఉంచితే, కుట్రలను వారే ఛేదిస్తారని అన్నారు. దీనికి కర్నూల్‌లో టీచర్లు గొడ్డలి పార్టీకి వ్యతిరేకంగా చేస్తున్న ఆందోళనే నిదర్శనమని తెలిపారు. మంచి పనులు చేస్తే ప్రజలు సహకరించి భాగస్వాములు అవుతారనడానికి భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవమే ఉదాహరణ అని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఇటీవలే ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇచ్చానని, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వ్యవస్థలను గాడిలో పెడుతూ సంక్షేమం-అభివృద్ధిని సమంగా ముందుకు తీసుకెళు తున్నామని తెలిపారు.పార్టీ క్రమశిక్షణపై మాట్లాడుతూ, సాధారణ కార్యకర్త నుంచి అగ్ర నాయకుడి వరకు అందరికీ పార్టీనే సుప్రీం అని చంద్రబాబు స్పష్టం చేశారు. కార్యకర్తలను పట్టించుకోని వారిని, పార్టీ విధానాలకు వ్యతిరేకంగా వెళ్లే వారి విషయంలో 'జీరో టాలరెన్స్' పాటిస్తామని హెచ్చరించారు. ప్రతి నియోజకవర్గంలో ఏం జరుగుతుందో తాను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూనే ఉన్నానని అన్నారు. గొడ్డలి పార్టీ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదని ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఏ ఎన్నికలు జరిగినా, ప్రతి బూత్‌లోనూ గత ఎన్నికల్లో వచ్చిన ఓట్ల కంటే ఎక్కువ ఓట్లు సాధించాలని లక్ష్యంగా నిర్దేశించారు. ప్రభుత్వ అధికారి, ప్రజాప్రతినిధి, నాయకుడి ప్రవర్తన ఓట్లపై ప్రభావం చూపుతుందని, యూనిట్, క్లస్టర్ ఇంఛార్జిలకు, మండల అధ్యక్షులకు తగిన గౌరవం దక్కేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## మెగా డీఎస్సీని దగా డీఎస్సీగా మార్చారు..

అలాగే శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమ దీక్షా శిబిరాలపై కోడిగుడ్లతో దాడులు చేస్తూ భయాందోళనలకు గురిచేస్తున్నారని రోజా మండిపడ్డారు. ఈ దీక్షకు సంఘీభావం తెలిపిన తిరుపతి, చిత్తూరు జిల్లాల వైసీపీ అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ... డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించే వరకు నిరసనలు ఆపేది లేదని, తిరుపతిలో త్వరలోనే భారీ నిరసన ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు.

# అస్సాంలో వరదల బీభత్సం

ప్రస్తుతం 1,55,849 మంది వరదలతో ఇబ్బంది పడుతున్నారు.పరిస్థితిని ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం 55 సహాయ శిబిరాలను ఏర్పాటు చేసింది. వీటిలో 10 వేల మందికి పైగా నిరాశ్రయులు తలదాచుకుంటున్నారు. అలాగే 18 సహాయ పంపిణీ కేంద్రాలు కూడా పనిచేస్తున్నాయి. వరదల కారణంగా రాష్ట్రంలో 10,748.64 హెక్టార్ల సాగు భూమి మునిగిపోగా, 47 వేలకు పైగా మూగజీవాలు ప్రభావితమయ్యాయని అధికారులు వెల్లడించారు. తూర్పు అస్సాంలోని అత్యంత తీవ్రంగా దెబ్బతిన్న నాలుగు జిల్లాల్లో శాశ్వత పునరావాస నిధుల విడుదలను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం ఆదివారం నుంచి సమగ్ర నష్ట అంచనా సర్వేను ప్రారంభించనుంది. జోహాట్, శివసాగర్, గోలఘాట్, చరైదేవ్ జిల్లాల్లో ఆగస్టు 9 నుంచి 30 వరకు ఇంటింటికీ తిరిగి వరద నష్టాన్ని అంచనా వేయనున్నట్లు ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ ప్రకటించారు.ఈ సర్వేలో ఏ ఒక్క ప్రభావిత కుటుంబాన్ని విస్మరించబోమని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం గరిష్ట సహాయం అందిస్తామని ముఖ్యమంత్రి విశ్వశర్మ స్పష్టం చేశారు. బాధిత కుటుంబాలతో క్షేత్రస్థాయి పరిశీలన తర్వాత, సెప్టెంబర్ 10 నాటికి పునరావాసానికి అవసరమైన నిధుల అంచనా వస్తుందని భావిస్తున్నారు. అంచనా అందిన వెంటనే శాశ్వత పునరావాసం కోసం ఆర్థిక సహాయం అందజేయడం ప్రారంభిస్తామని తెలిపారు.

## జూరాలకు పోటెత్తుతున్న వరద..

ప్రస్తుతం జూరాల ప్రాజెక్టుకు 2.26 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, 2.36 లక్షల క్యూసెక్కుల ఔట్‌ఫ్లో కొనసాగుతోంది.

వరద ప్రవాహాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు నీటి విడుదలను కొనసాగిస్తున్నారు. జూరాల నుంచి భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ ఎత్తిపోతల పథకాలకు నీటిని విడుదల చేస్తున్నారు. అలాగే కుడి, ఎడమ కాలువలకు కూడా నీటి విడుదల కొనసాగుతోంది. మరోవైపు ప్రాజెక్టులోని 9 యూనిట్లలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది. వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.



## మూడేళ్లుగా మహిళా రిజర్వేషన్ చట్టాన్ని
# ఎందుకు అమలు చేయలేదు?

మొదటి పేజీ తరువాయి

మహిళలు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను చెప్పగలగాలని రాహుల్ ఇటీవల వ్యాఖ్యానించారు. మహిళల సాధికారత రాజకీయాలు, వ్యాపారానికి మాత్రమే పరిమితం కావొద్దని అన్నారు. ఇళ్లు, కుటుంబాలు, బహిరంగ ప్రదేశాల్లోనూ మహిళలకు స్వేచ్ఛ ఉండాలని చెప్పారు. దీనిపై రిజిజు స్పందిస్తూ.. కాంగ్రెస్ వైఖరిలో మార్పు కనిపిస్తోందని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ బేషరతుగా మద్దతు ఇవ్వాలని కోరారు. 2023లో ఆమోదించిన



మహిళా రిజర్వేషన్ చట్టం లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం సీట్లు కేటాయించేలా రూపొందించారు. అయితే నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే ఈ రిజర్వేషన్లు అమల్లోకి రానున్నాయి.మహిళా రిజర్వేషన్ల అమలును వేగవంతం చేయాలంటూ 2026 ఏప్రిల్‌లో రాజ్యాంగ 131వ సవరణ బిల్లును తీసుకొచ్చారు. 2011 జనాభా లెక్కల ఆధారంగా ముందుగానే డీలిమిటేషన్ చేపట్టాలని ఇందులో ప్రతిపాదించారు. అయితే లోక్‌సభలో అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ రాకపోవడంతో బిల్లు ఆమోదం పొందలేదు.

# కృష్ణాజిల్లా సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడుకుందాం

## మంత్రి కొల్లు రవీంద్ర



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా
కృష్ణా జిల్లా సాంస్కృతిక, సంప్రదాయ వారసత్వాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించిన 'శ్రీవాణి' మాస పత్రిక 500వ సంచిక విడుదల వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.

శ్రీవాణి పత్రిక విశిష్టత: తెలుగు వారి సంస్కృతిని, కృష్ణా జిల్లా వైభవాన్ని భవిష్యత్ తరాలకు చాటిచెప్పడంలో శ్రీవాణి పత్రిక 500 సంచికల ప్రయాణం ప్రశంసనీయం.విద్యా సేవలకు కొనియాడింపు: సందిగామకు చెందిన కొమరగిరి కృష్ణమోహనరావు మచిలీపట్నంలో విద్యా సంస్థలు నెలకొల్పి పేదలకు విద్య అందించారని, వారి వారసుడు చంద్రశేఖర్ నేటికీ అదే ఆశయంతో పనిచేయడం అభినందనీయమని పేర్కొన్నారు.

పి4 (P4) కార్యక్రమానికి మద్దతు: రాష్ట్ర ప్రభుత్వం పిలుపునిచ్చిన పి4 కార్యక్రమానికి కొమరగిరి విద్యా సంస్థలు మొదటగా స్పందించి పేద విద్యార్థులకు ఉచితంగా చదువు చెబుతున్నాయని మంత్రి తెలిపారు.
చారిత్రక నిలయం మచిలీపట్నం: కృష్ణ పత్రిక, ఆంధ్రా బ్యాంక్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలతో పాటు ఎంతో మంది సాహితీవేత్తలు, మానవతామూర్తులకు మచిలీపట్నం జన్మనిచ్చిందని గుర్తుచేశారు.ప్రముఖుల సమక్షం:ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ, ఒడిశా గవర్నర్ కంభంపాటి రామ్మోహన్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ సహా పలువురు విద్యావేత్తలు, సాహితీవేత్తలు పాల్గొన్నారు.



# విజయ్ డైరీ'పై కన్ను.. 'హెరిటేజ్'కు కట్టబెట్టే కుట్ర

**ఇద్దరు మంత్రుల భేటీ.. చైర్మన్‌తో బలవంతపు రాజీనామా? పాల ఉత్పత్తిదారుల ప్రయోజనాలు పణంగా పెడితే ఊరుకోం: మాజీ మంత్రి పేర్ని నాని హెచ్చరిక**

మచిలీపట్నం/ప్రజా భూమి ప్రతినిధి
కృష్ణా జిల్లా రాజకీయాల్లో 'విజయ్ డైరీ' వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోంది. రైతుల భాగస్వామ్యంతో నడుస్తున్న విజయ్ డైరీని ప్రైవేట్ సంస్థ అయిన 'హెరిటేజ్'కు అప్పగించేందుకు పెద్ద ఎత్తున కుట్ర జరుగుతోందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత పేర్ని నాని సంచలన ఆరోపణలు చేశారు.కూటమి ప్రభుత్వంలోని ఇద్దరు మంత్రులు కలిసి విజయ్ డైరీ చైర్మన్ చలసాని ఆంజనేయులుపై తీవ్ర ఒత్తిడి తెచ్చి, ఆయనతో బలవంతంగా రాజీనామా చేయించారని పేర్ని నాని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.
ముఖ్యమైన అంశాలు & ఆరోపణలు:ఎన్నికల వెనువెంటనే ప్రైవేటీకరణ స్కెచ్:ఎన్నికల ప్రక్రియ పూర్తయిన వెంటనే విజయ్ డైరీకి సంబంధించి తెరవెనుక వేగంగా పావులు కదిపారని, సంస్థను హెరిటేజ్ అనే ప్రైవేట్ డైరీకి కట్టబెట్టేందుకే ఈ రాజీనామా రాజకీయాలు నడిపారని ఆరోపించారు.'రెడ్ బుక్' బెదిరింపులు - పాల సంఘాలపై ఒత్తిళ్లు:గతంలో వైఎస్సార్‌సీపీ నేతలను భయభ్రాంతులకు గురిచేసేందుకు 'రెడ్ బుక్' పేరుతో బెదిరింపులకు దిగారని, ఇప్పుడు అదే తరహా బెదిరింపులతో గ్రామీణ స్థాయి పాల సేకరణ సంఘాల ప్రతినిధులపై ఒత్తిడి తీసుకువస్తున్నారని మండిపడ్డారు.
రైతుల ప్రయోజనాలే ముఖ్యం:విజయ్ డైరీపై వేలాది మంది పాడి రైతులు, పాల ఉత్పత్తిదారులు ఆధారపడి జీవిస్తున్నారు. ప్రైవేట్ వ్యక్తుల స్వార్థం కోసం సంస్థను ధారాదత్తం చేస్తే పాడి రైతుల భవిష్యత్తు నాశనమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.'విజయ్ డైరీ ప్రైవేటీకరణ ప్రయత్నాలపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలి. డైరీని, దానిపై ఆధారపడిన రైతులకు అన్యాయం జరిగేలా ప్రైవేట్ సంస్థలకు కట్టబెడితే సహించేది లేదు. భవిష్యత్తులో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక ఈ అక్రమాలకు కారణమైన ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకుంటాం.'ప్రభుత్వ జోక్యానికి డిమాండ్ విజయ్ డైరీ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని సంస్థ స్వయంప్రతిపత్తిని, పాడి రైతుల ప్రయోజనాలను కాపాడాలని పేర్ని నాని డిమాండ్ చేశారు. రైతుల పొట్టగొట్టే నిర్ణయాలకు వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ తరఫున పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

# ఘనంగా 'చీకటి వెనుక వెలుగు' పుస్తకావిష్కరణ, నాటక ప్రదర్శన

**ఆకట్టుకున్న 91 ఏళ్ల వృద్ధురాలి అభినయం.. ఆర్టీసీ అధికారి నేపథ్య గానం నాటకాలకు పెరిగిన ప్రేక్షకాదరణ వక్తలు**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా



భావ తరంగిణి సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు 'భవిష్య' రచించిన సందేశాత్మక నాటక పుస్తకం 'చీకటి వెనుక వెలుగు' ఆవిష్కరణ మరియు నాటక ప్రదర్శన శనివారం సాయంత్రం స్థానిక మహతి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు.సంప్రదాయ కళలకు ప్రాధాన్యం:ప్రపంచ తెలుగు రచయితల సంఘు అధ్యక్షులు గుత్తికొండ సుబ్బారావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో వక్తలు మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో సాంఘిక నాటకాలకు ప్రేక్షకుల ఆదరణ విశేషంగా పెరుగుతోందన్నారు. మన సంప్ర దాయ కళలు ప్రపంచవ్యాప్తంగా విరాజిల్లుతున్నాయని, సామాజిక సందేశంతో భవిష్య నాటకాలు రచించి ప్రదర్శించడం అభినందనీయమని కొనియాడారు.
పుస్తకావిష్కరణ విశేషాలు:పుస్తకావిష్కర్త: బి. హెచ్. వి. ఎల్. రాధాకృష్ణమూర్తి (అధ్యక్షులు, త్యాగరాజ సంగీత విద్యాపీఠం)తొలి ప్రతి స్వీకర్త: లంకిశెట్టి బాలాజీ (అధ్యక్షులు, సాహితీ మిత్రులు)గౌరవ అతిథి: డాక్టర్ బి. ధన్వంతరి ఆచార్య (సాహితీవేత్త)ప్రత్యేక ఆహ్వానితులు: టి. పెద్దిరాజు (విజయవాడ డిప్యూటీ చీఫ్ మేనేజర్, ఏపీఎస్ఆర్టీసీ)జ్యోతి ప్రజ్వలన: కేశన మనో సత్య నందిని (డిప్యూటీ మేనేజర్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఉయ్యూరు)
ప్రార్థనా గీతం: గాయని విజయలక్ష్మి | స్వాగతోపన్యాసం: కే. శిరీషనాటక ప్రదర్శన ప్రత్యేకతలు: పుస్తకావిష్కరణ అనంతరం భవిష్య రచన, దర్శకత్వంలో రూపుదిద్దుకున్న 'చీకటి వెనుక వెలుగు' నాటకాన్ని ప్రదర్శించారు. అర్థం లేని ఆరాటం, అంతులేని పరుగుల మధ్య మనిషి కోల్పోతున్న 'మనశ్శాంతిని' తట్టి లేపే కథాంశంతో ఈ నాటకం సాగింది.ఆర్టీసీ అధికారి పాట: నాటకంలో ఏపీఎస్ఆర్టీసీ అధికారి టి. పెద్దిరాజు ఒక పాటకు నేపథ్య గానం అందించడం విశేషం.91 ఏళ్ల వయసులో అద్భుత అభినయం: 91 సంవత్సరాల వయోవృద్ధురాలు పోతిరెడ్డి విరల గౌరీశ్వరి ప్రత్యేక పాత్రలో నటించి, నీతిగా, ప్రశాంతంగా, సంతృప్తిగా జీవించాలనే సందేశాన్ని ఇచ్చే పద్యాలను ఆలపిస్తూ అభినయించి ప్రేక్షకులను ముగ్ధులను చేశారు.అలరించిన నటీనటులు:కథానాయకులుగా, పాత్రధారులుగా ఔత్సాహిక కళాకారులు రావినూతల సత్యనారాయణ, భవిష్య, డి. దత్తాత్రేయ శర్మ, వై. శ్రీరామ్, అద్దేపల్లి మల్లికార్జున ప్రసాద్, ఆర్. వెంకటేశ్వర్రావు, కోసూరు ఈశ్వరరావు, పి. శాంతి తమ అభినయంతో నాటకాన్ని రక్తి కట్టించారు.

# మంత్రి నారా లోకేష్ ను రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం హాస్యాస్పదం



ప్రజా భూమి ప్రతినిధి / అవనిగడ్డ
మంత్రి నారా లోకేష్ ను రాజీనామా చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు డిమాండ్ చేయడం హాస్యాస్పదమని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రావి రత్నగిరి ఎద్దేవా చేశారు. మండ ల కేంద్రమైన మోపిదేవిలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద శనివారం మండల అధ్య క్షులు నడకుదిటి జనార్ధనరావు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా రావి రత్నగిరి మాట్లాడుతూ, మెగా డీఎస్సీ మీద మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తుందన్నారు. డీఎస్సీలో అక్రమాలు జరిగాయంటూ నారా లోకేష్ ను రాజీనామా చేయాలంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రిలే నిరాహార దీక్షలు చేయడం సిగ్గుచేటన్నారు.గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాల కాలంలో ఒక్క డీఎస్సీ, జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేయని అసమర్ధ ప్రభుత్వం గత ప్రభుత్వమని విమర్శించారు. మెగా డీఎస్సీ పేరుతో 16 వేల పోస్టులు ఇచ్చి, 16 వేల కుటుంబాలలో నారా లోకేష్ వెలుగులు నింపితే, అనవసరంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోర్టులో కేసులు వేస్తుందన్నారు.
అభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. జెన్ జెడ్, జన్ జి పేరుతో వాటికి అర్థాలు తెలియని వైసీపీ నేతలు పేర్ని నాని, కొడాలి నాని, రోజా, అంబటి రాంబాబులు విమర్శలు చేయడం అవివేకమన్నారు. జన్ జి పేరుతో ఢిల్లీలోని జంతర్ మంథర్ వద్ద ఏదో జరిగిందని, నారా లోకేష్ ను రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం హాస్యాస్పదం అన్నారు. పూటకో ఆరోపణ చేస్తూ, పేపర్ లీక్ అయిందంటూ అలాగే అక్రమాలు జరిగాయంటూ, స్పోర్ట్స్ కోటాలో నిరుద్యోగులకు అన్యాయం జరిగిందంటూ క్లారిటీ లేకుండా వైసిపి నేతలు మాట్లాడడం సమంజసం కాదన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఉద్యమాలలో ఒక్క డీఎస్సీ అభ్యర్థి గాని, ఒక్క నిరుద్యోగి గాని పాల్గొంటున్నారా అని ప్రశ్నించారు. నిరుద్యోగులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ట్రాప్ లో పడకుండా త్వరలో జరగబోవు మరో డీఎస్సీకి సిద్ధం కావాలని సూచించారు. అన్యాయం జరిగిన బాధితులు కోర్టును ఆశ్రయించాలే గాని వైకాపా నేతలు కోర్టుకు వెళ్లడమేమిటని రావి రత్నగిరి ప్రశ్నించారు. అనంతరం నడకుదిటి జనార్ధనరావు మాట్లాడుతూ, అవనిగడ్డలో డీఎస్సీ కు ప్రత్యేక స్థానం ఉన్నదన్నారు. కోర్టును ఆశ్రయించిన వైసీపీ నేతలకు కోర్టు చివాట్లు పెట్టిందన్నారు. ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వకుండా నిరుద్యోగులు అడ్డుకోవాలని కోరారు.కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేత డోకిపర్తి బాల కోటేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ మీసాల శివరాంలు పాల్గొన్నారు.

# ఆగస్టు 10 దేశవ్యాప్త నిరసన కార్యక్రమంలో పాల్గొనండి



ప్రజాభూమి ప్రతినిధి / అవనిగడ్డ
మోపిదేవికేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు సంయుక్త కిసాన్ మోర్చా కేంద్ర కార్మిక సంఘాలసమాఖ్య పిలుపుమేరకు ఆగష్టు 10 జరిగే దేశవ్యాప్త నిరసన కార్యక్రమాలలో పాల్గొనాలని మోపిదేవి మండల కార్యదర్శి సిరివెళ్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ మోపిదేవిలు జరిగింది ఈ కార్యక్రమంలో కరపత్రాలను పంపిణీ చేస్తూ ఆయన మాట్లాడుతూ ఆగస్టు 10న జరిగే దేశ వ్యాప్త నిరసన కార్యక్రమంలో రైతులు కార్మికులుపాల్గొనాలని తెలిపారు కార్మికులు రైతులు కౌలు రైతులు వ్యవసాయ కార్మికులు ప్రజాస్వామ్య శక్తులు రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి అని అందరం అందుకు నాందిగా ఆగస్టు 10న రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో జిల్లా కేంద్రాల్లో జరిగే నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు ,కనీస వేతనం 26,000 ఇవ్వాలని లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని పంటలు ఖర్చుపై అదనంగా50% కలిపి మద్దతు ధర నిర్ణయించాలని అన్ని పంటలకు ఉచిత పంటల ప్రభుత్వమే చేయాలని మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పునరుద్ధరణ రోజుకు 600 రూపాయలు కనీసం ఇతను ఇవ్వాలని పట్టణ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించాలని విద్యుత్ ఆర్టీసీ మున్సిపాలిటీలో ప్రైవేటీకరణ విధానాలు ఆపాలని వివిధ సమస్యలపై భారీ ఎత్తున చేపట్టబోయే దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వామి కావాలని తెలిపారు.

# ఘనంగా బుద్ధా వెంకన్న జన్మదిన వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి / అవనిగడ్డ
విజయవాడ పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బుద్ధా వెంకన్న జన్మదిన వేడుకలను అవనిగడ్డ నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు విక్కుర్తి రాంబాబు ఆధ్వర్యంలో,అవనిగడ్డ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు.ఈ సందర్భంగా అవనిగడ్డ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి బుద్ధా వెంకన్న చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, కార్యకర్తలకు అండగా నిలుస్తూ పార్టీ అభివృద్ధికి ఆయన అందిస్తున్న సేవలను కొనియాడారు. ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు,తెదేపా రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి పుల్లగోరు రాజేంద్ర,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ,గ్రామ పార్టీ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ,మండల మహిళా అధ్యక్షురాలు యాసం లంకమ్మ,సీనియర్ నాయకులు మెగవత్తు గోపి,సిద్ధాబత్తుని హరిబాబు,లుక్క పిచ్చియ్య,కనగాల సత్యంబాబు పార్టీ నాయకులు అడపా వెంకటేశ్వరరావు,బర్మా శ్రీను,నాగినేని నాగేశ్వరరావు,మొఘల్ మురాద్,షేక్ బషీర్,షేక్ ఖలీల్, కమ్మిలి సుబ్రమణ్యం,మెకానిక్ బాలకృష్ణ ,తుంగల రామాంజనేయులు,మెకానిక్ రవి,ఆది శివాజీ,పిరాటి రాంబాబు, అవనిగడ్డ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కొండాలమ్మ తల్లి దేవస్థానంలో వైభవంగా 'నిత్య అన్న ప్రసాద వితరణ' ప్రారంభం

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా
ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కొండాలమ్మ తల్లి దేవస్థానంలో శుక్రవారం "నిత్య అన్న ప్రసాద వితరణ" కార్యక్రమం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. దేవాదాయ శాఖ, దేవస్థాన పాలకవర్గం మరియు భక్తుల సహకారంతో ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గద్దం రాజు, సీనియర్ నాయకులు జొన్నల ప్రసాద్ ప్రత్యేకంగా పాల్గొన్నారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి (ఈవో) ఆకుల కొండలరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్ రావులతో కలిసి వారు భక్తులకు స్వయంగా అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు.

**గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సహకారం అభినందనీయం**

ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ఈడే విష్ణు మోహన్ రావు మాట్లాడుతూ... గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము అందించిన ప్రత్యేక సహకారం, ప్రోత్సాహంతోనే అమ్మవారి సేవలో భాగస్వాములమయ్యే అరుదైన భాగ్యం దక్కిందని ఆనందం వ్యక్తం చేశారు.ఈవో ఆకుల కొండలరావు మాట్లాడు తూ... గతంలో జనసేన నగర అధ్యక్షుడు గద్దం రాజు నిత్య అన్నదాన ఏర్పాటుపై ఇచ్చిన సూచనను పరిగణనలోకి తీసుకుని, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరి గిందని వివరించారు. గద్దం రాజును చైర్మన్ ఈడే మోహన్‌కు ఈవో పరిచయం చేశా రు.

**అమ్మవారి సంకల్పంతోనే సాధ్యమైంది: గద్దం రాజు**

జనసేన నగర అధ్యక్షుడు గద్దం రాజు మాట్లాడుతూ... "ఆలయంలో నిత్య అన్నదానం ప్రారంభించాలనే నా విజ్ఞప్తిని దేవాదాయ శాఖ దృష్టికి తీసుకెళ్లి, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, చైర్మన్, పాలకవర్గం మరియు భక్తుల సహకారంతో ఈరోజు సాకారం చేయడం అమ్మవారి దివ్య సంకల్పం" అని పేర్కొన్నారు.ఈ సత్కార్యానికి కృషి చేసిన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఈవో ఆకుల కొండలరావు, చైర్మన్ ఈడే విష్ణు మోహన్ రావు, పాలకవర్గ సభ్యులకు మరియు భక్తులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు, అభినందనలు తెలియజేశారు.

**నాయకులకు ఘన సత్కారం - దర్శన భాగ్యం**

కార్యక్రమం అనంతరం, నిత్య అన్నదాన సంకల్పానికి సహకరించిన ఈవో ఆకుల కొండలరావును, చైర్మన్ ఈడే విష్ణు మోహన్ రావును జనసేన నాయకులు గద్దం రాజు, జొన్నల ప్రసాద్‌లు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.అనంతరం జనసేన నాయకులు శ్రీ కొండాలమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ ఈడే మోహన్ వారికి అమ్మవారి శేషవస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు అందజేశారు.

# ఇంటింటికీ 'కూటమి' సంక్షేమ ఫలాలు

**మచిలీపట్నం పరిధిలో జోరుగా 'కూటమి 2 ఏళ్ల సంక్షేమం - అభివృద్ధి' ప్రచారం అర్హులందరికీ పథకాలు అందడమే లక్ష్యం: కృష్ణా జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ**



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా, చేపట్టిన సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రూపొందించిన "కూటమి 2 ఏళ్ల సంక్షేమం – అభివృద్ధి" ఇంటింటి ప్రచార కార్యక్రమం మచిలీపట్నం నియోజకవర్గంలో అత్యంత ఉత్సాహభరితంగా సాగుతోంది. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రచారాన్ని ముందుకు నడిపారు.బూత్ స్థాయిలో ప్రజా క్షేత్రంలోకి నాయకులుమచిలీపట్నం నియోజకవర్గ పరిధిలోని పోతిరెడ్డిపాలెం, పిల్లరిసెట్టిపాలెం, పోతేపల్లి పంచాయతీలకు చెందిన 24, 27వ బూత్‌లలో పార్టీ నాయకులు విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్తూ ప్రభుత్వం గత రెండేళ్లలో అందించిన సంక్షేమ పథకాలు, చేపట్టిన స్థానిక అభివృద్ధి పనుల కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, కూటమి ప్రభుత్వ లబ్ధిని వివరించారు."ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళు. రెండేళ్ల పాలనలో ప్రవేశపెట్టిన ప్రతీ పథకం అర్హులైన ప్రతీ కుటుంబానికి చేరేలా పార్టీ శ్రేణులు సమన్వయంతో కృషి చేయాలి."ఈ కార్యక్రమంలో కూటమికి చెందిన పలువురు ప్రముఖ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు:తలారి సోమశేఖర్ (క్లస్టర్ ఇన్‌చార్జి)మేక గంగాధరరావు (చిలకలపూడి PACS చైర్మన్)ముఖ్య నాయకులు: కాటం మధు, కమ్మిలి మధు, కాగిత సుబ్రహ్మణ్యం, కాగిత శేషు, కాసాని విష్ణు, మట్ట గణపతి, పామర్తి చిన్ని, కాగిత శ్రీరామ్, పృథ్వీ, ఈశ్వర్ తదితరులు.ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను, సంక్షేమ ఫలాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లే వరకు ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతాయని పార్టీ నాయకులు స్పష్టం చేశారు.

# నాటక అకాడమీ డైరెక్టర్‌గా పైడిపాముల స్వప్న ప్రమాణ స్వీకారం



ప్రజాభూమి ప్రతినిధి / అవనిగడ్డ
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్‌గా పైడిపాముల స్వప్న ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్ సమక్షంలో ఆమె ప్రమాణస్వీకారం చేశారు.ఈ సందర్భంగా పైడిపాముల స్వప్నను తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, అవనిగడ్డ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, ఘంటసాల మార్కెట్ కమిటీ చైర్మన్ తోట కనకదుర్గ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సాంస్కృతిక విభాగ కార్యదర్శి దిరిశం బాలకోటయ్య, అవనిగడ్డ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు దిరిశం వెంకట్రావు తదితరులు పైడిపాముల స్వప్నను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

# ప్రజాభూమి



## ఆగస్టు 10న కార్మికుల నిరసనను జయప్రదం చేయాలి




ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 10న ఏలూరు ఫైర్ స్టేషన్ సెంటర్‌లో ఉదయం 10 గంటలకు నిర్వహించే నిరసన, జైల్ భరో కార్యక్రమంలో ఉద్యోగులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రెడ్డి శ్రీనివాస్ డాంగే పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా శనివారం కోటదిబ్బ సర్వీస్ రిజర్వాయర్ వద్ద ఏఐటీయూసీ, ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు.కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం, కనీస వేతనం రూ.35 వేలు ఇవ్వాలని నాయకులు డిమాండ్ చేశారు.11వ పీఆర్సీ బకాయిలు చెల్లించి, 12వ పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు.కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఏ. అప్పలరాజు, బి. నారాయణరావు,ఎస్.కె. అలీ, పి. దుర్గారావు పాల్గొన్నారు.

## పేద, మధ్యతరగతి కుటుంబాలకు రైస్ స్టోర్లతో ఆర్థిక ఊరట

-తక్కువ ధరకే నాణ్యమైన బియ్యం - రెడ్డి అప్పలనాయుడు



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

పేద, మధ్యతరగతి కుటుంబాలకు తక్కువ ధరకే నాణ్యమైన బియ్యాన్ని అందించేందుకు కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైస్ స్టోర్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోన్-2 చైర్మన్, ఏలూరు జనసేన పార్టీ ఇన్‌చార్జి రెడ్డి అప్పలనాయుడు కోరారు. శనివారం జనసేన నాయకులు, కార్యకర్తలతో కలిసి పత్తేబాదలోని బియ్యం విక్రయ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు 10 కిలోల బియ్యం ప్యాకెట్లను పంపిణీ చేశారు.బహిరంగ మార్కెట్లో రూ.60 ఉన్న బీపీటీ రా రైస్‌ను రూ.50కే, రూ.62 ఉన్న బీపీటీ స్టీమ్ రైస్‌ను రూ.52కే విక్రయిస్తున్నట్లు తెలిపారు. రేషన్ కార్డు కలిగిన కుటుంబాలు ఆధార్ కార్డుతో కేంద్రాలను సందర్శించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ప్రజలపై నిత్యావసరాల ధరల భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని రైస్ స్టోర్లను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## న్యూఢిల్లీలో జోరుగా మాగంటి పర్యటన.



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

దేశ రాజధాని ఢిల్లీలో మాజీ మంత్రి, మాజీ పార్లమెంట్ సభ్యులు మాగంటి వెంకటేశ్వరరావు (బాబు) పద్మావల్లీ దేవి దంపతుల పర్యటన ఉన్నారు.గత 4 రోజులుగా ఢిల్లీలోనే మకాం వేసిన మాగంటి బాబు పలువురు కేంద్ర మంత్రులను, ఎంపీలను కలుస్తున్నారు, ఈ క్రమంలోకేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఇరువురు పలు రాజకీయ, సామాజిక అంశాలపై చర్చించారు. రామ్మోహన్ నాయుడు మాగంటి దంపతులను సాదరంగా ఆహ్వానించి, గతంలో బాబు ఎంపీగా ఉన్న సమయంలో జరిగిన పలు సంఘటనలను గుర్తు చేసుకున్నారు.ఈ ఆత్మీయ కలయిక లో స్వర్గీయ ఏర్రంనాయుడు సతీమణి, రామ్మోహన్నాయుడు తల్లిని కుడా మాగంటి దంపతులు మమేకమయ్యారు.యంగ్, డైనమిక్ నేతగా ఉన్న రామ్మోహన్ నాయుడుతో మాగంటి భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది,వారికి స్వర్గీయ ఎన్టీఆర్ ప్రతిమను జ్ఞాపికగా అందచేశారు.బాబు తో పాటు ఉంగుటూరు నియోజకవర్గనికి చెందిన అక్కిన శేషు, బాబు వ్యక్తిగత కార్యదర్శి రాజు లు పాల్గొన్నారు.ఈ భేటీ అధ్యాంతం ఆహ్లాదకరంగా జరిగింది.

## మన్యం బందు విజయవంతం




ప్రజా భూమి ప్రతినిధి-వేలేరుపాడు

ఆదివాసీలు తమ హక్కులు రక్షణకై చేపట్టిన మన్యం బంధు ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రశాంతంగా సంపూర్ణంగా జరిగింది. జీవో నెంబర్ 3 కి చట్టబద్ధత కల్పించాలని 170 చట్టాన్ని పక్కడ్ బందీగా అమలు చేయాలని, తదితర హక్కులకై పార్టీలకతీతంగా ఆదివాసి సంఘాలు చేపట్టిన బంధు పోలవరం నియోజకవర్గ వ్యాప్తంగా సంపూర్ణంగా ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్భంగా మన్యం ప్రాంతం అంతా దుకాణాలు, హోటళ్లు, షాపులు, పాఠశాలలు బంద్ కావడంతో నిర్మానుష్య వాతావరణం నెలకొంది. ఆదివాసీలు చేపట్టిన బందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించారు.

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా

## భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్పీ

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏలూరు జిల్లా కలిదిండి పర్యటన నేపధ్యం లో భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించిన ఏలూరు జిల్లా ఎస్పీకె ప్రతాప్ శివ కిషోర్, ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ అబి షేక్ గౌడ్.ఏలూరు జిల్లా కలిదిండి మండలం లో జరగనున్న పలు కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేయనున్న నేపథ్యంలో కలిదిండి గ్రామంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌ను, సమావేశం జరగనున్న ప్రాంతాలలో వీఐపీ వాహనాలు, సభకు వచ్చే ప్రజల వాహనాల పార్కింగ్ ప్రాంతాలను, కాన్వాయిలు ప్రయాణించు మార్గాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా



పకడ్బందీగా బందోబస్తు నిర్వహించాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, సామాన్య ప్రజలకు ఇబ్బంది కలుగకుండా తగిన ముందస్తు చర్యలు చేపట్టాలని ఎస్పీ గారు పోలీస్ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. భద్రతా ఏర్పాట్లను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్వహించనున్నట్లు తెలిపారు. డ్రోన్లు, సీసీ కెమెరాల సహాయంతో భద్రతను నిరంతరం పర్యవేక్షించనున్నట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో ఏలూరు డీఎస్పీ డి శ్రావణ్ కుమార్, ఎస్ బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు, కైకలూరు రూరల్ ఇన్స్పెక్టర్ వి రవికుమార్, ఆర్ ఐ పవ న్ కుమార్, జిల్లాకు చెందిన పోలీస్, ఇతర ప్రభుత్వ శాఖ అధికారులు, ఇతర అధికారు లు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు,ప్రజాప్రతినిధులు

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

ఈనెల 10వ తేదీన కలిదిండి మండలం, కలిదిండిలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లను రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, ఏలూరు జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) పరిశీలించారు.కలిదిండి మార్కెట్ యార్డ్, హెలిప్యాడ్, సభా ప్రాంగణాలను పరిశీలించిన వారు.. సీఎం పర్యటనను విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై స్థానిక నాయకులతో సమావేశం నిర్వహించారు.పర్యటనకు వచ్చే



ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, కో-కన్వీనర్ కొడాలి వినోద్, నియోజకవర్గ అబ్జర్వర్ గంట త్రిమూర్తులు, ఏలూరు జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్, ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, మార్కెట్ యార్డ్ చైర్మన్ కురెళ్ళ ఏడుకొండలు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి, క్లస్టర్ ఇన్‌చార్జులు, మండల పార్టీ అధ్యక్షులు,పాల్గొన్నారు.

## మహనీయులను గౌరవించుకోవడం మన సాంప్రదాయం

ఊబలంకలో శ్రీ కృష్ణ దేవరాయలు, వంగవీటి మోహన రంగా విగ్రహాల ఆవిష్కరణలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

చరిత్రలోనే గొప్ప పరిపాలకుడిగా నిల్చిన శ్రీకృష్ణ దేవరాయలు, పేదప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిల్చిన వంగవీటి మోహన రంగా వంటి మహనీయులను గౌరవించుకోవడం మన కర్తవ్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శనివారం ఊబలంకలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ కృష్ణదేవరాయలు, వంగవీటి మోహన రంగా విగ్రహాలను ఆయన కొత్తపేట జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం విగ్రహాలకు పూలమాలలు వేసారు. నేటి యువత కృష్ణదేవరాయలు తెలుగు భాషకు చేసిన సేవలను తెలుసుకోవాలన్నారు. వంగవీటి మోహన్ రంగా ఆదర్శాలను పుణికి పుచ్చుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

డీఎస్సీను వ్యతిరేకించిన జగన్ ...

## నేడు నిరుద్యోగుల పేరుతో ఆందోళన చేయడం సిగ్గుచేటు

- నిరుద్యోగులకు, ప్రజలకు క్షమాపణ చెప్పాలి.
- పార్టీ పదవికి రాజీనామా చేయాలి
- మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

డీఎస్సీ నియామకాలను వ్యతిరేకించిన వైసీపీ ఇప్పుడు నిరుద్యోగుల పేరుతో ఆందోళనలు చేయడం సిగ్గుచేటని అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులో శనివారం పాలకొల్లు నియోజకవర్గంలో రూ.2 కోట్లతో చేపట్టనున్న రహదారులు, డ్రైన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు.

యువతకు ఉద్యోగాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో డీఎస్సీ ఊసే ఎత్తని జగన్ ఇప్పుడు నిరుద్యోగుల సమస్యలపై మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. నిరుద్యోగులకు, ప్రజలకు క్షమాపణ చెప్పి పార్టీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు."అమ్మ పెట్టదు.. అడుక్కుని తిన్నీ ఇవ్వదు అన్నట్లుగా డీఎస్సీ నియామకాలను వ్యతిరేకించిన వైసీపీ.. ఇప్పుడు నిరుద్యోగుల పేరుతో ఆందోళనలు చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది" అని మంత్రి ఎద్దేవా చేశారు. నిరుద్యోగులను రాజకీయాలకు ఉపయోగించుకుని, రాష్ట్రంలో రిక్రూట్‌మెంట్ అవసరం లేదన్నట్టుగా వ్యతిరేక ఆందోళనలు చేయడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు.జగన్ పాదయాత్ర సమయంలో ప్రతి ఏడాది డీఎస్సీ, రెండు మూడు సంవత్సరాలకు ఒకసారి మెగా డీఎస్సీ నిర్వహిస్తామని హామీలు ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకుండా మాట తప్పారని విమర్శించారు. పదేళ్లుగా కష్టపడి చదివి, కోచింగ్ తీసుకుని, పరీక్షలు రాసి ఉద్యోగాలు సాధించిన నిరుద్యోగులను ప్రోత్సహించాల్సింది పోయి వారి ఉద్యోగాలపై రాజకీయాలు చేయడం సరికాదన్నారు. టీచర్ రిక్రూట్మెంట్ను అడ్డుకునేందుకు 356




రిట్ పిటిషన్లు వేశారని మంత్రి తెలిపారు. డీఎస్సీ నియామకాల గురించి మాట్లాడే ముందు తమ హయాంలో ఎందుకు ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీ చేపట్టలేదో జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

యువత భవిష్యత్తుకు బాటలు వేస్తూ కూటమి ప్రభుత్వం 16 వేల డీఎస్సీ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టిందని మంత్రి తెలిపారు. ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాజకీయ డ్రామాలకు తలొగ్గేది లేదని స్పష్టం చేశారు."డీఎస్సీ అంటేనే చంద్రబాబు.. చంద్రబాబు అంటేనే డీఎస్సీ" అని నిమ్మల అన్నారు. భారతదేశంలోనే చంద్రబాబు హయాంలోనే రెండు లక్షలకుపైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసిన ఘనత ఉందన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించే ప్రభుత్వానికి అండగా నిలవాలని, ఉద్యోగాలపై రాజకీయాలు చేస్తున్న వైసీపీని ప్రజలు నిలదీయాలని మంత్రి కోరారు.ఎంపీడీఓ ఉమామహేశ్వర రావు, ఏ డి ఏ పి మురళి కృష్ణ, కూటమి నాయకులు ఉన్నమట్ల కబర్ది, పి రజని కుమార్,కోటి రాంబాబు, పెద్దింటి శ్రీనివాస్, కందుల వెంకటేశ్వర రావు, బోడపాటి వెంకట నారాయణ,దొమ్మటి ఏసుబాబు, కొప్పినీడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజలకు మేలు కలిగేలా కూటమి పాలన

- వైసిపి పాలనలో విధ్వంసం, కూటమి పాలనలో వికాసం
- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట.

వైకాపా పాలనలో విధ్వంసం తప్ప వికాసం ఉండేది కాదని, కూటమి పాలనలో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శనివారం ఊబలంకలో జరిగిన రెండేళ్ళ నమ్మకం, సంక్షేమం అభివృద్ధి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ప్రతీ ఇంటికీ వెళ్ళి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు.



మాట ఇచ్చిన ప్రకారం ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లు పెంచి అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించినట్లు పేర్కొన్నారు. అన్నా క్యాంటీన్ లు ఏర్పాటు చేసి రూ.5 లకే భోజనం అందిస్తున్న చరిత్ర కూటమి ప్రభుత్వానిదన్నారు. గృహిణులకు సంవత్సరానికి దీపం పథకం ద్వారా మూడు గ్యాస్ సిలిండర్ లు ఉచితంగా ఇస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం నేతృత్వంలో కుటుంబంలో అందరి పిల్లలకు తల్లికి వందనం పూర్తి పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. చేనేతలకు, నాయి బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు స్పష్టం చేశారు.

రైతులకు వారి వ్యవసాయ పనులు పెట్టుబడులకు అందజేసే అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం ద్వారా ఎలాంటి తారతమ్యం లేకుండా నిధులు విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం కన్నా మెరుగైన పాలన అందిస్తున్నామన్నారు. ఆటో డ్రైవర్ సేవలో భాగంగా రూ.15000లు అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. మత్స్య కారుల సేవలో భాగంగా ఏటా రూ.20,000 లు అందిస్తున్నట్లు తెలిపారు. గీత కార్మికులకు మద్యం షాపుల్లో 10 శాతం రాయితీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ విధంగా అన్ని వర్గాల ప్రజలకు మేలు కలిగే పరిపాలన అందిస్తున్నామన్నారు.

## వాకర్స్ క్లబ్ సౌజన్యంతో పాలకొల్లు మందులు మరియు స్కాలర్షిప్ పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



ఆపదలో ఉన్నవారికి మనకు చేతనైనంత సాయం చేయడం ద్వారా మన నాగరికతను చాటుకోగలమని వాకర్స్ క్లబ్ పాలకొల్లు అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు అన్నారు. శనివారం కొత్త కుళాయి చెరువు వద్ద పత్తేపురం గ్రామానికి చెందిన పంచాది రంగారావు బ్రెయిన్ స్ట్రోక్ కు గురై మందులు కొనుగోలు చేయలేని పరిస్థితిని తెలిసిన వారు క్లబ్ దృష్టికి తీసుకు రావడం తో అతని కుటుంబ సభ్యునికి 18 వేల రూపాయల మందులు అందించడం తో పాటు పాలకొల్లు పట్టణం 23 వ వార్డు కు చెందిన బాలి ధనలక్ష్మి కి 5 వేల రూపాయల విలువైన మందులను పంపిణీ చేశారు. ఇరగవరం మండలం కాకిలేరు గ్రామానికి చెందిన పేద విద్యార్థిని ముత్యాల హిమబిందు కు 5 వేల రూపాయలు స్కాలర్షిప్ ను క్లబ్ సభ్యులతో కలిసి అందించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, ఉపాధ్యక్షుడు మానెం బసవరాజు, కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు, జవ్వాజి కల్యాణ్, సోమంచి శ్రీనివాస శాస్త్రి , దాసరి వెంకటేశ్వరరావు, సోషల్ వర్కర్ బోనం రాజు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో గృహం పాక్షికంగా దగ్ధం

ప్రజా భూమి ప్రతినిధి-వేలేరుపాడు.

మండలంలోని చాగరపల్లి గ్రామంలో శనివారం ఉదయం చిచ్చుడి దేవయ్య అనే రైతుకు చెందిన గృహం కరెంటు షార్ట్ సర్క్యూట్ తో పాక్షికంగా దగ్ధమైంది. ఉదయం 7 గంటలకు అందరూ గృహంలో ఉండగానే విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా గృహంలోని ఫ్రిజ్ నుంచి మంటలు లేచి పడటంతో తాటాకు ఇంటికి మంటలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న గ్రామస్తులంతా హుటాహుటిన మంటలను ఆర్పి వేయడంతో, దేవయ్య గృహంతో సహా చుట్టుపక్కల గృహాల వారందరూ ఊపిరి పీల్చుకున్నారు. అదే ఎవరూ లేని సమయంలో ఈ ప్రమాదం నెలకొన్నట్లయితే గ్రామం మొత్తం దగ్ధమయ్యేది అన్న ఆందోళనలను వ్యక్తం చేశారు.



# డీఎస్సీ అక్రమాలపై మంత్రి రాజీనామా చేయాలి

## రావులపాలెంలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో 3వ రోజు కొనసాగుతున్న భారీ రిలే నిరాహారదీక్ష.




ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

డీఎస్సీ పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్నట్లు ఆరోపణలు ఎదురవుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యాశాఖ మంత్రి నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు కొత్తపేట నియోజకవర్గ యువజన, విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో శనివారం రావులపాలెంలోని వైఎస్సార్‌సీపీ క్యాంప్ కార్యాలయం వద్ద భారీ రిలే నిరాహారదీక్ష నిర్వహించారు. ఈ దీక్షను అంబేద్కర్ కోనసీమ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పిల్లి సూర్య ప్రకాష్, మాజీ ఎంపీ చింతా అనురాధ, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, కొత్తపేట నియోజకవర్గ పరిశీలకుడు పాటి శివకుమార్ ప్రారంభించారు. కొత్తపేట నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు నడింపల్లి సుబ్బరాజు (వర్మ), నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు గొల్లపల్లి రాజశేఖర్, కొత్తపేట మండల యువజన విభాగం అధ్యక్షుడు గొల్లపల్లి స్వరూప్‌రాజ్, రావులపాలెం మండల యువజన విభాగం అధ్యక్షుడు జవ్వాది రవిబాబు, కొత్తపేట మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు ముత్యాల రాజకుమార్, రావులపాలెం మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు సత్తి పల్లారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డీఎస్సీ పరీక్షల నిర్వహణ, నియామకాలపై వస్తున్న ఆరోపణలపై ప్రభుత్వం ఇప్పటివరకు స్పష్టమైన సమాధానం ఇవ్వలేదని విమర్శించారు. ఏళ్ల తరబడి కష్టపడి చదివి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని కోరారు. డీఎస్సీ నియామకాలకు సంబంధించి మెరిట్ జాబితా, మార్కులు, ఎంపిక ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను పారదర్శకంగా ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. నిజాయితీగా పరీక్షలు రాసి అర్హత సాధించిన అభ్యర్థులకు అన్యాయం జరిగిందనే అనుమానాలను ప్రభుత్వం నివృత్తి చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. అలాగే ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యా దీవెన, వసతి దీవెన పథకాల నిధులు సకాలంలో విడుదల కాక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని నాయకులు ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాల సరఫరా పూర్తికాకపోవడం, విద్యారంగ అభివృద్ధిపై ప్రభుత్వం తగిన శ్రద్ధ చూపకపోవడం విచారకరమన్నారు. క్రీడలు, విద్యా రంగాల్లో ప్రతిభకు ఇవ్వకుండా రాజకీయ ప్రయోజనాలకు పెద్దపీట వేస్తున్నారనే ఆరోపణలు చేశారు. అర్హత, ప్రతిభకు తగిన గుర్తింపు లభించకపోవడం వల్ల యువతలో నిరాశ పెరుగుతోందన్నారు. డీఎస్సీ ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరిగి, బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు. విద్యార్థులు, నిరుద్యోగ యువత హక్కుల కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# ఏజెన్సీ బంద్ విజయవంతం

- పోలీసులు హెచ్చరికలు, ఎదుర్కొని బంద్‌ను జయప్రదం చేసిన ఆదివాసీ గిరిజన సంఘాలు,
- స్వచ్ఛందంగా మూతపడ్డ దుకాణాలు వాణిజ్య సమిదాయాలు.
- రాకపోకలకు తీవ్ర అంతరాయం.



ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.

జీవో నెంబర్ 3 పునరుద్ధరణ, ఏజెన్సీలో గిరిజనేతరుల ఆక్రమణల నిరోధం,1/70 చట్టం పకడ్బందీగా అమలు కోరుతూ, ఆదివాసీ గిరిజన సంఘాల పిలుపు మేరకు శనివారం పూణెం ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన ఏజన్సీ బంద్ విజయవంతం అయింది. బంద్ జయప్రదం చేయాలని ఆదివాసీ గిరిజన జిల్లా నాయకులు పులి సంతోష్ కుమార్ పిలుపునిచ్చిన నేపద్యంలో బంద్ గూర్చి మండలంలో ఆదివాసీ సంఘాల నాయకులు గిరిజన గూడేలు, గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ నేపథ్యంలో పోలీస్ ఆంక్షలు మధ్య జరిగిన బందు మండలం అంతా విజయవంతం అయ్యిందని చెప్పవచ్చు. చొప్పల్లి, రామవరం, సున్నం, అడవి వెంకన్న గూడెం, పెద్దమటపల్లి, రేఖపల్లి, ఉమ్మడివరం తదితర గ్రామాల్లో శనివారం ఉదయం నుండి గిరిజన నాయకులు రోడ్లపైకి వచ్చి రహదారులు నిర్బంధించారు. ఈ బంద్ సందర్భంగా పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాలు, దుకాణాలు, హోటళ్లు, చిరు వ్యాపారాలు అన్ని స్వచ్ఛం రంగ మూసివేశారు, పలు గిరిజన సంఘాలు తమ పూర్తి మద్దతు తెలిపారు. మండల కేంద్రంలో బంద్ సంద ర్భంగా ఆదివాసి గిరిజన జిల్లా నాయకులు పులి సంతోష్ కుమార్, చిక్కాల బాలు, కొండారెడ్డి సంఘం కనకారెడ్డి మాట్లాడారు. గిరిజనుల రాజ్యాంగ బద్ధ హక్కుల పరిరక్షణ, జీవో నంబర్3, 1/70 ప్రతిష్ట అమలుకై, ఏజ న్సీలో నూరు శాతం ఉద్యోగ అవకాశాలు గిరిజనులకే కేటాయించాలని, ప్రత్యేక డీఎస్సీ తీసుకురావాలని ఏజెన్సీ ప్రాంత సమస్యల పరిష్కారం కోసం ఈ మన్యం బంద్ కు పిలుపునిచ్చినట్లు తెలిపారు. బంద్ కు ఆటో యూనియన్ రవాణా రంగాలు, విద్యాసంస్థలు స్వచ్ఛందంగా పాల్గొని మద్దతు తెలపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కారం లక్ష్మి, గిరిజన సంఘం మండల, జిల్లా నాయకులు మండల అధ్యక్షుడు కారం సుందరయ్య, మండల కార్యదర్శి పూనేమ్ ప్రదీప్ కుమార్, గిరిజన సంఘం సీనియర్ నాయకులు సున్నం రాజులు, సోయం.చిన్న బాబు, గిరిజన సంఘం నాయకులు పాయం లక్ష్మణరావు, వేటగాని మల్లయ్య, సున్నం రాజు, పిట్ట రామారావు పులి బుజ్జి, కారం సత్తిబాబు, మీడియం సీతయ్య, తుర్రం బాబురావు, తోడంరాజు, గొంది ధారయ, పీసా కమిటీ మండల కార్యదర్శి వేటగాని సూరిబాబు, ప్రజానాట్యమండలి వివిధ సంఘాల నాయకులు ప్రజలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మోడరన్ కాలేజీ ఫ్రెషర్స్ డే వేడుకలు

## ఉత్సాహం ఉల్లాసంగా పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు.




ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

రామచంద్రపురం మండలం చోడవరం బైపాస్ రోడ్డు విజయ్ ఫంక్షన్ హాల్ లో శనివారం జి.ఆర్.సి మోడరన్ జూనియర్ కాలేజీ ఫ్రెషర్స్ డే వేడుకలను "మోడరన్ స్వాగ్" పేరుతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఫస్ట్ ఇయర్ ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో 400 మార్కులు పైబడి సాధించిన 158 మంది మోడరన్ విద్యార్థులకు డీఎస్పీ ఎం. శేషు, సి.ఐ.వెంకటనారాయణ, ఎస్. ఐ. నాగేశ్వరరావు,శ్రీ కృతివెంటి పేర్రాజు పంతులు ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఛైర్మన్ సలాది నాయుడు మాస్టారు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాచిరాజు,ఆదినారాయణ,రాజ్యలక్ష్మి, సత్యనారాయణమూర్తి, గోపాలకృష్ణ చేతుల మీదుగా మెరిట్ అవార్డులు అందజేసారు.ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు మాట్లాడుతూ తమ విద్యార్థులు రికార్డు స్థాయిలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం అభినందనీయమన్నారు. విద్యార్థులను కేవలం చదువుకే పరిమితం చేయకుండా ప్రతి సంవత్సరం ఈ తరహా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ సిహెచ్ రాజేష్ మాట్లాడుతూ నేటి యువతకు అద్భుతమైన నైపుణ్యాలు ఉన్నాయని,ప్రోత్సాహిస్తే భవిష్యత్తులో గొప్పగా రాణిస్తారని పేర్కొన్నారు. తమ విద్యార్థులను ఉన్నతమైన స్థానంలో నిలిపేవిధంగా అత్యుత్తమ బోధన అందిస్తున్నామన్నారు.అనంతరం డిఎస్పి ఎం శేషు మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై శ్రద్ధ పెట్టాలని హితవు పలికారు.

సి. ఐ. వెంకటనారాయణ మాట్లాడుతూ లైఫ్ లో గోల్ ఉండాలని, లక్ష్య సాధనకు విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. ఎస్ఐ నాగేశ్వరరావు మాట్లాడుతూ... రోడ్ సేఫ్టీ పాటించాలని హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలన్నారు.అనంతరం నాయుడు మాస్టారు విద్యార్థులకు నైతిక విలువలను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అమితంగా అందరిని ఆకట్టుకున్నాయి. ప్రత్యేకించి "అష్ట లక్ష్మిల ప్రదర్శన" కార్యక్రమానికి హైలైట్ గా నిలిచింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పివిఎస్ ప్రకాష్, అకాడమిక్ అడ్వైజర్ సి. హెచ్. శ్రీనివాస్, మోడరన్ కాలేజి సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికల ఆరోగ్యంపై వైద్యురాలి అవగాహన



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి ప్రాథమిక వైద్యశాల వైద్యురాలు డాక్టర్ టీనా శనివారం ఆగిరిపల్లి వెల్ఫేర్ బాలికల వసతి గృహాన్ని సందర్శించి బాలికలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి వ్యక్తిగత పరిశుభ్రత, రుతుస్రావ పరిశుభ్రత, పోషకాహారం, రక్తహీనత నివారణపై అవగాహన కల్పించారు. అనంతరం వసతి గృహంలోని గదులు, స్నానపు గదులు, వంటగది, తాగునీటి వసతులను పరిశీలించి పరిశుభ్రతపై తగిన సూచనలు చేశారు. కార్యక్రమంలో హెచ్ వి రమణ హాస్టల్ వార్డెన్ మాణిక్యమ్మ, వెల్ఎస్ హర్షిక, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# అర్హులందరికీ పెన్షన్లు అందేలా కూటమి ప్రభుత్వం చర్యలు


## ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

అర్హులందరికీ సామాజిక భద్రతా పెన్షన్లు అందించేలా కూటమి ప్రభుత్వం త్వరలో తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని జిల్లా టీడీపీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి తెలిపారు.టీడీపీ నిర్వహిస్తున్న 'రెండేళ్ల నమ్మకం-అభివృద్ధి, సంక్షేమం' ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా ఏలూరు 18వ డివిజన్‌లో శనివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు.నియోజకవర్గంలోని రోడ్లు, డ్రైన్ల సమస్యలను ప్రణాళికాబద్ధంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. సూపర్ ఎల్‌నినో నేపథ్యంలో ప్రజలు నీటిని పొదుపుగా వినియోగించాలని సూచించారు.డీఎస్సీ అంశంపై వైసీపీ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆయన విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, నాయుడు సోము, ఆర్ఎన్ఆర్ నాగేశ్వరరావు,పెద్దాడ రమణ కార్యకర్తలు, స్థానిక ప్రజలు,పాల్గొన్నారు.

# నూజివీడు పట్టణం స్మార్ట్ సిటీగా రూపాంతరం..అభివృద్దే ఆయన అజెండా



ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు

నూజివీడు పట్టణంలో గత 15 ఏళ్ల నుండి జరగని అభివృద్ధి నేడు ఒక్కొక్కటిగా శరవేగంగా చేస్తూ అభివృద్ధిని చేసి ప్రజల కళ్ళల్లో ఆనందాన్ని నింపుతున్న రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్థసారథి.ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు నగరంలోని వివిధ వార్డులో డ్రైనేజి, సి,సి, రోడ్లు, బి,టి, రోడ్లు నిర్మాణం జరుగుతుంది. అభివృద్ధి లో భాగంగా ఇప్పటికే నగరంలో సెంట్రల్ లైటింగ్, డివైడర్,రోడ్ల వెడల్పు,డ్రైనేజి పూడిక తీత,ఇండోర్ స్టేడియం ఇలా పలుఅభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్న తరుణంలో ప్రజలు హర్షం వ్యక్తం చేయగా. మరో అడుగు ముందుకేసి సుమారు. రూ.42 లక్షలతో పీ,జీ కళాశాల నుండి ద్వారకా సినీ థియేటర్ సింగ్ హోటల్ వరకూ డ్రైనేజి, బి,టి,రోడ్లు శరవేగంగా పనులు జరుతున్నాయి.రానున్న కొన్ని నెలల్లో పట్టణంలో రోడ్లు, డ్రైనేజి, సి, సి, రోడ్లు సెంట్రల్ లైటింగ్ పూర్తిచేసి ప్రజలకు అంకితం చేస్తే నూజివీడు నగరానికి ఒక కొత్త రూపం వచ్చి స్మార్ట్ సిటీగా మారుతుంది అనడంలో సందేశం లేదు.మాటలే కాదు ప్రజల అవసరాలే లక్ష్యంగా పనిచేస్తూ అన్ని పనులు ఒక్కసారిగా జరగడంతో ప్రజలు సంతోషాన్ని హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## స్వచ్ఛందంగా శ్రమదానం చేసి రోడ్డు మరమత్తులు చేసిన గిరిజనులు



ప్రజాభూమి, ప్రతినిధి-వి.ఆర్.పురం.

దశాబ్దాల కాలంగా తమ గిరిజన గ్రామానికి రోడ్డు నిర్మించలేదని ఆగ్రహంతో, స్వచ్ఛందంగా శ్రమదానం చేసి గుర్రంపేట గ్రామ గిరిజనులు రోడ్డు మరమత్తులు చేసుకున్నారు. గత 70 సంవత్సరాలుగా గుర్రంపేట పరిధిలోని రహదారికి సిసి రోడ్డు కానీ, బీటీ రోడ్డు కానీ నిర్మించాలని ప్రభుత్వాన్ని, పంచాయతీ అధికారులను ఎన్నోసార్లు కోరినప్పటికీ ఏ ఒక్కరూ స్పందించలేదనీ, పాలకులు, అధికారుల నిర్లక్ష్యం వల్ల ఎదురవుతున్న తీవ్ర ఇబ్బందులను తట్టుకోలేక, ఈరోజు సరిహద్దు ప్రాంతంలోని రహదారిని గ్రామస్తులే స్వయంగా బాగుచేసుకున్నారు. దారికి అడ్డంగా ఉన్న తాటి చెట్లను విద్యుత్ రంపాలతో తొలగించి, రోడ్డుపై ఉన్న గుంతలను మట్టితో పూడ్చారు. రోడ్డు అధ్వానంగా ఉందనే కారణంతో అత్యవసర సమయాల్లో 108 అంబులెన్స్ సిబ్బంది రావడానికి నిరాకరిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. సరైన రవాణా సదుపాయం లేక గర్భిణులు, అత్యవసర వైద్యం అవసరమైన రోగులు తీవ్ర నరకయాతన అనుభవిస్తున్నారు. ?ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రభుత్వం తక్షణమే స్పందించి గుర్రంపేట గ్రామానికి పక్కా బీటీ లేదా సిసి రోడ్డును మంజూరు చేసి నిర్మించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## కొత్తపల్లి పునరావాసం స్థలం మాకొద్దు



ప్రజాభూమి ప్రతినిధి-విఆర్ పురం.

వడ్డిగూడెం గ్రామ గిరిజనేతరులకు అధికారులు కేటాయించిన, కొత్తపల్లి పునరావాసం స్థలం మాకొద్దు అని పోలవరం నిర్వాసిత గిరిజనేతర ప్రజలు ముక్తకంఠంతో చెబుతున్నారు. వడ్డిగూడెం గ్రామంలోనీ పోలవరం నిర్వాసిత ప్రజలు గ్రామస్తులు అందరూ కలిసి సాయిబాబా గుడి ఆవరణంలో శనివారం సమావేశం నిర్వహించారు. మా గ్రామస్తులకు ఎటువంటి గ్రామసభ నిర్వహించకుండ మా వడ్డిగూడెం గ్రామస్తులకు కొత్తపల్లి పునరావాసం స్థలం అని అధికారులు నిర్ణయించారు, కాని మా గ్రామస్తులకు కొత్తపల్లి పునరావాసం స్థలానికి వెళ్ళటానికి ఇష్టం పడటంలేదు అని అన్నారు. గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరద బాధితులను పరామర్శించడానికి రేఖపల్లి వచ్చినప్పుడు, గిరిజనేతరులకు అందరికీ ఒకే దగ్గర పునరావాసం ఏర్పాటు చేస్తామన్నారు. కాని ఇప్పుడన అధికారులు మా ఒక గ్రామ ప్రజలను వేరే చోటకు తరలించడని (కొత్తపల్లి) ప్రయత్నాలు చేస్తున్నారు. కాని మా గ్రామస్తులకు కొత్తపల్లి పునరావాసం స్థలం కు వెళ్ళుటకు ఇష్టపడటం లేదనీ, కావున మా వడ్డిగూడెం గ్రామ పంచాయతీకి సంబంధించిన గిరిజనేతరలందరినీ ఒకే దగ్గర పునరావాసం కల్పించాలని నిర్వాసిత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## రెండు నెలల్లో కొత్త పింఛన్లు ప్రారంభం

### అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తాం: ఎమ్మెల్యే ముప్పిడి

### నాలుగు లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. గ్రామ ప్రజలను స్వయంగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారికి సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయాలను ప్రజలను నేరుగా అడిగి తెలుసుకున్నారు.పెంచిన పింఛన్లు, ఉచిత గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం తదితర సంక్షేమ పథకాల ద్వారా పొందుతున్న లబ్ధి వివరాలను ప్రజలతో చర్చించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు కొత్త పింఛన్లు ఎప్పుడు మంజూరవుతాయని ఎమ్మెల్యేను అడిగారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు రెండు నెలల వ్యవధిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త పింఛన్లు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.4 లక్షల విలువైన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ పథకాలను అమలు చేస్తోందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు కోడి శంకరం, కొవ్వూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు తిగిరిపల్లి గోపి, బూత్ ఇన్‌చార్జిలు మల్లెపూడి హనుమంతరావు, గెడ్డం రాధాకృష్ణ, తిరిగిపల్లి పండు, ముప్పుడి రాజేష్, బోడపాటి గంగరాజు, జనసేన నాయకులు కల్లూరి సుబ్రహ్మణ్యం, నామన బూరయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు ఇందుగుల రామకృష్ణ, జిల్లా అధ్యక్షుడు బట్టు రమేష్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి జొన్నకూటి రవితేజ, కూచిపూడి గణపతి, ప్రత్తిపాటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కోలంక దుర్గమ్మ తల్లికి సారే సమర్పణ. భారీగా తరలివచ్చిన భక్తులు.

ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు



కాజులూరు మండలం కోలంకలో వేంచేసి ఉన్న దుర్గా అమ్మవారి దేవాలయంలో కోలంక గ్రామానికి చెందిన ఆడపడుచులు, భక్తులు, ప్రజలు సారిగా తరలివచ్చి దుర్గా అమ్మవారికి సారె రూపంలో పట్టుచీర, పసుపు, కుంకుమ, గాజులు, నైవేద్యం తదితర సరుకులు సమర్పించారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమతమ మొక్కలు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో కాజులూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొండా వెంకన్న,కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు, మరెళ్ళ నాగేశ్వరరావు, దూడల రామగంగారావు,బొండా సూర్యనారాయణ,బొండా పద్దరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

ఆదివారం 09 ఆగష్టు 2026


## ఆలూరు సాంబశివారెడ్డిని కలిసిన వైఎస్ఆర్సిపి నాయకులు..



ప్రజా భూమి శింగనమల

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్నారై వింగ్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి విదేశీ పర్యటన ముగించుకొని ఇంటికి వచ్చిన సందర్భంగా ఆయనను శింగనమల వైఎస్ఆర్సిపి నాయకులు శ్రీకాంత్ రెడ్డి, దిద్దే కుంట భాస్కర్ రెడ్డి, పెరవలి వీరనారాయణ, వీరాంజనేయులు ఆయన ఇంటి దగ్గర మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది..

## ఓటరు జాబితా పరిశీలన -- ఫారం 6, 7, 8పై ప్రజలకు అవగాహన

### బిజెపి మండల కన్వీనర్ బొమ్మన ఓబి రెడ్డి



ప్రజా భూమి శింగనమల

శింగనమల మండలం పరిధిలోని ఈస్ట్ నరసాపురం గ్రామంలోని రచ్చబండ వద్ద ఓటరు జాబితా పై పరిశీలన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బూత్ లెవల్ ఏజెంట్ (బిఎల్ఓ-2)గా నియమితుడైన బొమ్మన ఓబి రెడ్డి నూతనంగా వచ్చిన డ్రాఫ్ట్ ఓటరు జాబితాలోని ఓటర్ల వివరాలను పరిశీలించి, గ్రామ ప్రజలతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జాబితాలో మైగ్రేట్ అయిన ఓటర్లను గుర్తించడం,అర్హత కలిగిన కొత్త ఓటర్లను నమోదు చేయడం,అలాగే ఓటర్ల వివరాల్లో మార్పులు లేదా సవరణలు అవసరమైన వారికి ఫారం-6, ఫారం-7, ఫారం-8 వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కొత్త ఓటర్ల నమోదుకు ఫారం-6, ఓటరు జాబితా నుంచి పేరు తొలగింపు అభ్యంతరాలకు ఫారం-7,ఓటరు వివరాల్లో మార్పులు, సవరణలు లేదా చిరునామా మార్పులకు ఫారం-8,ఉపయోగించవచ్చని ప్రజలకు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అనర్హులు లేదా వలస వెళ్లిన వారి వివరాలను నిబంధనల ప్రకారం సరిచేసే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయతీ సెక్రటరీ ని, సంబంధిత బి ఎల్ ఓ ని కోరడం జరిగింది.

## 58 వారాలు పూర్తి చేసుకున్న అన్నదానం కార్యక్రమం



ప్రజా భూమి శింగనమల

మండల పరిధి మరవ కొమ్మ క్రాస్ దగ్గర శ్రీ ఋష్య శృంగమహాముని మరియు శ్రీ రంగరాయలు వారి ఇరువురి జ్ఞాపకార్థంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు మండల ప్రజలు ఈ అన్నదాన గ్రామ కార్యక్రమానికి సహకరిస్తూ



ముందుకు,తీసుకెళుతున్నారు ఈ సందర్భంగా రామ్ చరణ్ యాదవ్ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమాన్ని 58 వారాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కార్యక్రమానికి తోడ్పడిన సహకరించిన మండల ప్రజలకు ఇలాగే మండల అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారూ సురేంద్ర యాదవ్, నారాయణస్వామి,రేకులకుంట రమేష్, అనిత, రామాదేవి, శివపురం పత్రా పెద్ద వెంకటప్ప, పత్రా ప్రసాద్, డాక్టర్ శివశంకర్ రెడ్డి, కానిస్టేబుల్ రాజేష్,శింగనమల హౌసింగ్ ఏఈ పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీ కార్యకర్త మృతి

### కుటుంబాన్ని పరామర్శించిన ఆలూరు సాంబశివారెడ్డి



ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండలం సి.వెంగన్నపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ కార్యకర్త ఎ. రామ్మోహన్ రెడ్డి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్నారై వింగ్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి, ఎంపీపీ రాఘవరెడ్డితో కలిసి సి.వెంగన్నపల్లి గ్రామానికి వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రామ్మోహన్ రెడ్డి మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రామ్మోహన్ రెడ్డి మృతి పార్టీకి లోటని పేర్కొంటూ, ఆయన కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సెల్ కన్వీనర్ పివి ప్రతాపరెడ్డి.

ప్రజాభూమి, పుట్లూరు.

భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు, శింగనమల నియోజకవర్గ పరిధిలోని పుట్లూరు మండలం నారాయణరెడ్డిపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ( వి బి జి రామ్ జి) కింద చేపట్టే పనులపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు మరియు కార్యకర్తలు రైతు-కూలీలకు పథకానికి సంబంధించిన కొత్త నిబంధనలు, అవకాశాలను వివరంగా తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో తెలిపిన ముఖ్యమైన అంశాలు:

1. పని రోజుల పెంపు: ఇంతకుముందు 100 రోజులుగా ఉన్న పనిని 2026, జూలై 1వ తేదీ నుండి 120 రోజులకు పెంచారు. 2. చెట్లు నాటడానికి అవకాశం: ఈ పథకం కింద 5 ఎకరాల లోపు పంట పొలాలు ఉన్న రైతులు తమ పొలాల్లో చెట్లు నాటుకునే సౌలభ్యాన్ని పొందవచ్చు. 3. ఇతర అనుమతించదగిన పనులు: వి బి జి రామ్ జిపథకం ద్వారా కూలీలను పెట్టుకుని ఈ కింది పనులు చేయించుకోవచ్చని వివరించారు: పాఠశాలల్లోని జంగిల్ (పొదలు/చెట్లు) క్లియర్ చేయడం. గుడిని పరిశుభ్రంగా ఉంచడం. స్మశానాల్లో ఉన్న జంగిల్ క్లియర్ చేయడం. పంట పొలాల్లో ఫారం పాండ్లు (గుంటలు) తవ్వడం. ఈ కార్యక్రమంలో పీవీ ప్రతాప్ రెడ్డి (ఇరాష్ట్ర సెల్ కన్వీనర్), ఎం. ఆంజనేయులు (జిల్లా ప్రధాన కార్యదర్శి), రామాంజనేయులు (రజక కార్పొరేషన్ డైరెక్టర్), కుందూ శ్రీనివాసులు రెడ్డి (శింగనమల నియోజకవర్గ కో-కన్వీనర్), మండల అధ్యక్షుడు గుర్జరి.సుబ్బరాయుడు, రామిరెడ్డి, నరసింహ రెడ్డి, రామశేఖర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డీఎస్సీ నియామకాల మెరిట్ జాబితా ఎందుకు విడుదల చేయలేదు?

- స్పోర్ట్స్ అసోసియేషన్లలోనే 'డీఎస్సీ' అక్రమాలకుఅసోసియేషన్లలో చక్రంతిప్పిన కూటమినేతలు
- నారా లోకేష్కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే సీబీఐ విచారణ కోరాలి
- పరీక్షల నిర్వహణలో లోపాలను ప్రశ్నిస్తే గొంతునొక్కుతారా?
- ఫీజురీయింబర్స్మెంట్, నిరుద్యోగ భృతి ఎప్పుడు చెల్లిస్తారు?
- అనంతపురంలో విజయవంతంగా మూడో రోజు రిలే నిరాహార దీక్షలు
- క్షీణించిన శాంతిభద్రతలకు నిరసనగా శిబిరం వద్ద శాంతికపోతాలు ఎగురవేసిన

### అనంత వెంకటరామిరెడ్డి



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

డీఎస్సీ-2025కు సంబంధించి అక్రమాలకు స్పోర్ట్స్ అసోసియేషన్లలోనే బీజం పడిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆరోపించారు. ఆయా అసోసియేషన్లలో అధికార పార్టీ నేతలే ఉన్నాయని, వారి ప్రమేయంతోనే స్పోర్ట్స్ కోటాలో అక్రమాల జరిగాయన్నారు. డీఎస్సీ అక్రమాలతో పాటు విద్యార్థి, నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్న డిమాండ్తో వైసీపీ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ సమన్వయకర్త అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు మూడో రోజుకు చేరుకున్నాయి. శనివారం దీక్షలో వైయస్సార్సీపి రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి, జెడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, మాజీ మేయర్ వాసిం, మాజీ డిప్యూటీ మేయర్లు వాసంతి, కోకటం భాస్కర్ రెడ్డి, రమేష్ గౌడ్, అనంతపురం బార్ అసోసియేషన్ అడ్వకేట్స్ ఉమాపతి, హబీబుల్లా, హరినాథ్ రెడ్డి, హీరేహాల్ నదీమ్ అహ్మద్, కొర్రపాడు హుస్సేన్ పీరా, రంగన్న, బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీ, క్రిస్టియన్ మైనారిటీ, లీగల్ సెల్, సోషల్ మీడియా, ఐటి, బూత్ కమిటీ, ప్రచారం విభాగం, వాణిజ్య విభాగాలతో పాటు 24వ డివిజన్ నుంచి 50వ డివిజన్ల వరకు, రుద్రంపేట, అనంతపురం రూరల్ పంచాయతీల నాయకులు, కార్యకర్తలు కూర్చున్నారు. ముందుగా రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలకు నిరసనగా శిబిరం వద్ద శాంతి కపోతాలను అనంత వెంకటరామిరెడ్డి ఎగురవేసి రిలే దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఎస్సీ ఫలితాలు విడుదలయ్యాక మాట్లాడుతూ డీఎస్సీ ఫలితాలు విడుదలయ్యాక మెరిట్ జాబితాను ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. స్పోర్ట్స్ కోటాలో బేరసారాలు చేసి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో 6100 టీచర్ పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తే అప్పట్లో 25 వేల పోస్టులున్నాయి, వాటిని భర్తీ చేయాలంటూ టీడీపీ నేతలు ఆందోళనలు చేశారన్నారు. తీరా కూటమి అధికారంలోకి వచ్చాక 6100 పోస్టుల నోటిఫికేషనను రద్దు చేసి 16 వేల పోస్టులకు కొత్తగా నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. తీరా నియామక ప్రక్రియలో అడుగడుగునా నిబంధనలు ఉల్లంఘించి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. డీఎస్సీలో అన్యాయానికి గురైన వారి తరఫున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆందోళనలు చేస్తుంటే చంద్రబాబు, అధికార పార్టీ నేతలు చులకనగా మాట్లాడుతున్నారని తెలిపారు. డీఎస్సీలో ఎలాంటి అక్రమాలు జరగకపోతే సీబీఐ విచారణకు ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. డీఎస్సీ కన్వీనర్ను పక్కన పెట్టి ఎస్సీఆర్టీ డైరెక్టర్కు పరీక్షల నిర్వహణ ఇవ్వడంలో లోగుట్టు ఏముందన్నారు. తాము ఆందోళనలు చేస్తుంటే గొంతునొక్కాలని ప్రయత్నిస్తున్నారని, అక్రమ అరెస్టులు, కేసులు పెడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో పోలీస్కానిస్టేబుల్, గ్రూప్ 2 ఇతరత్రా పోస్టులు ఖాళీగా ఉన్నా మళ్లీ డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తాం. ప్రిపేర్ అవ్వండి అంటూ ఉచిత సలహాలుపోస్టులు ఖాళీగా ఉన్నా మళ్లీ డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తాం..ప్రిపేర్ అవ్వండి అంటూ ఉచిత సలహాలు ఇస్తున్నారని తెలిపారు. ఇదంతా డైవర్షన్ పాలిటిక్స్లో భాగమేనన్నారు. కర్నూలులో టీచర్లతో నిరసనలు చేయిస్తున్నారని, తాము అర్హులైన అభ్యర్థులకు వ్యతిరేకం కాదన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. ఎలాంటి అర్హత లేకుండా స్పోర్ట్స్, దివ్యాంగుల కోటాలో కొంత మంది ఉద్యోగాలు పొందారని.. పరీక్షల నిర్వహణలో లోపాలను తాము ప్రశ్నిస్తున్నామని స్పష్టం చేశారు. స్పోర్ట్స్ కోటాకు సంబంధించి 470 మంది జాబితా ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. రిలే నిరాహార దీక్షలు చేస్తుంటే గంజాయి బ్యాచ్, రౌడీషీటర్లు ఉన్నారంటూ అధికార పార్టీ నేతలు విమర్శించడాన్ని అనంత వెంకటరామిరెడ్డి తీవ్రంగా ఖండించారు. అలా విమర్శలు చేస్తున్న వారు పక్కన ఎవరెవరు ఉన్నారో చూసుకోవాలని చురకలంటించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లు దాటిందని, ఫీజు రీయింబర్స్మెంట్ కింద రూ.9500 బకాయిలు చెల్లించాలని కోరడం తప్పా? అని ప్రశ్నించారు. నిరుద్యోగులకు ప్రతి నెలా రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి 25 నెలలు గడిచినా ఎందుకు ఇవ్వలేదన్నారు. డీఎస్సీ నియామకాలకు సంబంధించి అక్రమాలు జరగకపోతే.. నిజంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్కు చిత్తశుద్ధి ఉంటే సీబీఐ విచారణ కోరి తన నిజాయితీని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. డీఎస్సీ అక్రమాలపై పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతున్న సమయంలో పాఠశాల విద్య సెక్రటరీ కోన శశిధర్ను, జీఏడీ స్పెషల్ సీఎస్ రావత్లను హఠాత్తుగా ఎందుకు బదిలీ చేశారని ప్రశ్నించారు. ఇదే సమయంలో గతంలో టీటీడీలో పని చేసిన శ్యామలరావును పాఠశాల విద్య సెక్రటరీగా ఎందుకు తీసుకొచ్చారు? ఇప్పుడు ఆయనతో ఎలాంటి కథలు చెప్పించబోతున్నారు? అని ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు ఎక్కడకు వెళ్లినా గంజాయి బ్యాచ్.. గంజాయి బ్యాచ్ అంటున్నారని.. నిజంగా రాష్ట్రంలో గంజాయి దొరుకుతుంటే ఈ ప్రభుత్వ వైఫల్యం కాదా? అని అన్నారు. అధికార పార్టీ నేతలు నోరుంది కదా అని ఎలాపడితే అలా మాట్లాడితే తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. ఈ రోజుతో రిలే నిరాహార దీక్షలు మాత్రమే ముగుస్తాయని, తమ ఉద్యమం కాదని స్పష్టం చేశారు. ఈ నెల 10వ తేదీన డీఎస్సీ అక్రమాలపై అనంతపురం నగరంలోని పవర్ ఆఫీస్ నుంచి పాతూరులోని మహాత్మాగాంధీ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టనున్నట్లు తెలిపారు. యువత, విద్యార్థులు, నిరుద్యోగులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## అనంతపురం స్పోక్, రేవా యూనివర్సిటీ, బెంగళూరు సంయుక్త ఆధ్వర్యంలో

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్




ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

పరిశ్రమలు ఎదుర్కొంటున్న వాస్తవ సమస్యలకు కృత్రిమ మేధ ఆధారంగా ఆచరణాత్మక పరిష్కారాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అనంతపురం స్పోక్, రేవా యూనివర్సిటీ, బెంగళూరు సంయుక్త ఆధ్వర్యంలో, కొటక్ మహీంద్రా బ్యాంక్ సహకారంతో శనివారం రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అనంతపురము కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమాన్ని అనంతపురం స్పోక్ సీఈఓ డా. ఆర్. హఫీజ్ భాష, డిస్ట్రిక్ట్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అనంతపురం శాఖ చైర్పర్సన్ శేషాంజనేయులు, మేనేజర్ రవితేజ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. హఫీజ్ భాష మాట్లాడుతూ, మీవీజులు ఎదుర్కొంటున్న వాస్తవ సమస్యలను నేరుగా స్టార్టప్లు, పరిశోధకులు, ఆవిష్కర్తలతో అనుసంధానించి, వాటికి అవసరమైన సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేయడమే కాన్క్లేవ్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా సాంకేతికతను అభివృద్ధి చేసి, దానిని వాణిజ్యపరంగా వినియోగంలోకి తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. కాన్క్లేవ్ను 'గుర్తించండి -- ఆవిష్కరించండి -- అమలు చేయండి' అనే మూడు దశల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదట మీవీజులు ఎదుర్కొంటున్న కీలక సమస్యలను గుర్తించి, అనంతరం వాటికి వినూత్న సాంకేతిక పరిష్కారాలను రూపొందించి, చివరగా పరిశ్రమల్లో వాటిని అమలు చేసే దిశగా కార్యాచరణ చేపట్టనున్నట్లు వివరించారు. రేవా యూనివర్సిటీ ప్రతినిధులు డా. టీనూ ఉబాలే, మాలతి రామకృష్ణ మాట్లాడుతూ, కళాశాలల నుంచి బయటకు వచ్చే విద్యార్థులు కేవలం ఉద్యోగాల కోసం వెతికే వారిగా కాకుండా ఉద్యోగాలను సృష్టించే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. యువతలోని వినూత్న ఆలోచనలకు కార్యరూపం కల్పించేందుకు విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలు, సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్ టీ ఐ హెచ్ హెడ్ ఇంక్యుబేషన్ డా. సల్మాన్ అష్రఫ్ మాట్లాడుతూ ఆలోచనలను స్టార్టప్లుగా మార్చేందుకు మార్గదర్శకత్వం, సాంకేతిక సహకారం, ఇంక్యుబేషన్ సదుపాయాలు ఆర్ టీ ఐ హెచ్ ద్వారా వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి. అనంతపురం శాఖ చైర్పర్సన్ శేషాంజనేయులు మాట్లాడుతూ మీవీజులు, స్టార్టప్లు, ఆవిష్కర్తలను ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు, గ్రాంట్లు, ప్రోత్సాహకాలను అందిస్తున్నాయని తెలిపారు. అర్హత కలిగిన పారిశ్రామికవేత్తలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ వ్యాపారాలను విస్తరించుకోవాలని తెలిపారు. మేనేజర్ రవితేజ మౌలిక సదుపాయాలు కు సంబంధించి ఎటువంటి సహకారం కావాలన్న ముందుకు రావాలని రాష్ట్ర ప్రభుత్వం తరుపున అన్ని అనుమతులు త్వరితగతిన మంజూరు అయ్యేలా చూస్తామని తెలిపారు. ఆర్థిక సహకారం కొటక్ మహీంద్రా బ్యాంక్ బెంగళూరు మేనేజర్ మిథున్ రూప్, అనంతపురం మేనేజర్ ఆది నారాయణ మాట్లాడుతూ, స్టార్టప్ల అవసరాలకు అనుగుణంగా వివిధ రుణ సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పారిశ్రామికవేత్తలు ఈ ఆర్థిక వనరులను సద్వినియోగం చేసుకుని వ్యాపార విస్తరణ, సాంకేతిక అభివృద్ధి, ఉత్పత్తి సామర్థ్య పెంపునకు వినియోగించుకోవాలని సూచించారు. పరిశ్రమల ఉత్పాదకతకు కొత్త సాంకేతికతను పరిశ్రమల్లో సమర్థవంతంగా వినియోగించడం ద్వారా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడంతో పాటు వనరుల వినియోగాన్ని మెరుగుపరచవచ్చని రేవా యూనివర్సిటీ ప్రతినిధులు తెలిపారు. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం, నాణ్యతను మెరుగుపరచడం, ఉత్పాదకతను పెంచడం, నిర్ణయ ప్రక్రియలను వేగవంతం చేయడంలో ాా× కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. టెక్నాలజీ ట్రాన్స్ఫర్ నుంచి కమర్షియలైజేషన్ వరకు ఈ కాన్క్లేవ్ ద్వారా జిల్లాలోని మీవీజులు, స్టార్టప్లు, పరిశోధకులు, ఆవిష్కర్తలకు టెక్నాలజీ ట్రాన్స్ఫర్, ఇంక్యుబేషన్, కమర్షియలైజేషన్, నిపుణుల మార్గదర్శకత్వం, స్టార్టప్--ఇండస్ట్రీ భాగస్వామ్యాలు వంటి అవకాశాలు అందుబాటులోకి వస్తాయని సీఈఓ డా. హఫీజ్ భాష తెలిపారు. మీవీజులు తమ సమస్యలను గుర్తించి, వాటికి సరైన సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేసి, వాటిని వాణిజ్యపరంగా అమలు చేసే దిశగా ఈ కాన్క్లేవ్ ఒక సమర్థవంతమైన వేదికగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు. జిల్లాలో పరిశ్రమలు, స్టార్టప్లు, విద్యాసంస్థలు, పరిశోధకులు, ఆర్థిక సంస్థల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సుమారు 100 వరకు ఎంఎవ ప్రతినిధులు పాల్గొన్నారు.

# క్విట్ ఇండియా స్ఫూర్తితో జైల్ భరో

### -విజయవంతానికి నాయకుల పిలుపు -కరపత్రాల విడుదల



ప్రజాభూమి, హిందూపురం టౌన్

క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియూ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం ఈ నెల 10వ తేదీన నిర్వహించనున్న జైల్ భరో కార్యక్రమం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు వి.ఆర్. రాము మాట్లాడుతూ, బ్రిటిష్ పాలకులను భారతదేశాన్ని వదిలి పొమ్మని చెప్పిన రోజు ఆగస్టు 10వ తేదీ అని, దేశంలో కార్మికులు, రైతులు, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నియోజకవర్గం, జిల్లా కేంద్రాల్లో జైల్ భరో నిర్వహించాలని సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాలు నిర్ణయించాయని తెలిపారు. రాష్ట్రంలో సమస్యల పరిష్కారానికై చేపట్టిన నిరసనకు కార్మికులు, రైతులు, ప్రజలు పాల్గొనాలని విజయవంతం చేయాలని కోరారు. కార్మికులకు కనీస వేతనం అందని ద్రాక్షలా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులు సృష్టిస్తున్న సంపదలో కార్మికులకు తగిన వాటా దక్కాలన్నారు. భార్యా,భర్త, ఇద్దరు పిల్లలు కలిగిన కార్మిక కుటుంబానికి పెరిగిన ధరలకు అనుగుణంగా నెలకు రూ.26వేలు కనీస వేతనం ఇవ్వాలని, కార్మిక హక్కులను హరించి వేస్తున్న లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా గుజరాత్ హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులందరిని పర్మిట్ చేయాలని కోరారు. వ్యవసాయ ఖర్చులకు, ధరల కమిషన్ నిర్ణయించిన విధంగా ఆరుగాలం కష్టపడి పండిస్తున్న రైతు పంటలకు కుటుంబ శ్రమతో కూడిన సమగ్ర వ్యవసాయ ఖర్చుకు మరో 50% శాతాన్ని అదనంగా కలిపి పంటల మద్దతు ధరలు నిర్ణయించాలన్నారు. శ్రామికులందరి జీవనాలపై ప్రతికూల విధానాలపై ఐక్యంగా గళమెత్తాలన్నారు. బిజెపి, మోడీ పాలనలో నిరుద్యోగం మునుపు ఎన్నడూ లేనంతగా పెరిగిందని, నిత్యావసరాలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంపు, ట్రేడ్ యూనియన్ హక్కులపై దాడి, విద్యుత్ తో సహా ఆర్టీసీ, మున్సిపల్ సేవలు ప్రైవేటీకరణ, ప్రభుత్వం సంస్థలను కార్పొరేట్లకు కట్టుబెట్టడం ప్రజాస్వామ్య హక్కులపై దాడి జరుగుతుందన్నారు. వీటికి తోడు ప్రజలను కులాలు మతాలు వారీగా విడుగొడుతున్నారని,శ వీటన్నిటిని ఎదిరించి నిలబడి ప్రజలను ఐక్యంగా నిలబెట్టి కార్మికులు, రైతులు, ప్రజాస్వామ్య శక్తులు, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జీవనోపాధాలను రక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా కమిటీ సభ్యులు శ్రీరాములు, యూనియన్ నాయకులు మురళి, అశ్వత్థ, నాగార్జున, ప్రసాద్, వెంకటేష్, రామాంజి, నారాయణ, మూర్తి, గంగాధర, విజి ఎలెమలే, రాము ,పన్నీరు, కృష్ణమూర్తి, షేక్ మహమ్మద్, అరుణ్ కుమార్, వెంకటేష్ దొరై, గోవిందరాజులు, గోపి, రాజేష్, హనీఫ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏ.పీ.లో రైతులు క్రాప్ హాలిడే ప్రకటించే రోజులు దగ్గరపడ్డాయి

### -మాజీ ప్రభుత్వ సలహాదారు నాగార్జున రెడ్డి అన్నారు

ప్రజాభూమి పోరుమామిళ్ల :
ఏపీలో చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత గత రెండు సంవత్సరాలలో రైతుల పరిస్థితి చాలా దారుణంగా మారింది అని మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జునరెడ్డి కడప జిల్లా పోరుమామిళ్ల ఆయన స్వగృహంలో మాట్లాడుతూ రైతే రాజు. రైతే దేశానికి వెన్నెముక. అని అనేవారు నేడు రైతు క్రాప్ హాలిడే ప్రకటించే రోజులు దగ్గరపడ్డాయి. 2024 ఎన్నికలకు ముందు రైతులకు అన్నదాత సుఖీభవ. పథకం ద్వారా ప్రతి రైతుకు 20,000. వేలు. కేంద్ర ప్రభుత్వ నిధులతో సంబంధం లేకుండా నేరుగా రైతుల అకౌంట్లలో వేస్తాం అని చెప్పడం జరిగింది. కానీ అధికారం వచ్చిన మొదటి సంవత్సరం రైతులకు ఎగనామం పెట్టడం జరిగింది రెండవ సంవత్సరం 14000 మాత్రవే అది కూడా మూడు దపాలుగా వేయడం జరిగింది. 7 లక్షల మంది రైతులకు ఎగనామం పెట్టడం జరిగింది. భర్త చనిపోతే భార్య పేరుతో ఉ న్నను. 22 .ఏ లో ఉన్నాను వారికి వెయ్యలేదు. కొత్తగా ఏ ఒక్క రైతుకు ఆన్ లైన్ లో ఎక్కినను. వారికి అవకాశం లేదు. ఇన్ పుట్ సబ్సిడీ. ఉచిత భీమా గాలికి వదిలిన బాబు సర్కార్. ఎరువుల కొరత గతంలో ఎన్నడూ లేని విధంగా యూరియా. డి. ఏ. పి . ఫాస్పేట్.



అగ్రికల్చర్ అధికారులు వ్రాసి ఇస్తే గాని రైతులకు షాపు వారు ఇచ్చే ప్రసక్తే లేదు. ఆన్ లైను. లో లేకపోయినా 22 .ఏ .లో ఉన్నాను ఇవ్వడం లేదు వారి పరిస్థితి దారుణంగా ఉన్నది. గత వైయస్ జగన్ ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు .సలహాలు. సూచనలు. ఎరువులు మందులు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకపోతే రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు ప్రభుత్వమే చేయించేది. ఇన్ ఫుట్ సబ్సిడీ. పంటల ఉచిత భీమా సౌకర్యం రాష్ట్ర ప్రభుత్వం భరాయించేది. నేడు ఆ పరిస్థితి లేదు. గత రెండు సంవత్సరాలుగా రైతులు పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు అప్పుల పాలు కావడం ఆత్మహత్యలు చేసుకోవడం జరుగుతున్నది. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అనేవారు చంద్రబాబు. కరువు .కమల పిల్లలని ఆయన ఎప్పుడు అధికారంలోకి వచ్చినా కరువు వచ్చేదని అసెంబ్లీలో అనే వారిని. గతంలో మూడుసార్లు ముఖ్యమంత్రిగా. ఇప్పుడు నాలుగవసారి ముఖ్యమంత్రిగా పనిచేస్తున్నాను అతివృష్టి అనావృష్టితో రైతులు నష్టపోతున్నారని . అందుకే మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాలని. రావాలని. ప్రతి రైతు కోరుకుంటున్నారని. నాగార్జున రెడ్డి అన్నారు.

## పోరుమామిళ్ల మండలంలో సిపిఐ పాదయాత్ర. సమస్యల పరిష్కారానికి డిమాండ్

ప్రజాభూమి పోరుమామిళ్ళ :
కడప జిల్లా పోరుమామిళ్ల మండలంలోని చల్లగిరిగెల, కృష్ణంపల్లె, సిద్దవరం తదితర గ్రామాల్లో సిపిఐ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో నెలకొన్న మౌలిక వసతులలేమి, ప్రజా సమస్యలను నాయకులు పరిశీలించారు. ఈసందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి రవికుమార్ మాట్లాడుతూ పోరుమామిళ్ల మండలం చల్లగిరిగెల పంచాయతీ లోని 840 ఎకరాల జెడ్‌హెచ్‌డీసీ భూములను ఆయా గ్రామాల దళి తులకు మాత్రమే కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. 1976 సంవత్సరంలో ఇక్కడి దళితులకు ఈభూములకు లీజు పట్టాలు ఇచ్చారని, వారిని రెగ్యులరైజ్ చేసి పూర్తిస్థాయిలో పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. చల్లగిరిగెల, కృష్ణంపల్లి, సిద్దవరం, అగ్రహా రం గ్రామాల్లో డ్రైనేజీ, సీసీ రోడ్ల కొరత ఉ ందన్నారు. కొన్ని గ్రామాల్లో మాత్రమే సీసీరోడ్లు వేశారు. డ్రైనేజీ కాలువలు లేకపో వడంతో వర్షపు నీరు రోడ్లపైనే నిలిచిపోయి, దుర్వాసన వస్తోంద న్నారు. తాగు, సాగునీటి ఇబ్బందులు ఎస్సీకార్పొరేషన్ ద్వారా బోర్ వేసినా కరెంటు కనెక్షన్ ఇవ్వలేదు. తెలుగు గంగకాలువ పక్కనేఉన్న ప్పటికీ చుక్క నీరు రాని పరిస్థితి నెలకొంది. కృష్ణంపల్లె కుంటలో నీరు లేకపోవడంతో పశువులు, తాగునీటి బోర్లు ఎండిపోయి ప్రజలుతీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షపునీరునిలిచిపోవడం, దోమల బెడద ఎక్కువ కావడం తోప్రజలు అంటువ్యాధుల బారిన పడుతున్నారని, సరైన వైద్యం అందక ఆసుపత్రుల చుట్టూ



తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లోని స్మశాన స్థలాలలో చేతి పంపులు ఏర్పాటు చేసి, ప్రహరీ గోడల నిర్మాణానికి నిధులు కేటాయించాలి. పోరుమామిళ్ల చెరువుతో పాటు తెలుగు గంగా కాలువకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలన్నారు. ప్రజలు వలసలు పోకుండా అధికారులు వెంటనే స్పందించి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. అధికారులు తక్షణమే స్పందించి ఈ సమస్యలను పరి ష్కరించాలని, లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలోఈ పాదయాత్రలో సిపిఐ మండలసహాయ కార్యదర్శి కేశవ, డిహెచ్‌పిఎస్ ఏరియా అధ్యక్షులు ప్రసాద్, ఎఐటియుసి ఏరియా అధ్యక్షు డు మహమ్మద్ సఫా, శ్రీనివాసులు, రామసుబ్బయ్య, విశ్వాసమ్మ, షాహిదా, వెంకటసుబ్బయ్య, చంద్ర,జ్యోతి, ఆదెమ్మ, విష్ణు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానంలో ప్రతి శనివారం ఉచిత అన్నప్రసాద వితరణ

### - దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు కార్యక్రమం నిర్వహణ

ప్రజాభూమి, వేంపల్లె
స్థానిక పట్టణంలోని పాపాఘ్ని నది తీరాన ఎద్దుల కొండపై వెలసిన శ్రీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానంలో ప్రతి శనివారం భక్తులకు ఉచిత అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం దేవస్థానం చైర్మన్ పి.వి. రమణ ఆధ్వర్యంలో భక్తులకు అన్న



ప్రసాదాన్ని పంపిణీ చేశారు. దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు దాతల సహకారంతో ప్రతి శనివారం ఉచిత అన్న ప్రసాద వితరణ నిర్వహించాలని దేవస్థానం పాలకమండలి నిర్ణయించింది. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. అన్న ప్రసాద వితరణకు సహకరించే దాతల పేర్లను దేవస్థానం బోర్డుపై ప్రదర్శించడంతో పాటు దాతలకు స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు. వారి గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, దేవస్థానం సంప్రదాయం ప్రకారం సన్మానించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు, దాతలు ముందుకు వచ్చి ఉచిత అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి సహకరించి శ్రీ వృషభాచలేశ్వర స్వామివారి కృపకు పాత్రులు కావాలని దేవస్థానం అధికారులు, పాలకమండలి సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణ అధికారి కె. సుభాష్, ఆలయ అర్చకులు హరి ప్రవీణ్, ఆలయ పాలకమండలి సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దేవాలయం మాన్యం భూములు అప్పగింత విశ్వ హిందువు పరిషత్ విజయం

ప్రజాభూమి పోరుమామిళ్ల :
బద్వేల్ తాలూకా రంగసముద్రం పంచాయతీ మద్దిమాను గురప్ప స్వామి మాన్య భూములను కొందరు జేజిక్కించుకోవడం జరిగినది ఈమాన్యం భూముల మీద విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు.. పోరుమామిళ్ల మండల్ అధ్యక్షుడు ఫణి రావు



ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి నాగేంద్రబాబు. పోలీసు అధికారులతో ఈ విషయం చర్చించడం జరిగినది. మాకు కాస్త టైం ఇవ్వండి పూర్తి వివరాలు తీసుకొని మీకు అప్పజెప్తామన్నారు ఈ విషయం మీద పోలీసు అధికారులు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేసి రెవెన్యూ అధికారులతో దేవాదాయ శాఖ అధికారులతో చర్చించి పూర్తి వివరాలు సేకరించి గురప్ప స్వామి ఆలయ భూములను గురుప్ప స్వామికి అప్పగించడం జరిగినది. ఈ విషయం మీద పోలీస్ అధికారులకు రెవిన్యూ అధికారులకు పత్రిక విలేకరులకు దేవాదాయ శాఖ అధికారులకు విశ్వ హిందు పరిషత్ పేరుపేరునా అందరికీ ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఎక్కడ కూడా దేవాలయం సంబంధించిన మాన్యము భూములను ఆక్రమించినచో విశ్వహిందూ పరిషత్ ముందుండి ఆ భూములను దేవాలయాలకు అప్పగించడానికి ఎంతటి ఎంతటి వారినైనా చట్టం దృష్టికి తీసుకొని పోవడానికి ముందు ఉంటాము

## వైయస్ వివేకాకు కుమార్తె సునీత ఘన నివాళి

### -ఘనంగా వైఎస్ వివేకానంద రెడ్డి 75వ జయంతి వేడుకలు

ప్రజాభూమి,పులివెందుల
మాజీ మంత్రి దివంగత వైయస్ వివేకానందరెడ్డి 75వ జయంతి సందర్భంగా పులివెందులలోని డిగ్రీ కాలేజీ రోడ్డు సమీపంలో ఉన్న సమాధుల తోటలో శనివారం వివేకా సమాధికి కుమార్తె సునీత, అల్లుడు రాజశేఖర్రెడ్డి, బామ్మర్ది శివ ప్రకాష్ రెడ్డిలు



పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు వైఎస్ వివేక ఇంటి సమీపంలోని పార్కులోని వైఎస్ వివేకా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్ వివేకా 75వజయంతి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేకును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ వైయస్ వివేకానంద రెడ్డి లేని లోటు ప్రజలకు అర్థమవుతుందన్నారు. వివేక హత్య జరిగి ఏడున్నరేళ్లు పూర్తి అయిన ఇప్పటికీ న్యాయం జరగలేదు అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.గత ఆరు నెలల్లో వచ్చిన కొన్ని తీర్పులు సంతృప్తికరంగా లేవు అని ఆమె అన్నారు. కిరణ్ యాదవ్ ఒక మాట ఆయన తల్లి ఒక మాట చెబుతున్నారు అన్నారు. పొంతన లేని సమాధానాలు చెబుతూ కందరగోళాన్ని సృష్టిస్తున్నారు అని ఆమె అన్నారు.వివేక హత్య కేసు దర్యాప్తులో కొన్ని అవకతవకలు జరిగాయిసునీత అన్నారు.ఏదో ఒక రోజు న్యాయం జరుగుతుందన్న నమ్మకం నాకు ఉందని ఆమె అన్నారు.న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తా అన్నారు.

## కటికరెడ్డి రామచంద్రారెడ్డి స్మారకార్థం దివ్యాంగులకు అన్నదానం

### ఆదర్శ రైతు స్మరణ - దివ్యాంగులకు సేవ, రైతుకు ఆర్థిక సహాయం

ప్రజాభూమి, పులివెందుల
సింహాద్రిపురం మండలం కసునూరుకు చెందిన ఆదర్శ రైతు స్వర్గీయ కటికరెడ్డి రామచంద్రారెడ్డి 6వ వర్ధంతిని పురస్కరించుకుని కటికరెడ్డి బ్రదర్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం సేవా కార్యక్రమాలు నిర్వహించారు.




పులివెందుల ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో జరిగిన కార్యక్రమంలో కుటుంబ సభ్యులు రామాంజులరెడ్డి, లక్ష్మీదేవమ్మ రెండు నిమిషాల మౌనం పాటించారు. ఈ సందర్భంగా ప్రకృతి రైతు, జానపద కళాకారుడు రేలారే రేలా నాగరాజుకు రూ.10,000 ఆర్థిక సహాయ చెక్కు అందజేశారు. దివ్యాంగులు కటికరెడ్డి లక్ష్మీదేవమ్మ, రామగిరి జనార్దన్ రెడ్డిలను దుశ్శాలువాలతో సత్కరించి అన్నదానం నిర్వహించారు. ప్రముఖ స్వచ్ఛంద సేవకులు నక్కలపల్లె కొండారెడ్డి మాట్లాడుతూ, కటికరెడ్డి కుటుంబ సేవాభావం అందరికీ ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు నెట్ వర్క్ అధ్యక్షులు డా.ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో భోజన నాణ్యతపై వైద్య సిబ్బంది తనిఖీలు



ప్రజాభూమి, సిద్ధవటం: మండల కేంద్రమైన సిద్ధవటంలోని బీసీ, ఎస్సీ ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థినీ, విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతను వైద్య సిబ్బంది శనివారం తనిఖీ చేశారు. పి.కొత్తపల్లి వైద్యాధికారి డాక్టర్ మురళీమోహన్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనరసమ్మ మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని, వంట గదులను పరిశుభ్రంగా ఉంచాలని హాస్టల్ సిబ్బందికి సూచించినట్లు తెలిపారు. భోజనం చేసే ముందు విద్యార్థులు చేతులను శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. కీటక జనిత వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రక్తహీనత నివారణకు ఆకుకూరలు, గుడ్లు వంటి పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. రాత్రి వేళల్లో దోమల కాటుకు గురికాకుండా పూర్తిగా శరీరాన్ని కప్పే దుస్తులు ధరించాలని, వసతి గృహాల పరిసరాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్లు శారద, శంకరయ్య, హెల్త్ సూపర్‌వైజర్లు మౌలాలి, శారదాదేవి, ఆశా వర్కర్ ఓబులమ్మ, విద్యార్థినీ, విద్యార్థులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని సోమవారం భారీ ర్యాలీ

### నారా లోకేష్ తక్షణమే రాజీనామా చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలి

ప్రజాభూమి,పులివెందుల
డీఎస్సీలో జరిగిన అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలని, నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించనున్నారు. మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం 9 గంటలకు పులివెందులలోని పాత ఎమ్మెల్యే కార్యాలయం



నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు నిరసన ర్యాలీ కొనసాగుతుందన్నారు. గత కొద్ది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా వైకాపా ఆధ్వర్యంలో డీఎస్సీ లీకేజీ, అవకతవకలపై సీబీఐ విచారణ, బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా,విద్యార్థులకు పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల,ప్రతి నిరుద్యోగికి నెలకు రూ. 3000 నిరుద్యోగ భృతి తక్షణ చెల్లింపు లాంటి డిమాండ్లతో పోరాటం చేస్తున్నామని ఆయన గుర్తు చేశారు..ఈ నిరసన ర్యాలీకి నిరుద్యోగ యువత, విద్యార్థులు, మేధావులు, స్వచ్ఛంద సంస్థల వారు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి సంఘీభావం తెలపాలని వైయస్ అవినాష్ రెడ్డి కోరారు.

## కలసపాడు మండలంలో కంపెనీలు ఏర్పాటు చేయండి

### -: లోకేష్ కు స్వామిరంగారెడ్డి విజ్ఞప్తి,

ప్రజాభూమి పోరుమామిళ్ల :
కరువు కటకాలతో ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న కడప జిల్లా కలసపాడు మండలంలో యువతకు ఉపాధి కలిపించేందుకు కంపెనీలు ఏర్పాటు చేయాలనీ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు విన్నాపిస్తున్నట్లు టీడీపీ శాశ్వత సభ్యులు కొత్తపల్లి స్వామి రంగారెడ్డి విన్నపించారు. టీడీపీ నాయకులు స్వామిరంగారెడ్డి మీడియా తో మాట్లాడుతూ కరువు కటకాలకు చిరునామగా నిలుస్తున్న కలసపాడు మండలంలో వేలాది మంది యువత ఉపాధి లేకపోవడం



తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఉపాధి దొరక్క సూదురా ప్రాంతాలకు వెళ్లి చాలీ చాలని జీతాళతాతో, కూలీ పనులు చేస్తూ బ్రతుకును వెళ్ళదీస్తున్నారని ఆయన ఆవేదన చెందారు. రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ ద్రుష్టి సారించి కలసపాడు మండలంలో ఉపాధిని అందించే కంపెనీలు స్థాపించి నిరుద్యోగులకు అండగా నిలువ్వాలని ఆయన వేడుకొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మంత్రి నారా లోకేష్ చేస్తున్న అభివృద్ధిని ఆయన కొనియాడారు. కలసపాడు మండలంలో యువతకు ఉపాధి కల్పించె మంచి మనసున్న ప్రభుత్వానికి ప్రజలు ఎప్పటికి మర్చిపోరని, పోర్వ వైభవం తీసుకొచ్చే బాధ్యత కార్యకర్తలం తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. అలాగే మండలంలోని కలసపాడు, శంఖవరంలలో కోల్డ్ స్టోరేజ్ గోడౌన్స్ ప్రభుత్వం ఏర్పాటు చేసి రైతులకు చేయితనివ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం రూరల్ ఉపాధ్యక్షుడిగా పెసల నరసింహులు

ప్రజాభూమి పోరుమామిళ్ల :
పోరుమామిళ్లకు చెందిన పెసల నరసింహులు కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం రూరల్ ఉపాధ్యక్షుడుగా వరసగా పదవసారి ఎన్నికైనారు. వీరు గతంలో పోరుమామిళ్ల ఆర్యవైశ్య సంఘం కార్యదర్శిగా మరియు అధ్యక్షులుగా పనిచేస్తున్నారు గ్రామపంచాయతీ వార్డు మెంబర్ గా ఎన్నికైనారు ప్రస్తుతము



శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానము చైర్మన్గా ఉన్నారు. వీరు ఎన్నికైనందుకు ఆర్యవైశ్యులు హర్షం వెలుబుచ్చినారు. వీరు ఉపాధ్యక్షులుగా ఎన్నిక చేసిన సంఘ పెద్దలకు కృతజ్ఞత తెలిపినారు 9వ తేదీ బద్వేలు లో జరగనున్న ప్రమాణ స్వీకార సభలో ప్రమాణస్వీకారము చేయనున్నారు.

## లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో విశేష పూజలు

ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని కడప--చెన్నై జాతీయ రహదారి పక్కన జేఎంజే కళాశాల సమీపంలో వెలసిన శ్రీ లక్ష్మీదేవి, చెంచు లక్ష్మి సమేత లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం స్వామివారి, అమ్మవార్ల విగ్రహాలకు విశేష పూజలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు



నరసింహస్వామి ఆధ్వర్యంలో గణపతి పూజ, కుంకుమార్చన, అభిషేకం తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారి దర్శనం కోసం కడప, ఒంటిమిట్ట, భాకరాపేట తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ప్రజాభూమి, సిద్ధవటం: మాదక ద్రవ్యాలు, మద్యపానానికి ప్రజలు దూరంగా ఉండాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ రాజశేఖర్ సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎక్సైజ్ శాఖ పరిధిలోని సిద్ధవటం, అట్లూరు, ఒంటిమిట్ట మండలాల గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి నెల రెండో, నాలుగో శనివారాల్లో పీఏఆర్ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. శనివారం సిద్ధవటంలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ..




మద్యపానం, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే స్వల్పకాలిక, దీర్ఘకాలిక మానసిక, శారీరక ఆరోగ్య సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. యువత మాదక ద్రవ్యాలకు ఆకర్షితులు కాకుండా వాటి దుష్ప్రభావాలపై చైతన్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎవరైనా మాదక ద్రవ్యాలను విక్రయిస్తున్నట్లు తెలిసినట్లయితే ఎక్సైజ్ శాఖకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తీసుకొచ్చి అక్రమంగా విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నారాయణ, ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటోలు పట్టుకొని ఫైన్లు వేస్తున్నారు - సారు మాకు న్యాయం చేయండి

### టీడీపీలో చేరితేనే ఆటోలు స్టాండ్ లో పెట్టుకోవాలని అంటున్నారని ఆరోపణ

ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల వసుంధరమ్మ ఆసుపత్రి వద్ద ఆటో స్టాండ్ లో ఆటోలు పెట్టనివ్వకుండా వేధిస్తున్నారని ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం తొండూరు మండల వైకాపా ఇన్చార్జ్ వైయస్ మదనమోహన్ రెడ్డికి వారు విన్నవించారు. ఈ



సందర్భంగా ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ, స్టాండ్ లో ఆటోలు పెట్టుకుని ప్యాసింజర్లను ఎక్కించుకుంటుంటే పోలీసులతో పట్టించి అనవసరంగా ఫైన్లు వేయిస్తున్నారని ఆరోపించారు. టీడీపీ పార్టీలో చేరితేనే ఇక్కడ ఆటోలు పెట్టుకోవచ్చు, లేకుంటే వీలులేదని కొందరు అంటున్నారని వారు వైయస్ మదనమోహన్ రెడ్డి దృష్టికి తెచ్చారు. వారి సమస్య విన్న వైయస్ మదనమోహన్ రెడ్డి పోలీసులకు అర్జీ ఇవ్వాలని, తమ పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు.

## సర్ ప్రక్రియలో బట్టబయలైన వైకాపా నిజాలు

### టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరు వెంకటరామిరెడ్డి

ప్రజాభూమి,పులివెందుల
సర్ ప్రక్రియలో వైఎస్ కుటుంబం నిజాలు బయటపడ్డాయని పులివెందుల టీడీపీ మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరి వెంకటరామిరెడ్డి అన్నారు. శనివారం బ్రాహ్మణపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ, పులివెందుల నియోజకవర్గంలో 2.30 లక్షల ఓట్లలో సర్ ప్రక్రియలో 30 వేల ఓట్లు తొలగిపోయాయని తెలిపారు.



2024 ఎన్నికల్లో జగన్ 61 వేల ఓట్ల మెజార్టీతో గెలిచారని, అందులో డబుల్ ఎంట్రీలు, చనిపోయిన వారి ఓట్లు తీసేస్తే మెజార్టీ మరింత తగ్గుతుందని ఆయన అన్నారు. 2025లో డీఎస్సీ జరిగినప్పుడు మౌనంగా ఉన్న వైకాపా నేతలు ఇప్పుడు ఏడవడం సరికాదని విమర్శించారు. మంత్రి నారా లోకేష్ పారదర్శకం గా డీఎస్సీ ఫలితాలు ఇచ్చారని,వైకాపా రిలే నిరాహార దీక్షలు, ర్యాలీలు చేయడం భావ్యం కాదన్నారు. సర్ ప్రక్రియపై తనకు కూడా అనుమానం ఉండేదని, కానీ ఫలితాలు చూసిన తర్వాత నిజాలు బట్టబయలయ్యాయని చెప్పారు. భారత ప్రభుత్వానికి, ఎన్నికల కమిషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

ఆదివారం 09 ఆగస్టు 2026


## రాచేటి ముని కృష్ణయ్య పార్థివదేహానికి నివాళు లర్పించిన పేరం నాగరాజు నాయుడు.

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.



ఏర్పేడు మండలం ఆమశీదూరు బీసీ కాలనీ కి చెందిన టీడీపీ యూనిట్ ఇంచార్జి రాచేటి సుబ్రమణ్యం తండ్రి రాచేటి మునికృష్ణయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన సీనియర్ నాయకులు పేరం ధనంజయులు నాయుడు, మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు, బత్తల గిరి నాయుడు,గుణా యాదవ్, బి మునిరాజ యాదవ్, క్లస్టర్ క్రిష్ణప్ప మొదలియార్, యూనిట్స్ కేశినేని సుబ్రమణ్యం, సీతాపతి ఆచారి, మునీశ్వర్, దేవేంద్ర నాయుడు, చలపతి నాయుడు,వై మనోహర్ నాయుడు,ఈ మనోహర్ నాయుడు, భారీ సంఖ్యలో కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆడబిడ్డలకు అండగా జనసేన.. విద్యార్థినుల సమస్యకు తక్షణ పరిష్కారం - చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి.

శ్రీకాళహస్తి పట్టణంలోని కాసా గార్డెన్ సమీపంలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బాలికల గిరిజన పాఠశాల పక్కన నూతనంగా నిర్మించిన జాతీయ రహదారి ఎత్తు పెరగడంతో పాఠశాలలో హైవేకు ఆనుకుని ఉన్న మరుగుదొడ్లు ఎలాంటి మరుగు లేకుండా హైవేపై వెళ్లే వారికి కనిపించే పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్యను పాఠశాల ప్రిన్సిపాల్ పి. మాధవీలత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ మరియు జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కొట్టే సాయి ప్రసాద్ దృష్టికి తీసుకువచ్చారు. విషయం తెలుసుకున్న చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్తక్షణమే స్పందించి, విద్యార్థినుల గోప్యత మరియు సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని సొంత నిధులతో పాఠశాలకు గ్రీన్ మ్యాట్ ను అందించారు. అనంతరం జనసైనికుల సహకారంతో పాఠశాల చుట్టూ గ్రీన్ మ్యాట్‌ను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా చైర్మన్ కొట్టే సాయిప్రసాద్ మాట్లాడుతూ, ఆడబిడ్డలకు అండగా నిలబడే పార్టీ జనసేన పార్టీ. విద్యార్థినులకు, మహిళలకు సంబంధించిన ఏ సమస్య అయినా మా దృష్టికి తీసుకువస్తే, దాని పరిష్కారం కోసంమా వంతు కృషి చేస్తాం. అని తెలిపారు.



## శాస్త్రోక్తంగా ధర్మ రక్షణ యజ్ఞం

ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం



రామచంద్రాపురం మండలంలోని రాయల చెరువు కట్ట సమీపంలో వెలసియున్న శ్రీ శక్తి పీఠంలో శనివారం శాస్త్రోక్తంగా ధర్మ రక్షణ యజ్ఞం ప్రారంభమైంది కుర్తాళం పీఠాధిపతి సిద్దేశ్వరానంద భారతి మహాస్వామినీ ఆధ్వర్యంలో శ్రీ శక్తి పీఠాధీశ్వరి శ్రీ రమ్యానంద భారతి మహాస్వామిని ధర్మ పరిరక్షణ యజ్ఞాన్నిఅత్యంత వైభవపేతంగా నూట ఎనిమిది రకాల సుకంద ద్రవ్యాలతో యజ్ఞ హోమం నిర్వహించారు వేద పండితులు వేద మంత్రోచ్చారణల నడుమ అత్యంత భక్తిశ్రద్ధలతో చేపట్టారు ఈ యజ్ఞ హోమంలో స్వయంగా భక్తులు పాల్గొనే అవకాశాన్ని కల్పించారు ఈ కార్యక్రమంలో శ్రీ శక్తి పీఠం కార్యనిర్వాహక కార్యదర్శి చంద్రశేఖర్, పరిపాలన అధికారి శ్రీకాంత్, కార్యనిర్వహణ అధికారి ప్రసాద్, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు

## కొనుగోలు ముసుగులో కొంతమంది భూకబ్జాదారుల చేతిలో బలైపోయిన పేదవారు. వీరి కబంధ హస్తాల నుంచి భూమిని విడిపించండి సిపిఐ డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి.




స్థానిక ఇతరుల పట్టాలను రద్దుచేసి స్థానిక నిరుపదులకు ప్రభుత్వ భూములు పంచాలి. సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాథ రెడ్డి డిమాండ్. శ్రీకాళహస్తి రూరల్ మండలం లోని రెడ్డిపల్లి ఓబులాయపల్లి ఎర్రమరెడ్డిపల్లి గంగలపూడి రెవెన్యూలలో స్థానికేతరులు తిరుపతి వెంకటగిరి ప్రాంతాలలో ఉన్నటువంటి రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు అతి తక్కువ ధరలకే ఎస్సీ ఎస్టీ బీసీల నుండి గత కాంగ్రెస్ ప్రభుత్వం మూడో విడత నాలుగో విడత ఇచ్చిన ప్రభుత్వ భూములను 22 ఏ క్రిందకు రాబడిన భూములను యదేచ్చగా కొనుగోలు చేయడం దారుణం అన్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఓసి లో ఉన్నటువంటి పేదలకు సెంటు భూమి కూడా పంచకపోవడం దారుణమన్నారు ఇప్పటికైనా స్థానిక జిల్లా కలెక్టర్ స్పందించి ఈ ప్రాంతంలో స్థానికేతల పట్టాలను రద్దుచేసి స్థానికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మురళి నియోజకవర్గం కార్యదర్శి జనామాల గురవయ్య మండల కార్యదర్శి మించల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీలో దగా జరిగిందని ఆరోపిస్తూ వైఎస్సార్‌సీపీ రిలే నిరాహార దీక్ష

### విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి: వైఎస్సార్‌సీపీ

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి




మెగా డీఎస్సీ నియామక ప్రక్రియలో నిరుద్యోగ అభ్యర్థులకు అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తిరుపతిలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. వైఎస్సార్‌సీపీ నాయకురాలు భూమన అభినయ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దీక్షకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, డీఎస్సీ అభ్యర్థులు, యువత సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు మాట్లాడుతూ, మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగ యువతకు ఆశలు కల్పించి, నియామక ప్రక్రియలో వారికి అన్యాయం చేసే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. డీఎస్సీ అభ్యర్థుల సమస్యలను వెంటనే పరిష్కరించి, నియామక ప్రక్రియలో పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు. మెగా డీఎస్సీలో జరిగిన పరిణామాలకు బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు న్యాయం జరిగే వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు మల్లం రవిచంద్రారెడ్డి, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గీతా యాదవ్, యూత్ ప్రెసిడెంట్ దినేష్ రాయల్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ గోలి విజయలక్ష్మి, నరసింహారెడ్డి, అనిల్ తదితర వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, విద్యార్థులు, డీఎస్సీ అభ్యర్థులు పాల్గొన్నారు.

## రోడ్డుపై పారుతున్న మురికి .. నాలుగు గ్రామాల ప్రజలకు ఇబ్బంది

- పట్టించుకోని గృహ యజమాని.. రంగంలోకి దిగిన పంచాయతీ అధికారగణం
- పారిశుధ్య కార్మికులతో మురికి పారుదల కట్టడి చర్యలు

ప్రజా భూమి ప్రతినిధి వరదయ్యపాలెం.

గ్రామాల్లో పారిశుధ్యం ప్రజల ఆరోగ్యానికి ఎంతో కీలకం. అయితే చిన్న నిర్లక్ష్యం పెద్ద సమస్యగా మారితే దాని ప్రభావం ఒక్క కుటుంబానికే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలపై పడుతుంది. గోవర్ధనపురంలో అవంతి రోడ్డుపై మురికి నీరు పారుతూ, దుర్వాసన వెదజల్లుతూ, నాలుగు గ్రామాల ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న పరిస్థితి ఇందుకు నిదర్శనంగా మారింది. ఒక గృహం నుంచి బయటకు వస్తున్న మురికి నీరు సరైన పారుదల వ్యవస్థ లేక రోడ్డుపైకి చేరుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. దీంతో రహదారిపై మురికి పేరుకుపోవడంతో పాటు వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వర్షాలు కురిసే సమయంలో పరిస్థితి మరింత అధ్వానంగా మారే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### వ్యక్తిగత నిర్లక్ష్యం.. ప్రజలకు సామూహిక ఇబ్బంది

ఇంటి నుంచి వెలువడే మురికి నీటిని సక్రమంగా పారుదల చేసే బాధ్యత సంబంధిత గృహ యజమానిపై కూడా ఉంటుంది. అయితే సమస్యను సకాలంలో పరిష్కరించకుండా వదిలేయడం వల్ల దాని ప్రభావాన్ని నాలుగు గ్రామాల ప్రజలు భరించాల్సి రావడం ఆందోళన కలిగించే అంశం.

### పారిశుధ్య సమస్య అనేది కేవలం అందం, పరిశుభ్రతకు సంబంధించినది కాదు.

నిల్వ నీరు, మురికి, దుర్వాసన కారణంగా దోమలు, ఈగలు పెరిగి ప్రజారోగ్యంపై ప్రభావం చూపే అవకాశం ఉంది. అందువల్ల ఇటువంటి సమస్యలను ప్రారంభ దశలోనే పరిష్కరించడం అత్యవసరం.

### రంగంలోకి దిగిన పంచాయతీ అధికారులు

ప్రజల నుంచి సమస్యపై ఫిర్యాదులు అందడంతో పంచాయతీ అధికార యంత్రాంగం రంగంలోకి దిగింది. పారిశుధ్య కార్మికులను అక్కడికి పంపించి రోడ్డుపై పారుతున్న మురికి నీటి ప్రవాహాన్ని కట్టడి చేసేందుకు చర్యలు చేపట్టడం అభినందనీయం. అయితే తాత్కాలికంగా మురికిని తొలగించడం మాత్రమే కాకుండా, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉంది. మురికి నీరు రోడ్డుపైకి రాకుండా డ్రైనేజీ వ్యవస్థను సక్రమంగా ఏర్పాటు చేయడం, సంబంధిత గృహ యజమానికి బాధ్యతను స్పష్టంగా తెలియజేయడం, భవిష్యత్తులో



ఇలాంటి సమస్య పునరావృతం కాకుండా పర్యవేక్షణ చేపట్టడం అవసరం.

### అధికారుల చర్యలు ప్రజలకు భరోసా కలిగించాలి

పంచాయతీ అధికారులు స్పందించి పారిశుధ్య కార్మికులతో చర్యలు చేపట్టడం సమస్యపై అధికారుల దృష్టి పడిందనడానికి సంకేతం. అయితే ప్రజలకు అవసరమయ్యేది ఒక్కరోజు శుభ్రపరిచే కార్యక్రమం కాదు.. నిరంతర పారిశుధ్య నిర్వహణ. నాలుగు గ్రామాల ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగించే స్థాయిలో సమస్య ఉన్నప్పుడు పంచాయతీ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలి. అవసరమైతే సంబంధిత శాఖల సమన్వయంతో శాశ్వత డ్రైనేజీ పరిష్కారం చూపాలి.

### ప్రజలూ బాధ్యత తీసుకోవాలి

పారిశుధ్యాన్ని కాపాడటం కేవలం ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత మాత్రమే కాదు. ప్రతి గృహ యజమాని తన ఇంటి నుంచి వెలువడే వ్యర్థాలు, మురికి నీటిని సక్రమంగా నిర్వహించాలి. ప్రజా రహదారులు, కాలువలు, డ్రైనేజీలను మురికి నీటి పారుదలకు ఉపయోగించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. “నా ఇల్లు శుభ్రంగా ఉంటే చాలు” అనే ఆలోచనకు స్వస్తి పలికి.. “నా గ్రామం కూడా శుభ్రంగా ఉండాలి” అనే బాధ్యతా భావం ప్రతి ఒక్కరిలో రావాలి.

### శాశ్వత పరిష్కారవే లక్ష్యంగా ముందుకు సాగాలి

రోడ్డుపై మురికి పారడం చిన్న సమస్యగా కనిపించినా, దాని వెనుక ప్రజారోగ్యం, పారిశుధ్యం, రవాణా, పర్యావరణం వంటి అనేక అంశాలు ముడిపడి ఉన్నాయి. అందుకే అధికారులు చేపట్టిన కట్టడి చర్యలు తాత్కాలిక ఉపశమనంగా కాకుండా శాశ్వత పరిష్కారానికి తొలి అడుగుగా మారాలి. నాలుగు గ్రామాల ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న ఈ పారిశుధ్య సమస్యకు పంచాయతీ అధికారులు పూర్తిస్థాయి పరిష్కారం చూపి, పరిశుభ్రమైన రహదారి–ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలని స్థానికులు కోరుతున్నారు.

## పశ్చిమ బెంగాల్‌లో కిడ్నాప్ అయిన బాలికను తిరుపతిలో రక్షించిన ప్రగతి స్వచ్ఛంద సంస్థ.

### పశ్చిమ బెంగాల్ పోలీసులకు బాలికను సురక్షితంగా అప్పగింత.

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

పశ్చిమ బెంగాల్ రాష్ట్రం, దక్షిణ దినాజ్‌పూర్ జిల్లా, కుమార్‌గంజ్ పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన సుభశ్రీ మొహంతా (16 సంవత్సరాలు) అనే బాలిక గల్లంతైనట్లు ఆమె కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడంతో, ఫైర్ 248/2026, తేదీ: 03-07-2026 కింద కేసు నమోదు చేయబడింది. ఈ విషయమై పశ్చిమ బెంగాల్‌కు చెందిన భాబ్నా అసోసియేషన్ ఫర్ పీపుల్స్ అప్‌లిఫ్ట్‌మెంట్ (బాపు) సంస్థ నుంచి అందిన సమాచారంతో, తిరుపతి లోని ప్రగతి స్వచ్ఛంద సంస్థ వెంటనే స్పందించి బాలిక ఆచూకీని గుర్తించింది. ప్రగతి స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎం. రాజారెడ్డి బాలికను సురక్షితంగా రక్షించి, అనంతరం తిరుపతి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సి డబ్ల్యూ సి) ఎదుట హాజరు



పరిచారు. సిడబ్ల్యూసి ఆదేశాల మేరకు బాలికను తాత్కాలిక సంరక్షణ కోసం ప్రభుత్వ బాలికల గృహంలో (గవర్నమెంట్ గర్ల్స్ హోమ్ ) చేర్పించారు. అక్కడ బాలికకు సురక్షిత వసతి, పోషకాహారం, కౌన్సెలింగ్, వైద్య సేవలు మరియు అవసరమైన ఇతర సంరక్షణ అందించారు. అనంతరం పశ్చిమ బెంగాల్‌లోని సంబంధిత పోలీసు అధికారులు. బాలల రక్షణ వ్యవస్థతో సమన్వయం చేస్తూ, చట్టపరమైన ప్రక్రియను పూర్తి చేశారు. 8వ తారీఖున ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాలికను పశ్చిమ బెంగాల్ పోలీసు అధికారులకు సురక్షితంగా అప్పగించడం జరిగింది. తదుపరి చట్టపరమైన ప్రక్రియను పూర్తి చేసి, బాలికను కుటుంబ సభ్యుల వద్దకు సురక్షితంగా చేర్చేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ప్రగతి స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ కె.వి. రమణ మాట్లాడుతూ, “గల్లంతైన పిల్లలను సకాలంలో గుర్తించడం, వారికి తక్షణ రక్షణ కల్పించడం, సంబంధిత పోలీసు, బాలల రక్షణ వ్యవస్థలతో సమన్వయం చేయడం అత్యంత ముఖ్యమైనది. పిల్లల భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి. గల్లంతైన లేదా ప్రమాదంలో ఉన్న పిల్లల సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలి” అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ రక్షణ, సురక్షిత అప్పగింత కార్యక్రమంలో సహకరించిన చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ( సిడబ్ల్యూసి ), బాపు సంస్థ, పశ్చిమ బెంగాల్ పోలీసు అధికారులు, ప్రభుత్వ బాలికల గృహం సిబ్బంది, సంబంధిత బాలల రక్షణ అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేసి,పిల్లల హక్కులు, భద్రత మరియు రక్షణ కోసం ప్రగతి స్వచ్ఛంద సంస్థ నిరంతరం కృషి చేస్తోంది అని ఆయన తెలియచేశారు.

## ప్రతి శనివారం సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా నిలుస్తున్న అభయ హస్త గోవింద మండలి సభ్యులు జగన్నాథం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి నగరంలో అభయ హస్త గోవింద మండలి సభ్యులు జగన్నాథం ప్రతి శనివారం నిరంతరం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు పలువురి ప్రశంసలను అందుకుంటున్నాయి. “మానవ సేవే మాధవ సేవ” అనే భావనతో ఆయన అనాథలు, నిరాశ్రయులు, మూగజీవుల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ప్రతి శనివారం ఉదయం నగరంలోని అనాథలు, నిరాశ్రయులకు ప్రేమతో టిఫిన్ అందజేస్తూ వారి ఆకలి తీర్చేందుకు కృషి చేస్తున్నారు. అలాగే రోడ్లపై జీవనం సాగిస్తున్న నిరాశ్రయులకు బిస్కెట్లు, వాటర్ బాటిళ్లు పంపిణీ చేస్తూ వారికి అవసరమైన సహాయాన్ని అందిస్తున్నారు. అంతేకాకుండా తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం సమీపంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ భక్తులకు, అవసరమైన వారికి భోజనం అందిస్తున్నారు. అనంతరం తిరుపతి మున్సిపల్ పార్కులో పక్షులకు ఆహారం వేస్తూ మూగజీవుల పట్ల తన మానవత్వాన్ని చాటుతున్నారు. సమాజంలో సేవా భావాన్ని పెంపొందించేలా ఆయన చేపడుతున్న ఈ కార్యక్రమాలు పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయి. ఎటువంటి ప్రచార ఆర్భాటాలకు దూరంగా, ప్రతి శనివారం క్రమం తప్పకుండా ఈ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న జగన్నాథం సేవా తత్వాన్ని తిరుపతి మున్సిపల్ పార్క్ అసోసియేషన్ సభ్యులు హర్షిస్తూ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా తిరుపతి మున్సిపల్



పార్క్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, ప్రతి వారం నిరంతరాయంగా అనాథలకు ఆహారం అందించడం, నిరాశ్రయులకు అవసరమైన వస్తువులు పంపిణీ చేయడం, శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం సమీపంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం, పక్షులకు మేత వేయడం వంటి సేవా కార్యక్రమాలను అంకితభావంతో నిర్వహిస్తున్న జగన్నాథం సేవా స్ఫూర్తి సమాజానికి ఆదర్శమని కొనియాడారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా మరింత విస్తృతంగా కొనసాగించాలని ఆకాంక్షిస్తూ, ఆయనకు హృదయపూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగన్నాథం, జై గోపాల్ సార్, పార్థసారథి, సురేష్, కవితమ్మ, శంకరమ్మ, సత్య, మధు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ అక్రమాలపై కాకాణి ఫైర్.. లోకేష్ రాజీనామా చేయాలంటూ డిమాండ్

- నిరుద్యోగులకు రూ.3,000 భృతి ఇవ్వాలి.. నాయుడుపేట దీక్షా శిబిరంలో కాకాణి.
- డీఎస్సీపై సీబీఐ విచారణ జరపాలి.. నాయుడుపేటలో వైఎస్సార్‌సీపీ నేతల ఆగ్రహం.
- నిరుద్యోగ యువతకుఅండగా కాకాణి, గురుమూర్తి.. నాయుడుపేటలో దీక్షా శిబిరంసందర్శన.
- లోకేష్ రాజీనామాతోనే న్యాయం: కాకాణి గోవర్ధన్ రెడ్డి.

ప్రజాభూమి ప్రతినిధి నాయుడుపేట.

తిరుపతిజిల్లానాయుడుపేటలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న డీఎస్సీ రిలే నిరాహార దీక్షలు శనివారం మూడో రోజుకు చేరుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ సభ్యులు గురుమూర్తి హాజరై దీక్షా శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కాకాణి గోవర్ధన్ రెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తి, మాట్లాడుతూ రాష్ట్రంలో నిర్వహించిన డీఎస్సీ నియామక ప్రక్రియలో అనేక అక్రమాలు, అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. ఈ వ్యవహారంపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ నిర్వహణలో జరిగిన లోపాలకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి




నారా లోకేష్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని కోరారు. రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని, వారికి ప్రభుత్వం నెలకు రూ.3,000 చొప్పున నిరుద్యోగ భృతి అందించాలని డిమాండ్ చేశారు. యువత సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదనివిమర్శిం చారు. నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్లకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు. నిరుద్యోగ యువత ఆందోళనలకు సంఘీభావం ప్రకటిస్తూ, వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డీఎస్సీ నోటిఫికేషన్‌పై వైఎస్సార్సీపీ ఆగ్రహం.. బి.ఎన్. కండ్రిగలో రిలే నిరాహార దీక్షలు ఉధృతం

### ఏడు మండలాల నాయకులు, కార్యకర్తలతో భారీ నిరసన

### ప్రభుత్వ విద్యా విధానాలపై మండిపడ్డ నూకతోటి రాజేష్

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి




తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండల కేంద్రంలో డీఎస్సీ నియామకాల అంశంపై ఏపీ జెన్-జెడ్ వార్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం కొనసాగాయి. వైఎస్సార్సీపీ మండల పార్టీఅధ్యక్షుడు మణి నాయుడు నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వైఎస్సార్సీపీ సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ ముఖ్య అతిథిగా హాజరై దీక్షలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నూకతోటి రాజేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత ఆశలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. డీఎస్సీ నియామకాల విషయంలో అభ్యర్థులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యువత సమస్యల పరిష్కారం కోసం వైఎస్సార్సీపీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని పేర్కొన్నారు. ఈ నిరాహార దీక్షల్లో ఏడు మండలాలకు చెందిన వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని తమ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో జొన్నలగడ్డ గోపాల్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉగ్గుముడి గురునాథం ఆర్టిఐ విభాగం రవి రెడ్డి, వికలాంగుల సంఘం అధ్యక్షుడు దేవదాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ గురవయ్య, వరదయ్య పాలెం మండల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, సురుటుపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ ఏవీఎం మునిశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు



# దిశ చట్టాన్ని ఉపసంహరించుకుంటూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం- ఏపీలో చిన్నారులకు.. మహిళలకు దురదృష్టకరం

ప్రజా భూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి.
ఈరోజు శ్రీకాళహస్తి పట్టణంలోని తన నివాసం నుండి మాజీ మున్సిపల్ కౌన్సిలర్, మాజీ శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి పాలకమండలి సభ్యులు, మల్లికార్జున తిరుకాల మాట్లాడుతూ "దిశ"ను ఉపసంహరించుకుంటూ చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఆంధ్రప్రదేశ్‌లో మహిళలు, చిన్నారులకు దురదృష్టకరం. మహిళల భద్రతకు అండగా నిలిచిన ఒక సమగ్ర రక్షణ వ్యవస్థను రాజకీయ ఈక్వేషన్స్ తో నిర్వీర్యం చేయడం అత్యంత దురదృష్టకరం. మహిళలు, చిన్నారులపై నేరాలు, దర్యాప్తులో జాప్యం, న్యాయప్రక్రియలో ఆలస్యం వంటి సమస్యలకు పరిష్కారంగా గత ప్రభుత్వం "దిశ"ను తీసుకొచ్చింది. నేరం జరగకుండా నిరోధించడం నుంచి, నేరం జరిగితే వెంటనే స్పందించడం, బాధితులకు రక్షణ, వేగంగా దర్యాప్తు, ఫోరెన్సిక్ ఆధారాల సేకరణ, చార్జిషీటు, ప్రత్యేక కోర్టుల ద్వారా సత్వర న్యాయం వరకు ఒక సమగ్ర వ్యవస్థను నిర్మించారు. దిశలో భాగంగా మహిళలు ప్రమాదంలో ఉన్నప్పుడు ఎస్ ఓ ఎస్ బటన్ నొక్కినా, ఫోన్‌ను 5 సార్లు షేక్ చేసినా నిమిషాల వ్యవధిలో పోలీసులు స్పందించే వ్యవస్థ తీసుకొచ్చారు. 1.51 కోట్ల మంది దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు. దిశ ద్వారా వచ్చిన 31,607 అత్యవసర కాల్స్‌ను అప్పటి ప్రభుత్వంలో పోలీసులు పరిష్కరించారు. 18 ప్రత్యేక మహిళా పోలీస్‌స్టేషన్లు ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామ, వార్డు సచివాలయంలో మహిళా పోలీసును అందుబాటులోకి తీసుకొచ్చి 13,500 మందితో క్షేత్రస్థాయి భద్రత, రిపోర్టింగ్ వ్యవస్థను నిర్మించారు. 900 ద్విచక్ర వాహనాలు, 163 నాలుగు చక్రాల వాహనాలతో ప్రత్యేక పెట్రోలింగ్ ఏర్పాటు చేశారు. నేరస్తులు ఎట్టి పరిస్థితుల్లోనూ తప్పించుకునే అవకాశం లేకుండా ఈ కేసుల దర్యాప్తులో శాస్త్రీయ ఆధారాలకు ప్రాధాన్యం ఇస్తూ ఆరు నగరాల్లో ఫోరెన్సిక్ వ్యవస్థను బలోపేతం చేశారు. సత్వర విచారణ కోసం 13 ప్రత్యేక పోక్సో కోర్టులు, 12 మహిళా ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేశారు. 2,17,467 మంది లైంగిక నేరస్తుల వివరాలతో ప్రత్యేక డేటాబేస్‌ను రూపొందించారు. అందుకనే దిశ విజయవంతగా మహిళలకు, చిన్నారులకు గొప్ప భద్రతా సేవలను అదించింది. 2017లో మహిళలపై నేరాల దర్యాప్తుకు సగటున 156 రోజులు పట్టగా, 2022 నాటికి అది 28 రోజులకు తగ్గించగలిగారు. 164 అత్యాచారం కేసులు, 378 లైంగిక నేరాల కేసుల్లో కేవలం 7 రోజుల్లోనే ఛార్జిషీట్లు దాఖలు చేశారు. తీవ్రమైన కేసుల్లో 51 శాతానికిపైగా నిందితులను 48 గంటల్లోపు అరెస్టు చేశారు. గతంలో డిఎన్ఏ నివేదికలకు నెలలు పట్టేది. దిశ ఫోరెన్సిక్ వ్యవస్థతో వాటిని రోజుల్లోనే అందించే పరిస్థితి తీసుకొచ్చారు. 214 కేసుల్లో నిందితులకు శిక్షలు పడ్డాయి. మే 2024 నాటికి మహిళలపై నేరాలు 27 శాతం తగ్గాయి. వార్షిక సగటు కేసులు 14,338 నుంచి 10,426కు తగ్గాయి. ఇదీ దిశ ఇచ్చిన భరోసా. ఇవీ దిశ సాధించిన ఫలితాలు. అందుకే 19జాతీయ అవార్డులను గత ప్రభుత్వ హయాంలో "దిశ" గెలుచుకుంది. "దిశ" అనేది కాగితాల మీదున్న పేరు కాదు. ప్రమాదంలో ఉన్న మహిళ ఎస్ ఓ ఎస్ నొక్కిన క్షణం నుంచి, నిందితుడికి శిక్ష పడే వరకు ఆమెకు అండగా ఉండే సజీవమైన మహిళా రక్షణ నెట్‌వర్క్. ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం " బి.ఎన్.ఎస్ (భారతీయ న్యాయ సంహిత) చాలు, దిశ అవసరం లేదు" అంటోంది. మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఎస్ ఓ ఎస్ వ్యవస్థ, ప్రత్యేక మహిళా పోలీస్‌స్టేషన్లు, గ్రామ స్థాయి నుంచే మహిళా పోలీసులు, ప్రత్యేక పెట్రోలింగ్, లైంగిక నేరస్తుల డేటాబేస్, వేగవంతమైన ఫోరెన్సిక్ వ్యవస్థ, ప్రత్యేక ప్రాసిక్యూషన్, ప్రత్యేక కోర్టులు, నిర్ణీత సమయంలో దర్యాప్తు..! న్యాయం అనే లక్ష్యానికి బి ఎం ఎస్ ప్రత్యామ్నాయం ఎలా అవుతుంది..? మహిళలు, చిన్నారులపై తీవ్రమైన దారుణాలు జరిగినప్పుడు 7 పని రోజుల్లో పోలీసు దర్యాప్తు, ఛార్జ్‌షీట్ దాఖలైన తర్వాత 14 పని రోజుల్లో కోర్టు విచారణ పూర్తి చేసేలా దిశ ద్వారా తీసుకొచ్చిన ప్రభుత్వం కూడా గత ప్రభుత్వానిదే.



21 రోజుల్లోగా బాధితులకు న్యాయం అందించాలన్న అలాంటి లక్ష్యాన్ని కూడా కూటమి ప్రభుత్వం విమర్శించడం మరింత బాధాకరం. ఆ లక్ష్యం వెనుక ఉద్దేశం ఒక్కటే, దర్యాప్తులో జాప్యం ఉండకూడదు. విచారణలో ఆలస్యం ఉండకూడదు. మహిళలు, చిన్నారులపై నేరాలను అత్యంత ప్రాధాన్యతతో వేగంగా విచారించాలి. నేరం చేస్తే చట్టం వేగంగా, కఠినంగా స్పందిస్తుందనే భయం నేరస్తుల్లో ఉండాలి. అలాంటి వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సింది పోయి, వేగంగా న్యాయం అందించాలనే లక్ష్యాన్నే తప్పుపట్టడం మహిళలకు ఏ సందేశం పంపుతోంది..? మహిళలు, చిన్నారులకు సకాలంలో న్యాయం జరగాలని కోరుకోవడమే కూటమి ప్రభుత్వానికి అభ్యంతరమా..? "దిశ"ను ఉపసంహరించుకోవడం ద్వారా కూటమి ప్రభుత్వం నేరస్తుల్లో చట్టంపై ఉన్న భయాన్ని తగ్గిస్తోంది. బాధిత మహిళల్లో ప్రభుత్వంపై ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీస్తోంది. మహిళలు తమ రక్షణ కవచంగా భావించిన వ్యవస్థను లేకుండా చేస్తోంది. మంత్రివర్గం ఈ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. దిశను రద్దు చేయడం కాదు – రక్షించాలి. దిశను నిర్వీర్యం చేయడం కాదు – మరింత బలోపేతం చేయాలని కూటమి ప్రభుత్వంలోని పెద్దలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ని, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని మంత్రి లోకేష్ ని విజ్ఞప్తి చేస్తున్నాను.

# 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలి-జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి.
జిల్లాలో ఆగస్టు 15న నిర్వహించనున్న 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా, క్రమబద్ధంగా, ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ శారదాదేవి, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, ఇతర జిల్లా అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సమీక్షించారు. వివిధ శాఖలకు అప్పగించిన బాధ్యతలు, ఇప్పటివరకు చేపట్టిన ఏర్పాట్లు, ఇంకా చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించి అధికారులకు దిశానిర్దేశం చేశారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సమయం తక్కువగా ఉన్నందున ప్రతి శాఖకు కేటాయించిన బాధ్యతలను వెంటనే చేపట్టి, నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రోటోకాల్‌కు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు ఉండాలని, కార్యక్రమ నిర్వహణలో ఎటువంటి సమన్వయ లోపం చోటుచేసుకోకుండా అధికారులు ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి హాజరుకానున్నారని తెలిపారు.జెండా ఆవిష్కరణ, సెరిమోనియల్ పరేడ్, గార్డ్ ఆఫ్ హానర్, డ్రోన్ పర్యవేక్షణ, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను పోలీస్ శాఖ సమన్వయంతో పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. తమ తమ శాఖల పరిధిలో నిర్వహించాల్సిన కార్యక్రమాలు, ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసుకోవాలని ఆదేశించారు.కార్యక్రమ నిర్వహణలో ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. వేదిక ఏర్పాటు, డెకరేషన్, తాగునీరు, పారిశుధ్యం, లైటింగ్, టాయిలెట్లు, ఇతర మౌలిక సదుపాయాల ఏర్పాట్లను పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను సూచించారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వివిధ ప్రభుత్వ శాఖల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబించేలా స్టాళ్లు, శకటాలు ఏర్పాటు చేయాలని



తెలిపారు. పోలీస్, రెవెన్యూ, పరిశ్రమలు, ప్రాథమిక రంగం తదితర ముఖ్య శాఖలకు సంబంధించిన శకటాలు, ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం/ప్రదర్శన నిర్వహించేలా ప్రణాళిక రూపొందించాలని తెలిపారు.పతాకాలు, ఫ్లాగ్ పోల్స్, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, ఐటీ సంబంధిత ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖతో సమన్వయం చేసుకుని మీడియా కవరేజ్, సమాచార ప్రసారం, కార్యక్రమ వివరాల అందజేత తదితర ఏర్పాట్లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమం అనంతరం ఫొటోగ్రఫీ, సర్టిఫికెట్ల పంపిణీ తదితర అంశాలను కూడా సమన్వయంతో పూర్తి చేయాలని తెలిపారు.ప్రతి శాఖ తమకు అప్పగించిన బాధ్యతలను అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించి, 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ స్పష్టం చేశారు.జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు మాట్లాడుతూ పరేడ్‌లో పాల్గొనే సిబ్బందికి అవసరమైన శిక్షణ, పరేడ్ గ్రౌండ్ సిద్ధం చేయడం, వాహనాల ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, డ్రోన్ పర్యవేక్షణ, గార్డ్ ఆఫ్ హానర్ తదితర ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. పోలీస్ శాఖకు సంబంధించిన లాజిస్టిక్ ఏర్పాట్లను కూడా గతంలో అనుసరించిన విధానానికి అనుగుణంగా పూర్తి చేస్తామని తెలిపారు. అదనపు ఎస్పీ ఆధ్వ ర్యంలో సంబంధిత ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, జిల్లా రెవెన్యూ అధికారితో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్‌లో ఆర్అండ్‌బీ, తుడా, పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ కార్పొరేషన్, ఆరోగ్య శాఖ,విద్య, ఫైర్,రవాణా, విద్యుత్, ఐ, పీఆర్ తదితరశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మూడవ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష

## విద్యార్థులు, నిరుద్యోగుల న్యాయం కోసం పూతలపట్టు నియోజకవర్గం యాదమరి మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మూడవ రోజు కోనసాగుతున్న రిలే నిరాహారదీక్ష

ప్రజాభూమి ప్రతినిధి యాదమరి,
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, పూతలపట్టు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జ్ డాక్టర్ ఎం సునీల్ కుమార్ అధ్వర్యంలో జడ్పి వైస్ చైర్మన్ ధనంజయ రెడ్డి నాయకత్వంలో మూడవ రోజు రిలే నిరాహారదీక్ష లో పూతలపట్టు నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ ఎం. సునీల్ కుమార్ మాట్లాడుతూ.. డీఎస్సీ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలి! విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి! డీఎస్సీ ఉద్యోగులకు న్యాయం చేయాలి! విద్యార్థులు, నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని ఈ డిమాండ్ల సాధన కోసం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, విద్యార్థుల భవిష్యత్తు కోసం... నిరుద్యోగుల హక్కుల కోసం...న్యాయం



జరిగే వరకు మా పోరాటం ఆగదు అని డాక్టర్ ఎం సునీల్ కుమార్ తెలిపారు.. ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ ధనంజయ రెడ్డి, ఎంపిపి సురేష్,ఐరాల,తవణంపల్లి మండల కన్వీనర్లు బుజ్జిరెడ్డి,హరి రెడ్డి, రాష్ట్ర సోషల్ మీడియా సంయుక్త కార్యదర్శి కిషోర్ కుమార్ రెడ్డి,రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి హరీష్, జిల్లా పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు మనోహర్, సీనియర్ నాయకులు మనోహర్ రెడ్డి, మాజీ మైనార్టీ కార్పోరేషన్ డైరెక్టర్ కబీర్ భాయ్, జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి వంశి రెడ్డి,తవణంపల్లి ఉప కన్వీనర్ స్వరూప్ రెడ్డి, జిల్లా యువజన విభాగం కార్యదర్శి కార్తిక్ రెడ్డి,జిల్లా మాజీ యువజన విభాగం ఉపాధ్యక్షుడు మహేంద్ర, జిల్లా ట్రేడ్ యునియన్ కార్యదర్శి రఘుపతి రాజు, జిల్లా బి.సి. సెల్ కార్యదర్శి కోదండ,నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు తేజా రెడ్డి,నియోజకవర్గం -మాజీ యువజన విభాగం అధ్యక్షులు సాయి రెడ్డి,నియోజకవర్గం బుత్ కమిటీ మరియు పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు,ప్రతాప్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, ఐరాల మండల యువత అధ్యక్షుడు హవీష్,బంగారు పాళ్యం – మండల యువజన విభాగం అధ్యక్షులు గజేంద్ర,బంగారుపాళ్యం మండలం సోషల్ మీడియా అధ్యక్షుడు శైలేష్ బాబు, యాదమరి మండల వాణిజ్య విభాగం అధ్యక్షులు మేఘనాథ్,నరేష్, మాజీ సర్పంచ్ డానియల్, ఎంపిటిసి దుర్వాసులు,శాంతి సాగర్ రెడ్డి, చిన్నా రెడ్డి, భాస్కర్,రాజేంద్ర, గోపి,పవన్ రెడ్డి, కరుణాకర్ గౌడ్, మాజీ సర్పంచ్ పరందమ గౌడ్ ,విద్యాసాగర్, మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ మనోహర్ రెడ్డి,దినేష్,జస్సు,సుధాకర్, మంజు,రవి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు రిలే నిరాహార దీక్ష ఘనంగా నిర్వహించారు...

# మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 10న జరిగే ఆందోళనా కార్యక్రమాలను జయప్రదం చేయండి

## - డిపి పోలయ్య, ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 10న జరిగే ఆందోళనా కార్యక్రమాలను జయప్రదం చేయాలని భారత కార్మిక అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పోలయ్య పిలుపునిచ్చారు.శనివారం నాడు ఐఎఫ్టియు, ఏఐకేఎంఎస్ ముఖ్యుల సమావేశం సైదాపురంలోని (సిపిఐఎంల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా డిపి పోలయ్య మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి కార్మికుల శ్రమను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమైందని విమర్శించారు. అంతేకాకుండా దేశ




ప్రజల ఆస్తులైన రైల్వేలు, ఎల్ఐసి, బ్యాంకులు, విమానాశ్రయాలు, ఓడరేవులు, రోడ్లు, విశాఖ ఉక్కు వంటి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తుందని దుయ్యబట్టారు. చంద్రబాబు కూటమి ప్రభుత్వం సైతం కార్మిక హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. కార్మికులకు కనీస వేతనం అందని ద్రాక్షగా మారిందని అన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, అందరికీ కనీస వేతనం 31,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. అమెరికాతో భారత ప్రభుత్వం చేసుకున్న వాణిజ్య ఒప్పందం కారణంగా దేశ వ్యవసాయ, పాడి, ఆక్వా రంగాలు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోతాయని అన్నారు. దేశ వ్యాప్తంగా రైతాంగం, కౌలు రైతులు పంటలకు గిట్టుబాటు ధరలు లేక అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలు పాలవుతున్నారని అన్నారు. స్వామినాథన్ కమీషన్ సిఫారసుల ప్రకారం అన్ని పంటల ఉత్పత్తి ఖర్చులపై 50% కలిపి మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, పంట రుణాలు ఇవ్వాలని, కరువు సహాయక చర్యలు చేపట్టాలని, ఉపాధి హామీ పనులు 200 రోజులకు పెంచాలని, రోజుకు 700 రూపాయలు కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికై ఆగస్టు 10న జరిగే కార్యక్రమాల్లో ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి డి. నవకోటి జిల్లా కార్యదర్శి వీ. అనీల్ నాయకులు ఖ.చెంగలరావు, వెంకటరమణయ్య, రత్నయ్యలు పాల్గొన్నారు.

# నూతన తాగునీటి చేతి బోరు ప్రారంభోత్సవం



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.
రేణిగుంట మండలం మామండూరు గ్రామంలో పద్మ మహిళా మండలి ఆధ్వర్యంలో నూతనంగా వేసిన తాగునీటి బోరుకు గ్రామస్తులు శనివారం ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. మామండూరు గ్రామంలో తాగునీటి సమస్య ఉండడంతో గ్రామస్తులు పద్మ మహిళా మండలి ప్రాజెక్ట్ ఆఫీసర్ జూలియన్ రాజు దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన అక్కడ సమస్యను గుర్తించి నూతనంగా బోరు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల నుంచి రేణిగుంట మండలంలో ప్రభుత్వ సాయంతో పాటు పద్మ మహిళా మండలి సంస్థ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో, గిరిజన కాలనీలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చేతి బోర్లు వేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మరో ఐదు బోర్లు ఐదు గ్రామాల్లో వేస్తున్నామని అన్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ తాగునీటి ఇబ్బంది ఉందని చెప్పిన వెంటనే స్పందించి బోర్ వేసిన జూలియన్ రాజుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మామండూరు ఏకో టూరిజం ప్రాజెక్ట్ చైర్మన్ కుమారస్వామి ముదిరాజ్, అమ్ములు రాజు, గీతా, శ్యామల, రాజేశ్వరి , దేవిక తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంపై నిరుద్యోగులు తీవ్ర వ్యతిరేకత

## -కాకాని పూజిత వెల్లడి



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
కూటమి ప్రభుత్వంపై నిరుద్యోగులు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారని డీఎస్సీ లో జరిగిన అవకతవకలతో అర్హులైన ఎంతో మందికి ఉద్యోగాలు రాకుండా పోయాయని యువతకి అండగా జగన్మోహన్ రెడ్డి ఉన్నారని యువత తలుచుకుంటే కేంద్రమంత్రి తోనే రాజీనామా చేయించారని వైసిపి మహిళా విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాని పూజిత వెల్లడించారు. గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ వద్ద వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జి గురవయ్య ఆధ్వర్యంలో మూడో రోజు రిలే దీక్షలు కొనసాగాయి రిలే దీక్షలకు వైసీపీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత పాల్గొని మద్దతు తెలిపారు... ఈ సందర్భంగా పూజిత మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్న లేకపోయినా నిరుద్యోగుల కు అండగా నిలుస్తున్నాడని...తప్పు చేసిన వారికి ఈ దీక్షలు కష్టంగా ఉన్నాయన్నారు...దీక్షలు మొదలైనప్పటినుండి దాడులు జరుగుతున్నాయని...డీఎస్సీ లో జరిగిన అక్రమలపై నిరుద్యోగులకు తీవ్ర అసంతృప్తి ఉందని తెలిపారు... యువతని ఎవరు ఆపలేరు... ఈ ఆందోళనలు ఇక్కడితో ఆగవని స్పష్టం చేశారు...యువత చేసిన ఉద్యమాలకు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని...ఆయన కన్నా లోకేష్ ఎక్కువ కాదని తెలిపారు..డీఎస్సీలో జరిగిన అక్రమాలకు బాధ్యత వహిస్తూ లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు...కూటమి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని.. ప్రభుత్వాన్ని గద్దె దించే రోజులు త్వరలో ఉన్నాయని స్పష్టం చేశారు... నియోజకవర్గ ఇన్చార్జి గురవయ్య మాట్లాడుతూ డీఎస్సీ అవకతవకలతో ఉద్యోగాలకు కోల్పోయిన వారందరికీ జగన్ మోహన్ రెడ్డి అండగా ఉంటారని వైసీపీ ప్రభుత్వం వస్తే వారికి న్యాయం చేయడం జరుగుతుందని కుటమి ప్రభుత్వం ఇప్పటికైనా డీఎస్సీ అక్రమాలపై విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మీరా రెడ్డి ,బొమ్మిడి శ్రీనివాసులు, బాలకృష్ణారెడ్డి, సునీల్ రెడ్డి, యమునమ్మ ,శారద ,సుకన్య ,తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు హ్యాక్ దాన్ ప్రయోజనం



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
విద్యార్థినీ విద్యార్థుల్లో ఉండే నైపుణ్యాన్ని పెంపొందించేందుకు హాక్టాన్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఒకరి ఆలోచనలు ఇంకొకరు పంచుకొని సమస్యల పరిష్కరించుకోవచ్చని ఆదిశంకరా




యూనివర్సిటీలో జరుగుతున్న హెక్టాన్ లో 900 మంది విద్యార్థులు పలు కాలేజీల నుంచి వచ్చి పాల్గొనడం అభినందనీయమని నెల్లూరు విక్రమ సింహపురి యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ శ్రీనివాసులు వెల్లడించారు. గూడూరు పట్టణ సమీపంలోని ఆదిశంకర యూనివర్సిటీలో కోడ్ స్ప్రింట్ నేషనల్ లెవెల్ హేక్టన్ కార్యక్రమం ఏర్పాటు చేశారు ముఖ్యఅతిథిగా విచ్చేసిన విక్రమ సింహపురి యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ శ్రీనివాసులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు పలు కాలేజీలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా హాక్ డాన్‌లో పాల్గొన్నారు వైస్ ఛాన్సర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల విద్యార్థుల్లో ఉండే నూతన ఆలోచనలు ఒకరితో ఒకరు పంచుకుంటూ ప్రాబ్లం పరిష్కరించేందుకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు ప్రతి సంవత్సరం ఉన్నత విద్య పూర్తి చేసుకుని లక్షలాదిమంది విద్యార్థులు విద్యార్థులు వస్తున్నారని వారందరూ ఉద్యోగాలు చేరేందుకు మాత్రమే కాకుండా ఉద్యోగాలు ఇచ్చేలా ఎదగాలని సూచించారు యూనివర్సిటీ ఛాన్సర్ అరవింద మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థుల్లో ఉండే నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ఆదిశంకర యూనివర్సిటీ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తుందని నాలుగు రాష్ట్రాల నుండి 950 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారని అన్నారు ఈ కార్యక్రమంలో కళ్యాణ్ సర్వేపల్లి ,వెంకట్ రెడ్డి,మోహన్ ,రాజయ్య ,రామయ్య ,తదితరులు పాల్గొన్నారు

# ఎలినోపై రైతులకు అవగాహన



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు
చిల్లకూరు మండలంలో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో ఎల్లీనో మీద రైతులకు అవగాహన కార్యక్రమాన్ని తిమ్మన గారి పాలెంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖలో భాగంగా ప్రకృతి వ్యవసాయం వారు పాల్గొన్నారు. వాతావరణ పరిస్థితులు తీవ్రంగా ఉన్నందువలన వర్షాలు సకాలంలో పడకపోతే రైతులు చిరుధాన్యాలు, మినుములు, పెసలు చల్లుకోవాల్సిందిగా రైతులకు సూచించడమైనది. మరియు ప్రకృతి వైపరీత్యాల కారణంగా భూమి నిస్సారంగా ఉన్నందున నవధాన్యాలను జీలుగా జనుములతో పాటు వేసుకొని పొలాన్ని సారవంతంగా చేసుకోవాలని ప్రకృతి వ్యవసాయం వారు సీడ్ పెల్లటైజేషన్ డెమోని చేసి చూపించినారు. రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మగ్గు చూపాలని. భూ సంరక్షణలో భాగంగా నవధాన్యాలను వేసుకోవాలని, పంట మార్పిడి చేయాలని. తక్కువ నీటితో పంటలను వేసుకోవాలని రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో గూడూరు ఏడిఏ గోపి నాయక్, చిల్లకూరు వ్యవసాయ అధికారిని గూడూరు భవాని, గ్రామ వ్యవసాయ అధికారి గాయత్రి, ప్రకృతి వ్యవసాయంలో సువర్ణత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

ఆదివారం 09 ఆగష్టు 2026

## గూడూరు లో ఆగని అక్రమ మట్టి రవాణా..

**అక్రమ మట్టి తోలకంతో రాబోయే రోజుల్లో టిడ్కో ఇళ్లకు పొంచివున్న ప్రమాదం...**

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

గత ప్రభుత్వం లో టిడ్కో ఇళ్ళు వెనక దాదాపు 20అడుగులు లోతువరకు తవ్వి మట్టి ని తరలించి కోట్లు రూపాయలు అక్రమంగా సంపాదించారు. అలా తవ్విన గుంతలవల్ల టిడ్కో ఇళ్ళు వెనక చిన్న చెరువు లాగా తయారైంది. అప్పట్లో గూడూరు సబ్ కలెక్టర్, ఆర్డీఓ లకు పిర్యాదు చేయడం తో మట్టి తోలకం ఆపేసారు. కానీ అప్పుడప్పుడు రాత్రి సమయాల్లో మట్టి ని తరలించేవారు. మళ్ళీ ఇప్పుడు మంగళపూరు నుండి 10 టిప్పర్ లారీ లతో వందల సంఖ్యలో మట్టి తోలకం చేస్తున్నారని, ఎమ్మెల్యే కి పిర్యాదు చేయడం తో,స్థలం మార్చిన అక్రమ మట్టి వ్యాపారులు..గూడూరు గాంధీ నగర్ లోని టిడ్కో ఇళ్ళు వెనక దాదాపుగా 10టిప్పర్ లారీ లతో రాత్రి పగలు తేడా లేకుండా మట్టి ని తోలుతున్నారు. మట్టి తోలుకునేందుకు ఎటువంటి అనుమతి లేకపోయినా అన్నీ వైసీపీ వాళ్ళ లారీ లతో మట్టి ని అక్రమంగా తోలుతున్నారు.ఒకవేళ అనుమతి వున్నా, వైసీపీ వాళ్ళు లారీలతోనే ఎందుకు మట్టిని తోలుతున్నారు. టీడీపీ వాళ్ళటిప్పర్ లు లేవా?టిడ్కో ఇళ్ళ దగ్గర ఇంత జరుగుతున్న, గూడూరు రెవిన్యూ అధికారులు మాత్రం ఏం పట్టనట్లు వ్యవహారిస్తున్నారు. గాంధీ నగర్ లో మరో రెండు చోట్ల ఎటువంటి అనుమతి లేకుండా మట్టి ని ట్రాక్టర్ లతో తరలిస్తున్నట్లు తెలిసింది. అందుబాటులో ఉన్న మిత్రులు ఫోటో లు, వీడియో లు పెట్టగలరు.

## జైలు భరోను జయప్రదం చేయండి

ప్రజా భూమి ప్రతినిధి
శ్రీకాళహస్తి టౌన్



10న జరిగే జైలు భరోను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్రమణ్యం పిలుపునిచ్చారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో శనివారం ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. సుబ్రమణ్యం మాట్లాడుతూ..మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకనుకూలంగా కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను వేగంగా అమలు చేస్తుందని మండిపడ్డారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్పొరేట్ పెట్టుబడుదారులకు, మతోన్మాదులకు వ్యతిరేకంగా నేడు కార్మికులు, రైతులు వ్యవసాయ కూలీలు, ప్రజాతంత్ర వాదులు పోరాడాలని కోరారు. నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని వాపోయారు. కనీస వేతనాలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రూ. 26 వేలు ఇవ్వాలన్న సుప్రీం కోర్టు తీర్పును అమలు చేయాలని సూచించారు. వి బి జి రాంజీ స్థానంలో వామపక్షాల పోరాటంతో సాధించుకున్న మహాత్మా గాంధీ ఉపాధి పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఏడాదికి 200 రోజుల పనిదినాలు, రోజుకు రూ. 700 వేతనం ఇవ్వాలని కోరారు. అప్పుల బాధతో మృతి చెందిన రైతు కుటుంబాలకు రూ. 25 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జయచంద్ర, ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, నాయకులు గంధం మణి, వేణు, గురునాధం, వెంకటేష్, రేవతి, హమాలీ సుబ్రమణ్యం, రాజా తదితరులు పాల్గొన్నారు.

## ఐ.ఎఫ్ టి.యు నుంచి సిఐటియులో చేరిన అంగన్వాడీలు



ప్రజా భూమి ప్రతినిధి
శ్రీకాళహస్తి రూరల్.

స్థానిక సిఐటియు కార్యాలయంలో శనివారం తొండమనాడు సెక్టార్ సిఐటియు కార్యదర్శి వాణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉరుందూరు సెక్టార్లో ఉన్నటువంటి అంగన్వాడీ కార్యకర్తలు కొంతమంది ఐ.ఎఫ్. టి.యు నుంచి సిఐటియు లోకి చేరడం జరిగింది. మొదటగా అంగన్వాడి కార్యకర్తలతో సిఐటియు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మణెమ్మ, కార్యదర్శిగా వాణి, కోశాధికారిగా ప్రమీలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు సంయుక్తంగా మాట్లాడుతూ గతంలో మేమంతా తల్లి లాంటి సిఐటియు నీడనే ఉండేవారిమని కొన్ని అనివార్య కారణాలవల్ల వేరే సంఘంలో చేరాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కానీ కార్మికుల హక్కుల కోసం ప్రతినిత్యం పోరాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి కార్మికులకు న్యాయం చేసే సిఐటియు లోనే కొనసాగాలనే కృతనిచ్చేయంతో తిరిగి సిఐటియు యూనియన్ లో చేరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అంగన్వాడీ యూనియన్ కోశాధికారి రాజేశ్వరి, జిల్లా అంగన్వాడీ యూనియన్ కమిటీ సభ్యులు రేవతి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, సిఐటియు నాయకులు గంధం మణి, వెంకటేష్, గురునాథం, గురవయ్య, అంగన్వాడి కార్యకర్తలు రేవతి, మునీశ్వరి, వెంకటరమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో బెల్టు షాపులను అరికట్టాలి

**-మద్యం షాపులపై చర్యలు తీసుకోవాలి**

**-కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి**

ప్రజాభూమి,వేంపల్లె



పల్లెల్లో ఉన్న బెల్టు షాపులను అరికట్టాలని కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం వేంపల్లె పోలీస్ స్టేషన్‌లో వినతి పత్రం అందజేశారు. గ్రామాల్లో రోడ్ల పక్కన, నివాసాల వద్ద మద్యం షాపులు ఉండటంతో మహిళలు, పిల్లలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. మద్యం షాపుల యజమానులు నిబంధనలు ఉల్లంఘించి తెల్లవారుజాము 5 గంటలకే తెరిచి రాత్రి 11 గంటల వరకు విక్రయాలు చేస్తున్నారని ఆరోపించారు. దీనివల్ల యువకులు మద్యానికి బానిసలై, కూలీల సంపాదనంతా మద్యానికే ఖర్చు చేస్తున్నారన్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 10 గంటలకు మాత్రమే షాపులు తెరవాలని, గ్రామాల్లోని బెల్టు షాపులను పూర్తిగా రద్దు చేయాలని కోరారు. నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా నిలబడేందుకు పోలీసులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## "మద్యం షాపులు" తొలగించాలని.. పాంచాలినగర్ లో నిరసన!

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



రేణిగుంట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన "ఆద్య వైన్స్, సర్వేశ్ వైన్స్" మద్యం షాపులను తక్షణమే తొలగించాలని "మద్యం వ్యతిరేక మహిళా సంఘం కమిటీ" ఆధ్వర్యంలో శనివారం నాడు పాంచాలినగర్ లో "వీధి నిరసన" కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఐద్వా మహిళా సంఘం "కార్యాచరణ ప్రణాళిక" పైన చర్చించి, స్థానిక నివాస ప్రాంతం అయిన పాంచాలినగర్ ప్రక్కనే ఉండే "ఆద్య వైన్స్ షాపు" ను తక్షణమే తొలగించాలని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి డాక్టర్ సాయి లక్ష్మి, జిల్లా అధ్యక్షురాలు కొండ్రెడ్డి ఈశ్వరమ్మ, గిరిజన సంఘం నాయకురాలు మునిస్వామి, జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరమణ, రేణిగుంట సి.పి.ఎం ప్రాంతీయ కమిటీ కన్వీనర్ కె. హరినాథ్, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# సిఐటియు తిరుపతి నగర నూతన నాయకత్వం ఏకగ్రీవంగా ఎన్నిక

- **ఆగస్టు 10న క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో జైలు భరోను విజయవంతం చేయండి.**
- **కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలకు సిఐటియు నగర కమిటీ పిలుపు**

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి




సిఐటియు తిరుపతి నగర విస్తృతస్థాయి కమిటీ సమావేశం యశోదనగర్‌లోని సిఐటియు కార్యాలయంలో జరిగింది. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి. సుబ్రహ్మణ్యం, జిల్లా అధ్యక్షులు ఎస్. జయచంద్ర, రాష్ట్ర నాయకులు జి. బాలసుబ్రహ్మణ్యం సమావేశానికి హాజరై నగరంలోని కార్మిక రంగాల పరిస్థితి, గత జూలై నెలలో నిర్వహించిన కనీస వేతనాల ప్రచార కార్యక్రమం, జూలై 30, 31 తేదీల్లో నిర్వహించిన కలెక్టర్ కార్యాలయాల ముట్టడి కార్యక్రమాలను సమీక్షించారు.అనంతరం నూతన నగర కమిటీని ఎన్నుకున్నారు. వివిధ కార్మిక రంగాల నుంచి 43 మందితో నగర కమిటీని, 15 మంది ఆఫీస్ బేరర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన నాయకత్వంగా అధ్యక్షులుగా డి. పార్థసారథి, ప్రధాన కార్యదర్శిగా పి. బుజ్జి, కోశాధికారిగా ఎస్. రఘు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

**ఆగస్టు 10 జైలు భరోను విజయవంతం చేయాలని తీర్మానం**

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజా సంఘాలను కలుపుకొని ఆగస్టు 10న దేశవ్యాప్తంగా నిర్వహించే నిరసన కార్యక్రమాల్లో భాగంగా తిరుపతి ఆర్డీఓ కార్యాలయం వద్ద జైలు భరో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కార్మికుల హక్కులను హరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు నగర కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక విధానాలపై నిరంతర పోరాటాలను నిర్మించాలని పిలుపునిచ్చింది. కార్మికులకు రక్షణగా ఉన్న 8 గంటల పని విధానాన్ని దెబ్బతీసేలా 12 గంటల పని విధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర కేబినెట్ తీర్మానించడం తీవ్ర ఆందోళనకరమని నాయకులు అన్నారు. ఇది కార్మికుల పని గంటలను పెంచి, వారి ఆరోగ్యం, కుటుంబ జీవితం, ఉద్యోగ భద్రతపై తీవ్ర ప్రభావం చూపుతుందని విమర్శించారు. అలాగే మహిళలను రాత్రి వేళల్లో పని చేయించే విధానాలను ప్రోత్సహించడం, కార్మికుల హక్కులకు రక్షణగా ఉన్న చట్టాలను బలహీనపరచడం కార్మిక వ్యతిరేక చర్యలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను అమలులోకి తీసుకురావడం ద్వారా కార్మికుల వేతనాలు, ఉద్యోగ భద్రత, పని పరిస్థితులు, హక్కులపై తీవ్ర ప్రభావం చూపే విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు.

**రూ.26 వేల కనీస వేతనం అమలు చేయాలి**

కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించకుండా కార్మికులపై పని భారం పెంచడం సరికాదన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది. గత నెలరోజుల కనీస వేతనాల ప్రచారంలో నగరంలోని వివిధ రంగాల కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయని, వాటి పరిష్కారం కోసం రాబోయే రోజుల్లో పోరాటాలను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి యువతకు ఉద్యోగాలు కల్పించాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. తిరుపతి నగరంలోని సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులను ఐక్యం చేసి, వారి హక్కులు, వేతనాలు, ఉద్యోగ భద్రత కోసం నూతన నాయకత్వం ఆధ్వర్యంలో సిఐటియు ఉద్యమాన్ని మరింత విస్తృతం చేయాలని సమావేశం నిర్ణయించింది.కార్మిక హక్కుల పరిరక్షణకు ఐక్య పోరాటం -- కనీస వేతనం రూ.26,000 సాధన -- కార్మిక వ్యతిరేక విధానాల ప్రతిఘటన ప్రధాన లక్ష్యాలుగా ముందుకు సాగాలని సమావేశం తీర్మానించింది.ఈ కార్యక్రమంలో కె. వేణుగోపాల్, ఎన్. మాధవ్, వాసు, నరసింహులు, సిద్దు, కేశవులు, శోభ, సుజాత, సత్యనారాయణ, ఆనంద్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# మన తిరుపతి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

### సేవే లక్ష్యం- సమాజమే స్ఫూర్తి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



శ్రీ వెంకటేశ్వర స్వామివారి అనుగ్రహంతో మన తిరుపతి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తిరుపతి టీ.కె. స్ట్రీట్ సమీపంలోని కొత్త వీధి వద్ద సాయంత్రం 6 గంటలకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. మన తిరుపతి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గోడ్డిండ్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా ఆలయానికి విచ్చేసే భక్తులకు సేవ చేయడంతో పాటు, సమాజంలో సేవాభావాన్ని పెంపొందించడమే లక్ష్యంగా వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

**ఈరోజు అన్నదాతలుగా తపసి జైపాల్ రెడ్డి, వరలక్ష్మి**

ఈరోజు నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి తపసి జైపాల్ రెడ్డి, వరలక్ష్మి మరియు వారి కుటుంబ సభ్యులు అన్నదాతలుగా వ్యవహరించారు. వారి సహకారంతో భక్తులకు అన్నప్రసాదాన్ని ప్రేమాభిమానాలతో పంపిణీ చేశారు. అన్నదానానికి ముందుకు వచ్చి భక్తులకు సేవ చేసే అవకాశం కల్పించిన తపసి జైపాల్ రెడ్డి, వరలక్ష్మి కుటుంబ సభ్యులను మన తిరుపతి ప్రెస్ క్లబ్ సభ్యులు అభినందించారు. సమాజంలో సేవాభావాన్ని పెంపొందించేందుకు దాతలు అందిస్తున్న సహకారం ఎంతో విలువైనదని, ప్రతి ఒక్కరూ తమకు సాధ్యమైన మేరకు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని నిర్వాహకులు కోరారు. దాతల సహకారంతో ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా కొనసాగించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కందమూరు శేషయ్యకు జన్మదిన శుభాకాంక్షలు.ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రొఫెసర్ కందమూరు శేషయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఆయనపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మన తిరుపతి ప్రెస్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ, "సేవే లక్ష్యం -- సమాజమే స్ఫూర్తి" అనే నినాదంతో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలను కూడా నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. పాత్రికేయులు వార్తలను ప్రజలకు చేరవేయడంతో పాటు సామాజిక బాధ్యతలో కూడా ముందుండాలనే ఉద్దేశంతో సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించి శ్రీ వెంకటేశ్వర స్వామివారి కృపకు పాత్రులు కావాలని, మన తిరుపతి ప్రెస్ క్లబ్ సేవా కార్యక్రమాలకు తమ ఆశీస్సులు అందించాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో మన తిరుపతి ప్రెస్ క్లబ్ ఫౌండర్ తపసి మురళి రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ పొన్నా రవికుమార్, ప్రెస్ క్లబ్ సభ్యులు మధుసూదన్ రెడ్డి, నాగబాల, ధనుంజయ యాదవ్,సాయికుమార్, అనిల్ కుమార్, రెడ్డమ్మ గొడ్డిండ్ల , శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆలయ ధర్మకర్త వినోద్ రాయల్, కీర్తి , అర్చన,భారతి తదితరులు పాల్గొన్నారు. భక్తులు, స్థానికులు, ప్రెస్ క్లబ్ సభ్యుల సహకారంతో అన్నదాన కార్యక్రమం భక్తిపూర్వక వాతావరణంలో విజయవంతంగా జరిగింది.

## గురుకుల పాఠశాలను సందర్శించిన వైద్య బృందం

**విద్యార్థులకు అవగాహన - దోమల నివారణ చర్యలు**

ప్రజా భూమి ప్రతినిధి బంగారుపాళ్యం



బంగారుపాళ్యం మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ను వైద్య బృందంసందర్శించింది. నాలుగవ తరగతి చదువుతున్న కుమార్ అనే విద్యార్థికి జ్వరంవచ్చినట్లు సమాచారంఅందడంతో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లోహిత్ ఛంగల్ రాయన్ మరియు సబ్ యూనిట్ ఆఫీసర్ బానుప్రకాష్ సూచనల మేరకు పీహెచ్ సి టీం వెంటనే స్పందించి పాఠశాలను పరిశీలించింది. హాస్టల్, తరగతి గదులు, నీటి నిల్వ ప్రదేశాలు, ఆర్ ఓ ప్లాంట్ వద్ద ఉన్న స్టోరేజ్ వాటర్, మురికికుంటలను క్షుణ్ణంగాపరిశీలించారు.దోమల నివారణకు క్రిమిసంహారక మందులు అనగా పైరిత్రంపిచికారీ చేయడంజరిగింది. డ్రైనేజీకాలువలను టీచర్లు ధనరాజు డేనియల్ మరియు నైట్ వాచ్‌మెన్ సహకారంతో స్వచ్ఛందంగా పరిశుభ్రం చేశారు.అవగాహన కార్యక్రమం విద్యార్థులకు డెంగీ, మలేరియా, చికెన్ గున్యా,బోధకాలు వంటి వ్యాధుల గురించి తగు సలహాలు,సూచనలు తెలియజేశారు. నిల్వ నీటిని తొలగించాలని, పరిశుభ్రతపాటించాలనిసూచించారు. ఈకార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు సుబ్రహ్మణ్యం, శరత్,సెల్వరాజ్, ఆశా వర్కర్ భువనేశ్వరి చురుకుగా పాల్గొని వైద్య సిబ్బందికి సహాయపడి నిల్వ నీటినితొలగించారు. టీచింగ్సిబ్బంది కూడాసహకరించారు.

## రహదారులపై ఆక్రమణలు తొలగించాలి

**- దుకాణదారులకు సీఐ వెంకటేశ్వర్లు సూచన**

ప్రజాభూమి, సిద్దవటం:



రహదారికి ఇరువైపులా ఉన్న అడ్డంకులు, ఆక్రమణలను తొలగించి ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని సీఐ వెంకటేశ్వర్లు దుకాణదారులకు సూచించారు. శనివారం సాయంత్రం మండలంలోని భాకరాపేట, మాధవరం గ్రామాల్లో రహదారుల వెంట ఉన్న దుకాణాలను పరిశీలించి యజమానులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రహదారులకు అడ్డంగా దుకాణాలు ఏర్పాటు చేయడం వల్ల వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడటంతో పాటు ప్రమాదాలకు అవకాశం ఉంటుందని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా దుకాణాల ముందు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. హైవే రోడ్డుపై ఉన్న డాబా హోటళ్లను రాత్రి 10 గంటలలోపు మూసివేయాలని, నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే కొంతమంది ద్విచక్ర వాహనదారులు కిరాణా దుకాణాల వద్ద వాహనాలను నిలిపివేయడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోందని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సుబ్బరామచంద్ర, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## ఏర్పేడు లో నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్ బ్రిడ్జి దగ్గర

**- రాత్రివేళ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణికులు...**

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.



తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం ఇటీవల నూతనముగా నిర్మించిన ఏర్పేడు నుంచి వెంకటగిరి వెళ్లే వైపు ఫ్లైఓవర్ బ్రిడ్జి దగ్గర ప్రయాణికులు ఇబ్బంది అంతా ఇంతా కాదు పొద్దున్నుంచి సాయంత్రం 6 గంటల వరకు అటు ఎండ ప్రభావం ఉన్న, వర్షం ప్రభావం ఉన్న అక్కడే నిలబడి బస్సుల కోసం ఆటోలు కోసం వేచి ఉండాల్సిందే కనీసం నిలబడుకోవడానికి నీడగా ప్రత్యామ్నాయ షెడ్డును కూడా ఏర్పరచకుండా ఫ్లైఓవర్ బ్రిడ్జిని ఓపెన్ చేయడం జరిగింది. ఈ సమస్య ఒక ఎత్తు అయితే సాయంత్రం 6 గంటలు దాటిన తర్వాత ఒక్క ఎల్‌ఈడి బల్బు కూడా అమర్చకుండా ప్రయాణికులు చిట్ట చీకటిలో నిలబడాల్సిన పరిస్థితి ఈ ఏర్పేడు మండలంలో కళ్ళ కట్టినట్టుగా చూడవచ్చు అయితే దీనిపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, ఇది ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్యమా లేకపోతే రాజకీయ నాయకులు పట్టించుకోకపోవడం అనే విమర్శలు ప్రజల్లో తీవ్ర చర్చనీయాంశం అవుతుంది, అయితే ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని రాత్రి వేళలో ఇక్కడ లైట్లు అమర్చాలని ప్రజలు కోరుకుంటున్నారు, అదేవిధంగా పగటిపూట ఎండలో నిలబడడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రత్యామ్నాయంగా ఒక షెడ్డు ఏర్పాటు చేయాలని ఇక్కడ విచ్చేసి ప్రయాణికులు చిన్న బిడ్డలు కావచ్చు పెద్దవాళ్ళు కావచ్చు ప్రతి ఒక్కరు కూడా ఇబ్బందులు లేకుండా ఉండుటకు ముఖ్యంగా బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## బిఎల్ఎ2 బీజేపీ కార్యకర్తలకు నూతన ఓటర్ల జాబితాలు పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి
శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తి పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ నూతన ఓటర్ల జాబితాలను బూత్ లెవెల్ ఏజెంట్లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ ఓటర్ల సౌకర్యం దృష్టిలో పెట్టుకుని పోలింగ్ బూత్ ల సంఖ్యను 294 నుంచి 319కి పెంచడం జరిగింది. సార్ రెండవ దశ కార్యక్రమంలో వి ఎల్ ఓ లతో కలసి "అర్హత ఉన్న నూతన ఓటర్ నమోదు, అర్హత లేని ఓటర్ తొలగింపు, తప్పులున్న ఓటర్ సరిచేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఎల్ఎ 2 లకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ తమ తమ ఓటును సరిచేసుకొనుటకు ఈ ఓటర్ జాబితాల ఆధారంగా అర్హులైన వారు ఓటరుగా నమోదయ్యేలా చూడాలని బూత్ కమిటీ సభ్యులకు, కార్యకర్తలకు, నాయకులకు కోలా ఆనంద్ దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు, అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్, జిల్లా ఉపాధ్యక్షులు, అసెంబ్లీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, మండల అధ్యక్షులు వేడం కృష్ణయ్య, భాగితి వెంకటేష్, నరేష్, రాష్ట్ర కిషన్ మోర్చా కుప్ప ప్రసాద్, జిల్లా మహిళామోర్చా అధ్యక్షురాలు శ్రీమతి ప్రజ్ఞా శ్రీ, ఉపాధ్యక్షురాలు రామ్ ఉమా సింగ్, సీనియర్ నాయకులు సొట్ట సుకుమార్, జీవి అమర్నాథ్, కన్నా వెంకటేశ్వర్లు, నాగలాపురం గోవర్ధన్, పుణ్యం ఢిల్లీకుమార్ రెడ్డి, మద్దు వాసుయాదవ్, పుచ్చకాయల రమేష్ యాదవ్, ఇమ్మిడిశెట్టి మోహన్, ఫ్లెక్సీ కృష్ణారెడ్డి, తానికొండ్ల భరత్ నాయుడు, నిడిగింటి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గాజుల మన్యం ఇండస్ట్రియల్ ఏరియాలో గంజాయి పరీక్షలు నిర్వహణ

ప్రజా భూమి ప్రతినిధి-రేణిగుంట:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర (డి, జి, పి)హరిష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు పర్యవేక్షణలో జిల్లాలో గంజాయి మరియు పోలీస్ శాఖ విస్తృత చర్యలు చేపడుతుంది. మాదక ద్రవ్యాల నివారణే లక్ష్యంగా తనిఖీలు మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా అనుమానిత ప్రాంతాలలో బయోటెక్ టెస్ట్ కిట్ల ద్వారా గంజాయి వినియోగాన్ని గుర్తించేందుకు ప్రత్యేక పరీక్షలు నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం రేణిగుంట సబ్ డివిజన్ పరిధిలోని గాజుల మన్యం ఇండస్ట్రియల్ ఏరియా లో ఉన్న (పీవోసీఎల్)కంపెనీలో ప్రత్యేక గంజాయి పరీక్షలు నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగాన్ని ప్రారంభ దశలోనే గుర్తించి నివారించడం, పరిశ్రమల పరిసరాలలో మాదకద్రవ్యాల వినియోగాన్ని అవకాశం లేకుండా చేయడం లక్ష్యంగా ప్రత్యేక పరీక్షలు చేపట్టారు. మాదక ద్రవ్యాల నిర్మూలనలో పోలీసుల చర్యలతో పాటు ప్రజలు భాగస్వామ్యం కూడా అత్యంత కీలకమని ముఖ్యంగామాదకద్రవ్యాలకు యువతదూరంగా ఉండేలా నిరంతరం అవగాహన కల్పించడంతోపాటు వినియోగం మరియు సరఫరాని అరికట్టేందుకు ప్రత్యేక నిఘా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట డిఎస్పి వై.శ్రీనివాసరావు,గాజుల మన్యం సీఐ ఎం.మంజునాథరెడ్డి ఎస్సై. హరీష పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# హక్కుల పరిరక్షణకు ఐక్య ఉద్యమమే మార్గం

- కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలి - ఉపాధి హామీ బలోపేతం చేయాలి
- రైతులకు గిట్టుబాటు ధర, కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను ఏకం చేసిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తి మరోసారి ప్రజా ఉద్యమాలకు ప్రేరణగా మారుతోంది. కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసనకు సిద్ధమవుతున్నాయి. కార్మికుల హక్కులను హరించే విధానాలను ఉపసంహరించు కోవాలని, కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని, రైతులకు పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, కౌలు రైతులకు రుణ సౌకర్యం కల్పించాలని, ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుండా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు వారి జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. కనీస వేతనాన్ని రూ.26 వేలుగా నిర్ణయించి అన్ని రంగాల్లో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, అమెరికాతో ప్రతిపాదిత స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని ఉపసంహరించుకోవాలని, రైతులు పండించిన పంటలకు ఉత్పత్తి వ్యయంపై అదనంగా 50 శాతం కలిపి గిట్టుబాటు మద్దతు ధర ప్రకటించాలని, కౌలు రైతులకు కూడా బ్యాంకుల ద్వారా పంట రుణాలు అందించాలని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీగా పథకాన్ని బలోపేతం చేసి సంవత్సరానికి తగినంత పనిదినాలు కల్పించడంతో పాటు రోజుకు రూ.600 కనీస వేతనం చెల్లించాలని, పట్టణ ప్రాంతాల్లో కూడా ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని, విద్యుత్, ఆర్టీసీ, మున్సిపాలిటీలు, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రైవేటీకరణ విధానాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నారు.



**కార్మికుడి చెమటకు కనీస విలువ ఇవ్వాలి -జెడ్పి శ్రీనివాసులు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు**

కార్మికుల శ్రమతోనే దేశ ఆర్థిక వ్యవస్థ ముందుకు సాగుతున్నప్పటికీ వారి కనీస అవసరాలను తీర్చే స్థాయిలో వేతనాలు లేకపోవడం బాధాకరమన్నారు. కార్మికులకు నెలకు కనీసం రూ.26 వేల వేతనం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులకు రక్షణ కల్పించే విధంగా ఉన్న చట్టాలను బలహీనపరిచే విధానాలను వ్యతిరేకించాలని అన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసి కార్మికులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం, సామాజిక భద్రత, పని ప్రదేశాల్లో రక్షణ కల్పించాలని కోరారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల పరిస్థితి మరింత దయనీయంగా ఉందని, వారికి కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సామాజిక భద్రతా ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్మికుల సమస్యలను కేవలం కార్మికుల సమస్యలుగా చూడకుండా సమాజ సమస్యగా గుర్తించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

**ఉపాధి హామీని నిర్వీర్యం చేయొద్దు - ప్రవీణ్‌కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి**

గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయ పనులు లేని సమయంలో గ్రామీణ పేద కుటుంబాలకు ఉపాధి హామీ పథకం ఎంతో కీలకంగా నిలుస్తోందని తెలిపారు. పథకానికి నిధులు పెంచి, పనిదినాలు విస్తరించడంతో పాటు రోజుకు రూ.600 కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామాలకే పరిమితమైన ఉపాధి సమస్యలు పట్టణ ప్రాంతాల్లోనూ తీవ్రంగా ఉన్నాయని, అందువల్ల పట్టణ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఉపాధి లేక వలసలు వెళ్లాల్సిన పరిస్థితిని నివారించేందుకు ప్రభుత్వాలు స్థానికంగా ఉపాధి అవకాశాలను కల్పించాలని కోరారు.

**రైతు బతకాలంటే గిట్టుబాటు ధర తప్పనిసరి- హరి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి**

రైతు పండించిన పంటకు సరైన ధర లభించకపోతే ఎంతటి వ్యవసాయ విధానాలు ఉన్నా ప్రయోజనం ఉండదన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులు, యంత్రాల అద్దెలు, సాగునీరు తదితర వ్యవసాయ వ్యయాలు గణనీయంగా పెరిగాయని తెలిపారు. పంటల ఉత్పత్తి ఖర్చులపై అదనంగా 50 శాతం కలిపి మద్దతు ధరను నిర్ణయించాలని డిమాండ్ చేశారు. మద్దతు ధర ప్రకటించడమే కాకుండా రైతు పండించిన పంటకు ఆ ధర లభించేలా ప్రభుత్వ మార్కెట్ వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు. కౌలు రైతులు కూడా వ్యవసాయ రంగంలో కీలక భాగస్వాములేనని, భూమి తమ పేరుపై లేకపోవడం వల్ల బ్యాంకు రుణాలు, పంట బీమా, ఇతర వ్యవసాయ ప్రయోజనాలు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కౌలు రైతులకు బ్యాంకు రుణాలు అందేలా ప్రత్యేక చర...

# సీడ్‌బాల్స్‌తో పచ్చదనం పెంపునకు శ్రీకారం

**2 లక్షల విత్తన బంతులు చల్లిన.... -ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సి గౌతమి**

ప్రజాభూమి శింగనమల



శింగనమల మండలంలోని సలకం చెరువు గ్రామ పరిసర ప్రాంతాలు, పల్లకొండ సర్వే నంబర్ 30/319, ఉరకొండ, ఇరువెందలకాంత చెరువు ప్రాంతాల్లో అటవీశాఖ ఆధ్వర్యంలో భారీగా సీడ్‌బాల్స్ చల్లే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 2 లక్షల సీడ్‌బాల్స్‌ను ఆయా ప్రాంతాల్లో విస్తృతంగా చల్లారు.ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సి గౌతమి అన్నారు ఈ సందర్భంగా ఫారెస్ట్ శిక్షణ ఆఫీసర్ సి గౌతమి మాట్లాడుతూ మండలం సలకంచెరువు గ్రామ ఊరకొండ పరిసర ప్రాంతాలలో సీతాఫలం, రావి, జివ్వి, చింత, వెలగ, కానుగ, వేప తదితర వివిధ రకాల వృక్ష జాతులకు చెందిన విత్తనాలతో తయారు చేసిన సీడ్‌బాల్స్‌ను అటవీ ప్రాంతాలు, ఖాళీ ప్రదేశాల్లో చల్లారు. వర్షాకాలంలో విత్తనాలు మొలకెత్తి మొక్కలుగా అభివృద్ధి చెందేలా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు.అడవుల విస్తీర్ణాన్ని పెంచడం, జీవ వైవిధ్యాన్ని పరిరక్షించడం, పర్యావరణ,సమతుల్యతను కాపాడటమే సీడ్‌బాల్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. స్థానిక పరిస్థితులకు అనుకూలమైన వివిధ వృక్ష జాతులను పెంచడం ద్వారా భవిష్యత్‌లో పచ్చదనం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ కేశవరాజు ఉపాధి కూలీలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఆన్‌లైన్ రవాణా సంస్థలను రద్దు చేయాలి -ఏఐటియుసి డిమాండ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలో ఆటో డ్రైవర్ల ఉపాధిని దెబ్బతీస్తున్న ర్యాపిడో, ఓలా, ఉబర్ వంటి ఆన్‌లైన్ రవాణా సంస్థల కార్యకలాపాలను రద్దు చేయాలని ఏఐటియుసి నాయకులు డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువత ఫైనాన్స్‌లో ఆటోలు కొనుగోలు చేసి వాటిపైనే ఆధారపడి కుటుంబాలను పోషించుకుంటున్నారని, అలాంటి కార్మికుల పొట్ట కొట్టే విధానాలను సహించేది లేదని స్పష్టం చేశారు. హిందూపురం రైల్వే స్టేషన్ ఆటో యూనియన్ వద్ద శనివారం ఏఐటియుసి ఆటో యూనియన్ తాలూకా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏఐటియుసి జిల్లా గౌరవాధ్యక్షులు బండి ఆనంద్‌రాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టి పల్లి వినోద్‌కుమార్, జిల్లా కోశాధికారి డి.బాబు హాజరై మాట్లాడారు. ఆటో డ్రైవర్లు వాహనాలను ఫైనాన్స్‌లో తీసుకుని, రోజువారీ వచ్చే ఆదాయంతో వాయిదాలు చెల్లిస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలిపారు. ఇప్పటికే పెట్రోల్, డీజిల్ ధరలు, వాహనాల నిర్వహణ ఖర్చులు, ఫైనాన్స్ వాయిదాల భారంతో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో ర్యాపిడో, ఓలా, ఉబర్ వంటి ఆన్‌లైన్ సంస్థలు రంగంలోకి రావడంతో సంప్రదాయ ఆటో డ్రైవర్లకు ప్రయాణికులు తగ్గిపోయి ఆదాయం పడిపోతోందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికంగా ఆటోలను నడుపుతూ జీవనం సాగిస్తున్న కార్మికుల ఉపాధికి భరోసా కల్పించాల్సిన ప్రభుత్వం, నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు నిర్వహించే సంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆన్‌లైన్ రవాణా సంస్థలను రద్దు చేయాలనే డిమాండ్‌తో మంగళవారం ఏఐటియుసి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించాలని సమావేశంలో తీర్మానించారు. ఆర్‌అండ్‌బీ బంగ్లా నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అధికారులకు తమ డిమాండ్లను తెలియజేయనున్నట్లు తెలిపారు. ఆటో డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి తాలూకా కార్యదర్శి మారుతిరెడ్డి, ఆటో యూనియన్ అధ్యక్షులు సమీవుల్లా, కార్యదర్శి నౌషాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ కమల్‌భాష, ఉప ప్రధాన కార్యదర్శి జియావుల్లా, ఉపాధ్యక్షులు అన్సర్, రహతుల్లా, సహాయ కార్యదర్శులు హరుణ్, ఫజులు తదితరులు పాల్గొన్నారు.



# డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి

- ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి
- ఇడుపులపాయ వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు పోతిరెడ్డి మహేష్

ప్రజాభూమి, వేంపల్లె



డీఎస్సీ నోటిఫికేషన్‌ను వెంటనే విడుదల చేయాలని కోరుతూ పులివెందులలో నిర్వహించిన వైసీపీ కార్యక్రమానికి శనివారం ఇడుపులపాయ గ్రామం నుంచి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, నిరుద్యోగ యువత తరలివెళ్లారు. జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి ఆదేశాల మేరకు ఇడుపులపాయ గ్రామ పంచాయతీ వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు పోతిరెడ్డి మహేష్ ఆధ్వర్యంలో పలువురు పులివెందులకు బయలుదేరారు. డీఎస్సీ నోటిఫికేషన్‌ను వెంటనే విడుదల చేయడంతోపాటు ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని పోతిరెడ్డి మహేష్ డిమాండ్ చేశారు. నోటిఫికేషన్ విడుదలలో జాప్యం చేయకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పోతిరెడ్డి మహేష్ విజ్ఞప్తి చేశారు.

# ప్రజల ముంగిట్లోనే సంక్షేమం -టిడిపి సమన్వయకర్త పావులూరి శ్రీనివాసరావు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

కూటమి ప్రభుత్వం రెండేళ్ల సుపరిపాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల ముంగిటకే తీసుకెళ్లడంతో పాటు, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుస్తున్నామని టిడిపి సమన్వయకర్త పావులూరి శ్రీనివాసరావు తెలిపారు. శనివారం సంతేబిదనూ రులో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమం లో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తిచేసుకున్న సందర్భంగా గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల యోగక్షేమా లను అడిగి తెలుసుకున్నారు. కుటుంబాల అవసరాలు, స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యల ను తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, మౌలిక వసతుల సమస్యలు, ప్రజలకు అత్యవసరంగా అవసరమైన పనుల వివరాలను నాయకులు సేకరించారు. ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లి సంబంధిత అధికారుల ద్వారా పరిష్కరించేందుకు కృషి చేస్తామని శ్రీనివాసరావు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కేవలం ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయడం మాత్రమే కాకుండా, వాటి అమలు క్షేత్రస్థాయిలో ఎలా ఉందో తెలుసుకోవడం, ప్రజల అభిప్రాయాలను నేరుగా స్వీకరించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. గ్రామస్థులు తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి సమన్వయంతో పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పీఏ బాలాజీ, హిందూపురం రూరల్ మండల కన్వీనర్ హెచ్.ఎన్. రాము, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆశ్వర్థరెడ్డి, స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## - పోలీస్‌స్టేషన్ పరిసరాల్లో మొక్కలు నాటిన సిబ్బంది

## - ఎస్సై. తిరుపాల్ నాయక్



ప్రజాభూమి, వేంపల్లె

పర్యావరణ పరిరక్షణతో పాటు పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వేంపల్లె ఎస్సై. తిరుపాల్ నాయక్ అన్నారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్ పరిసరాల్లో పోలీస్‌స్టేషన్ సిబ్బందితో కలిసి వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎస్సై తిరుపాల్ నాయక్ మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించడంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం కోసం విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటికి క్రమం తప్పకుండా నీరు అందిస్తూ సంరక్షణ బాధ్యత తీసుకోవాలని సూచించారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలు తమ ఇళ్ల పరిసరాలు, కార్యాలయాలు, ప్రభుత్వ స్థలాల్లో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# న్యాయవాదుల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందాలి -షటిల్ టోర్నమెంట్ ప్రారంభంలో జూనియర్ సివిల్ లిఖిల్ రెడ్డి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



న్యాయవాదులు, కోర్టు సిబ్బందిలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు పరస్పర స్నేహభావాన్ని బలోపేతం చేసేందుకు క్రీడలు దోహదపడతాయని జూనియర్ సివిల్ జడ్జి లిఖిల్ రెడ్డి పేర్కొన్నారు. హిందూపురం బార్ అసోసియేషన్, జ్యుడీషియల్ టీం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన షటిల్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి స్వయంగా షటిల్ మ్యాచ్‌లో పాల్గొని విజయం సాధించారు. దీంతో న్యాయవాదులు, కోర్టు సిబ్బందిలో ఉత్సాహం నెలకొంది. విధి నిర్వహణలో నిత్యం ఒత్తిడికి గురయ్యే న్యాయవాదులు, సిబ్బందికి ఇలాంటి క్రీడా కార్యక్రమాలు మానసిక ఉల్లాసాన్ని కలిగించడంతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఉపయోగపడతాయని ఆయన అన్నారు. హిందూపురం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో సీనియర్, జూనియర్ న్యాయవాదులతో పాటు మహిళా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తం సుమారు 16 జట్లు పోటీల్లో పాల్గొని హోరాహోరీగా తలపడ్డాయి. మహిళల విభాగంలో మమత--సౌజన్య జట్టు ఫైనల్లో విజయం సాధించి విజేతగా నిలిచింది. పురుషుల విభాగంలో శివశంకర్--సాయినంది జట్టు ఫైనల్లో గెలుపొందింది. జ్యుడీషియల్ టీం రెండో రన్నరప్‌గా నిలిచింది. టోర్నమెంట్‌లో క్రీడాకారులు ప్రతిభను ప్రదర్శిస్తూ ఆద్యంతం ఉత్కంఠభరితంగా పోటీ పడ్డారు. న్యాయ నిర్ణేతగా ఇందాద్ వ్యవహరించారు. న్యాయవాదులు, కోర్టు సిబ్బంది క్రీడల్లో పాల్గొనడం ద్వారా పరస్పర సాన్నిహిత్యం, స్నేహపూర్వక వాతావరణం మరింత బలపడుతుందని బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుదర్శన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుదర్శన్, ఈ. రాజశేఖర్, కళావతి, సిద్ధు, శ్రీనివాస్ రెడ్డి, ఏజీపీ రామచంద్రప్ప తదితరులు సహకరించారు. ఏపీపీ గోపాలకృష్ణ భోజన సౌకర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో అంజన్నకు విశేష పూజలు



ప్రజాభూమి,సింహాద్రిపురం

సింహాద్రిపురం గ్రామంలో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వేకువజామునే స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి ఆకు పూజ తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి శనివారం ,మంగళవారం భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో మూడవరోజు రిలే నిరాహార దీక్ష...

# డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు

ప్రజాభూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి టౌన్




డీఎస్సీ 2025 నియామకాల్లో జరిగిన తీవ్ర అక్రమాలపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం గారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,2024 ఎన్నికల్లో గెలిచిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు మొదటి సంతకం 'మెగా డీఎస్సీ' అంటూ 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తున్నామని హడావుడి చేశారు.కానీ తీరా చూస్తే, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఆ పోస్టులను అంగట్లో సరుకుల్లా పంచిపెట్టారు.మరి ముఖ్యంగా స్పోర్ట్స్ కోటాలో కనీసం పతకాలు సాధించకపోయినా, 'ఛాంపియన్స్' పేరుతో టీడీపీ కార్యకర్తలకు ఉద్యోగాలు ఇచ్చారు.కనీసం ఇంటర్ కూడా పాస్ అవ్వని వారికి నకిలీ సర్టిఫికేట్లతో స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగాలు కట్టబెట్టడం అత్యంత దారుణం.అర్హత ఉన్నవారికి డీఎస్సీ ఉద్యోగాలు ఇవ్వాలనేదే మా ప్రధాన డిమాండ్ అంతేగానీ ఉన్నవారిని తొలగించాలన్నది మా ఉద్దేశం కాదు.గతంలో మన జగనన్న పాలనలో సచివాలయ వ్యవస్థ ద్వారా ఒక్క చిన్న పొరపాటు కూడా జరగకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా ప్రభుత్వ ఉద్యోగాలు అందించాం.కానీ నేడు అర్హత లేని వారిని ఉపాధ్యాయులుగా కూర్చోబెడితే మన పిల్లల భవిష్యత్తు అంధకారమవుతుంది.డీఎస్సీ నియామకాల్లో జరిగిన ఈ కుంభకోణంపై సిబిఐ విచారణ జరిపించాలి ..బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాం. 2024 ఎన్నికల సమయంలో చదువుకున్న నిరుద్యోగులకు నెలకు 3,000 ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు.గత 2014లోనూ 2,000 ఇస్తామని చెప్పి, 2019 ఎన్నికల 4 నెలల ముందు తూతూ మంత్రంగా ఇచ్చి మోసం చేశారు.నేడు రాష్ట్రంలో ఉన్న 20 లక్షల మందికి పైగా నిరుద్యోగులకు ఉన్నారు.20 లక్షల నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి నెలకు 60 కోట్లు అలాగే సంవత్సరానికి 720 కోట్లు అలాగే ఈ రెండున్నర సంవత్సరాలకు గాను దాదాపు 2000 కోట్లు నిరుద్యోగ భృతి ఎప్పుడు ఇస్తారో సమాధానం చెప్పాలి. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నవానుదేవ నాయుడు,ఎంపీపీ నిర్మలమ్మ,జెడ్పిటిసి సంధ్య, పగడాల రాజు, రత్నం రెడ్డి,శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు గంగారి రమేష్, అత్తురూ హరి ప్రసాద్ రెడ్డి, రేణిగుంట టౌన్ ప్రెసిడెంట్ ప్రభాకర్,ఏర్పేడు ఇన్చార్జి గున్నేరి కిషోర్ రెడ్డి, తదితర నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాబ్ నోటిఫికేషన్ కాదు - జాబ్ లూటిఫికేషన్

**డీఎస్సీపై లోకేష్ రాజీనామా చేయాలి - వైకాపా డిమాండ్**

**సింహాద్రిపురం వైకాపా మండల అధ్యక్షుడు దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి**

ప్రజాభూమి,పులివెందుల




ఇది జాబ్ నోటిఫికేషన్ కాదు, జాబ్ లూటిఫికేషన్ అంటూ సింహాద్రిపురం మండల వైకాపా అధ్యక్షుడు దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మండిపడ్డారు. పులివెందు లలో వైకాపా ఆధ్వర్యంలో 3వ రోజు జరుగుతున్న రిలే నిరాహార దీక్షకు తొండూరు మండల ఇంచార్జ్ వైయస్ మదనమోహన్ రెడ్డి మద్దతు తెలిపారు. దివంగత సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి దీక్ష చేస్తున్న డీఎస్సీ అభ్యర్థులకు సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని, నిరుద్యోగులకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. స్పోర్ట్స్ కోటాలో తమకు నచ్చిన వారికి ఉద్యోగాలు ఇచ్చారని,కష్టపడి చదివిన వారిని మోసం చేశారన్నారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రూ.3000 నిరుద్యోగ భృతి, ఫీజు రీయింబర్స్‌మెంట్, పెన్షన్లు, ఆరోగ్యశ్రీ అంశాల్లో ప్రభుత్వం హామీలు నిలబెట్టుకోలేదన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, మాజీ కౌన్సిల్ కౌన్సిలర్ కోడి రమణ,కనక,పద్మనాభరెడ్డి,మాజీ డైరెక్టర్ అంబకపల్లె నారాయణస్వామి, అంబకపల్లె బాబు రెడ్డి,వైకాపా సోషల్ మీడియా ఇన్చార్జి కొంగనపల్లి విజయ్ కుమార్,కలందర్,ఆర్టీసీ జయరాం,మాజీ కౌన్సిలర్ నాగరాజు శ్రీరాములు,దాసరి చంద్రమౌళి,అంజనప్ప,మల్లి,వెంకటపతి పద్మనాభరెడ్డి,రవి తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

జనరల్

ఆదివారం, ఆగష్టు 09, 2026 **12**




# విజయ డెయిరీపై మాట్లాడే అర్హత పేర్ని నానికి లేదు

**రాష్ట్ర గౌడ కార్పొరేషన్ ఛైర్మన్, టీడీపీ కృష్ణాజిల్లా అధ్యక్షుడు వీరంకి వెంకట గురుమూర్తి ధ్వజం**

**స్వచ్ఛంద రాజీనామాను రాజకీయం చేయడం దారుణం'అమూల్' కోసం స్థానిక డైరీలను ముంచింది YCP కాదా?**

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

విజయ డెయిరీ ఛైర్మన్ మార్పు వ్యవహారంలో మాజీ మంత్రి పేర్ని నాని చేస్తున్న వ్యాఖ్యలు పూర్తిగా రాజకీయ కుట్రతో కూడుకున్నవని, ఆయనకు విజయ డెయిరీ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ ఛైర్మన్, TDP కృష్ణాజిల్లా అధ్యక్షుడు వీరంకి వెంకట గురుమూర్తి నిలదీశారు. శనివారం మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.ప్రజాక్షేత్రంలో వీరంకి గురుమూర్తి లేవనెత్తిన ప్రధానాంశాలు:స్వచ్ఛంద రాజీనామాకే మా ప్రాధాన్యం: చలసాని ఆంజనేయులు గత ఏడేళ్లుగా విజయ డెయిరీ ఛైర్మన్‌గా అత్యంత సమర్థవంతంగా సేవలు అందించారు. మరొకరికి అవకాశం కల్పించాలనే సద్భావనతో ఆయన స్వచ్ఛందంగానే పక్కకు తప్పుకున్నారు. ఇది పూర్తిగా పార్టీ అంతర్గత వ్యవహారమని, ఇందులో పేర్ని నాని వేలు పెట్టాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.'అమూల్' కోసం స్థానిక రైతులను ముంచింది మీరు కాదా?: YCP పాలనలో పక్క రాష్ట్రానికి చెందిన 'అమూల్' డెయిరీ ప్రయోజనాల కోసం ఏపీలోని సహ కార డైరీలను నిర్వీర్యం చేసిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. రైతుల నుంచి బలవంతపు పాల సేకరణ చేపట్టి, లక్ష లీటర్ల సామర్థ్యం ఉన్న ఒంగోలు డైరీని సర్వనాశనం చేసిన చరిత్ర YCP దేనని విమర్శించారు.ఆరోపణలు చేస్తే ఊరుకోం: హెరిటేజ్‌కు లాభాలు చేకూర్చడానికే విజయ డెయిరీని దెబ్బతీస్తున్నారంటూ పేర్ని నాని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, అసలు ఆయన హయాంలో పాల ఉత్పత్తిదారులకు ఏం మేలు చేశారో ముందు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం విజయ డెయిరీని మరింత బలోపేతం చేసి రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు.రాజకీయ పబ్బం గడుపుకునే యత్నం:ఈ సమావేశంలో కృష్ణాజిల్లా TDP ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ మాట్లాడుతూ, చలసాని రాజీనామాను వివాదాస్పదం చేసి రాజకీయ ప్రయోజనం పొందాలని చూస్తే రైతులు, ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. నాటకాలకు స్వస్తి చెప్పి వాస్తవాలు మాట్లాడాలని సూచించారు.ఈ విలేకరుల సమావేశంలో TDP జిల్లా అధికార ప్రతినిధి కోస్తా మురళీకృష్ణ, పార్టీ కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల పరిశుభ్రతకు మరింత ప్రాధాన్యం

**స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ్)పై జిల్లా స్థాయి వర్క్‌షాప్**

**ఘన-ద్రవ వ్యర్థాల నిర్వహణపై అధికారులకు అవగాహన**

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:






స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ్) కార్యక్రమం అమలు, గ్రామీణ పారిశుధ్యం, ఘన-ద్రవ వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల అధికారులకు విజయవాడలో జిల్లా స్థాయి వర్క్‌షాప్ నిర్వహించారు. విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ వర్క్‌షాప్‌కు కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన డీడీఓలు, డీఎల్‌పీఓలు, ఎంపీడీఓలు, డిప్యూటీ ఎంపీడీఓలు, పంచాయతీ కార్యదర్శులు గ్రేడ్-I నుంచి గ్రేడ్-V వరకు అధికారులు, సిబ్బంది హాజరయ్యారు. ప ంచాయ తీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అదనపు కమిషనర్ ఎం. సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వర్క్‌షాప్‌లో స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ్) లక్ష్యాలు, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ, ఘన-ద్రవ వ్యర్థాల సమర్థవంతమైన నిర్వహణ, కార్యక్రమాల అమలు, పర్యవేక్షణ తదితర అంశాలపై అధికారులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో కృష్ణా జిల్లా ప్రజా పరిషత్ కార్యనిర్వహణాధికారి డాక్టర్ జె. అరుణ, కృష్ణా జిల్లా పంచాయతీ అధికారి ఎం. ధనలక్ష్మి, ఎన్టీఆర్ జిల్లా పంచాయతీ అధికారి సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛత, పారిశుధ్య ప్రమా ణాలను మరింత మెరుగుపరచడంతో పాటు, స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ్) కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన గ్రామాల నిర్మాణానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు.

# రైజ్ రెక్కలతో మహిళల విజయ విహంగం

**- విజయవంతంగా నడుస్తున్న పారిశ్రామిక యూనిట్లు**

**- గ్రామీణ ఇంక్యుబేషన్ సెంటర్‌గా ఎదుగుతున్న ప్రత్యేక కేంద్రం**

**- శిక్షణ కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు, జాబ్‌మేళాల నిర్వహణ**

**- 5 వేల మందికి చేరువైన రైజ్ కేంద్రం కార్యకలాపాలు**

**- ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త దార్శనికత దిశగా అడుగులు**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**




ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

మహిళల్లో దాగిఉన్న వ్యాపార నైపుణ్యాలను వెలికితీసి, వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే దిశగా రైజ్ కేంద్రం విశేషంగా కృషిచేస్తోందని.. గ్రామీణ ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘాల మహిళలకు అవసరమైన శిక్షణ, మార్గదర్శకత్వం, సాంకేతిక సహకారం, మార్కెటింగ్ అవకాశా లను అందిస్తూ రైజ్ కేంద్రం ఒక ప్రత్యేక గ్రామీణ ఇంక్యుబేషన్ సెంటర్‌గా ఎదుగుతోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.శనివారం ఇబ్రహీం పట్నం మండలం, గుంటుపల్లి రైజ్ కేంద్రంలో జరిగిన సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌పోను కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. రైజ్ కేంద్రం చేయూతతో ఏర్పాటుచేసిన పారిశ్రామిక యూనిట్ల ఉత్పత్తులతో ఏర్పాటుచేసిన 27 స్టాళ్లను పరిశీలించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధన దిశగా చేస్తున్న ప్రయాణంలో గౌరవ ముఖ్యమంత్రి దార్శనికత అయిన ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త మైలురాయిని చేరుకునేందుకు రైజ్ కేంద్రం కీలక ముందడుగా నిలుస్తోందన్నారు. ఈ కేంద్రంలో ప్రతిరోజూ శిక్షణ కార్యక్రమాలతో పాటు ప్రతి శనివారం వర్క్‌షాప్‌లు, ఎప్పటికప్పుడు జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ విధంగా ఇప్పటికే 30 వర్క్‌షాప్‌లు నిర్వహించామని.. అయిదువేల మంది మహిళలకు చేరువయ్యామని తెలిపారు.

వీరిలో ఇప్పటికే చాలామంది పారిశ్రామిక యూనిట్లు ఏర్పాటుచేసి విజయవంతంగా ముందుకెళ్తున్నా రన్నారు.ఆలోచన నుంచి ఆచరణ వరకు: రైజ్ కేంద్రం ద్వారా మహిళలు తమలోని నైపుణ్యా లను ఉపాధి అవకాశాలుగా మలుచుకునేలా ప్రోత్సహించడంతో పాటు, చిన్నస్థాయి వ్యాపా రా లను అభివృద్ధి చేసుకునేందుకు అవసరమైన సహకారం అందిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ చెప్పారు. మైక్రో, మినీ ఫుడ్ ప్రాసెసింగ్, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ వంటివాటిలో స్వయం ఉపాధి నుంచి పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతున్న మహిళల విజయాలు మరింత మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయని పేర్కొన్నా రు. మహిళలు ఉద్యోగాల కోసం ఎదురుచూసే స్థాయి నుంచి, ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగేలా రైజ్ కేంద్రం దోహదపడుతోందని అన్నారు.

మహిళల ఆర్థిక సాధికారత.. కుటుంబ ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడంతో పాటు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందని తెలిపారు. స్థానికంగా లభించే వనరులు, నైపుణ్యాలు, మహిళల సామర్థ్యాలను సద్వినియోగం చేసుకుని విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్, బ్రాండింగ్‌పై దృష్టిసారించేలా చేస్తున్నట్లు తెలిపారు. శిక్షణ పొందిన మహిళలకు బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథ కాలు, మార్కెట్ అవకాశాలతో అనుసం ధానం కల్పిస్తూ వారి యూనిట్లు స్థిరంగా అభివృద్ధి చెందేలా రైజ్ తోడ్పాటునందిస్తున్నట్లు వివరించారు. సమాజంలో పారిశ్రామికరంగంలో విజయవంతంగా ముందుకెళ్తున్న ఎందరో మహిళలు మార్గదర్శులుగా వ్యవహరిస్తూ పీ4 స్ఫూర్తిని చాటిచెబుతున్నారని, రిసోర్స్ పర్స న్స్‌గా సేవలందిస్తున్నారని వివరించారు. ఏఐ వంటి ఆధునిక సాంకేతిక తపైనా: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతికత వినియోగంపైనా శిక్షణ ఇచ్చి, నైపుణ్యాలు అభివృద్ధి చేసి మహిళలు మంచి ఉద్యోగాలు పొందడం రైజ్ కేంద్రం విజయానికి ప్రతీక అని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ఓఎన్‌డీసీ), ఎఫ్ఎస్ఎస్ఏఐ సర్టిఫికేషన్ తదితరాలపైనా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరికీ ఒక నైపుణ్యం ఉండాలి.. ఆ నైపుణ్యం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన రైజ్ కేంద్రానికి నీతి ఆయోగ్ కూడా మద్దతిస్తోందన్నారు. స్థానిక శాసనస భ్యులు, ఎంపీ కూడా ఈ కేంద్రానికి చేయూతనందిస్తున్నారని.. డీఆర్‌డీఏ, మెప్మా తదితర శాఖ సమన్వయంతో ఈ కేంద్రాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు చేస్తున్న కృషిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్హతలతో సంబంధం లేకుండా ఔత్సాహిక మహిళలు ఎవరైనా ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, డీపీఎం ఎ.శ్రీనివాసరావు, రైజ్ మేనేజర్ బి.తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సేవాభావం అభినందనీయం

**సిద్ధార్థ మెడికల్ కాలేజీకి రూ.75 లక్షల విలువైన 15 అత్యాధునిక వైద్య పరికరాల విరాళం**

**విద్యార్థులు, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పూర్వ విద్యార్థుల సహకారం**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



సిద్ధార్థ మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థులు తమ మాతృ సంస్థపై ఉన్న మమకారంతో విద్యార్థులు, రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో రూ.75 లక్షల విలువైన 15 అత్యాధునిక వైద్య పరికరాలను విరాళంగా అందించిన కార్యక్రమానికి శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ మాట్లాడుతూ, తాము విద్యనభ్యసించిన మాతృసంస్థకు పూర్వ విద్యార్థులు తిరిగి సేవలందించడం అభినందనీయమని అన్నారు. సమాజానికి ఉపయోగపడే విధంగా వైద్య పరికరాలను విరాళంగా అందించడం ద్వారా పూర్వ విద్యార్థులు తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారని కొనియాడారు. అత్యాధునిక పరికరాలు ఆసుపత్రిలో అందుబాటులోకి రావడం వల్ల వైద్య సేవలను మరింత ఆధునీకీకరించడంతో పాటు, రోగులకు వేగవంతమైన, సురక్షితమైన వైద్య సేవలు అందించేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ముఖ్యంగా రక్త మార్పిడి సేవల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వల్ల రోగులకు సురక్షితమైన, నాణ్యమైన సేవలు అందించేందుకు అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు. సిద్ధార్థ మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థులు మొత్తం రూ.75 లక్షల విలువైన 15 అత్యాధునిక వైద్య పరికరాలను ఆసుపత్రికి అందజేశారు. వీటి ద్వారా ఆసుపత్రి లో వైద్య సేవల సామర్థ్యం మరింత పెరగడంతో పాటు, రోగులకు అవసరమైన సమయంలో నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు.ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఘునందన్, సిద్ధార్థ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.వై. రావులు మాట్లాడుతూ విరాళంగా అందించిన పరికరాల్లో 'స్టెరైల్ కనెక్టింగ్ డివైజ్' అత్యంత ప్రాధాన్యత కలిగినదని వైద్యులు తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలకు అవసరమయ్యే కొద్దిపాటి రక్తాన్ని కూడా తక్కువ మోతాదులో, అత్యంత సురక్షితమైన పద్ధతిలో సరఫరా చేసేందుకు ఈ పరికరం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వెల్లడిం చా రు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇలాంటి పరికరా లు చాలా తక్కువ ప్రాంతాల్లో మాత్రమే అందుబా టులో ఉన్నాయని తెలిపారు. సిద్ధార్థ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో ఈ పరికరం అందుబాటులోకి రావడం వల్ల చిన్నారులతో పాటు అవసరమైన ఇతర రోగులకు కూడా రక్త మార్పిడి సేవలను మరింత సురక్షితంగా అందించేందుకు వీలు కలుగుతుందని పేర్కొన్నారు. ఆధునిక జెల్ టెక్నాలజీ ఆధారిత పరికరాల వినియోగం ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ మంది రోగులకు రక్త సంబంధిత సేవలు అందించేందుకు వీలవుతుందని అధికారులు తెలిపారు. రక్త అనుకూలత పరీక్షలు, రక్త మార్పిడి ప్రక్రియలో ఈ సాంకేతికత కీలకంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. గత ఆరు నెలల కాలంలో సుమారు 6 వేల మంది రోగులకు రక్తం సరఫరా చేసినట్లు తెలిపారు. ఆధునిక పరికరాలు అందుబాటులోకి రావడంతో భవిష్యత్తులో మరింత వేగంగా, సురక్షితంగా రక్త మార్పిడి సేవలను అందించేందుకు అవకాశం ఏర్పడుతుందని వివరించారు. పూర్వ విద్యార్థుల సహకారంతో అందుబాటులోకి వచ్చిన ఆధునిక వైద్య పరికరాలు ఆసుపత్రిలోని వైద్య సేవల నాణ్యతను మరింత పెంచేందుకు దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులకు ఆధునిక వైద్య సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడంతో పాటు, రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు ఇవి ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఘునందన్, సిద్ధార్థ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.వై.రావు, పూర్వ విద్యార్థుల సంఘం సెక్రటరీ డాక్టర్ అమన్న, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అనిత, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రంజిత తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంత ప్రజల వైద్య సేవల్లో నూతన శకం

**కురుపాంలో రూ.3 కోట్లతో 50 పడకల సీహెచ్‌సీ ప్రారంభం**

**ఆసుపత్రిలో ఆహ్లాదకర వాతావరణం ఉండాలి**

**రోగులకు మెరుగైన వైద్య సేవలతో పాటు సమయపాలన పాటించాలి**

**మన్యం జిల్లా ఇన్చార్జి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

ప్రజాభూమి ప్రతినిధి,కురుపాం:

మూరుమూల గిరిజన ప్రాంతమైన కురుపాంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించిన 50 పడకల నూతన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ) భవనాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ, జిల్లా ఇంఛార్జ్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ముఖ్య అతిథిగా హాజరై శనివారం ప్రారంభించి ప్రజల కు అంకితం చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మంత్రి అచ్చెన్నాయుడు నూతన ఆసుపత్రి భవనాన్ని, అందుబాటులోకి వచ్చిన వైద్య సదుపాయాలను పరిశీలించారు. వైద్యులు, వైద్య సిబ్బంది, అధికారులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న



సేవలపై వివరాలు తెలుసుకున్నారు. కేవలం ఒక వైద్యుడు, ఒక స్టాఫ్ నర్సుతో అప్‌గ్రేడెడ్ పబ్లిక్ హెల్త్ సెంటర్‌గా ప్రారంభమైన కురుపాం ఆసుపత్రి నేడు రూ.3 కోట్ల వ్యయంతో 50 పడకల ఆధునిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా అభివృద్ధి చెందడం గిరిజన ప్రాంత ప్రజలకు ఎంతో ప్రయోజనకరమని మంత్రి అచ్చెన్నా యుడు పేర్కొన్నారు.మారుమూల ప్రాంతాల నుంచి వైద్యం కోసం వచ్చే గిరిజనులు, పేదలు, గర్భిణులు, అత్యవసర బాధితులకు వైద్యులు, సిబ్బంది కుటుంబ సభ్యుల్లా భావించి గౌరవప్రదంగా, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని మంత్రి సూచించారు. రోగులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు వైద్యులు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఆదేశించారు.ఆసుపత్రికి వచ్చే రోగులకు ఆహ్లాదకరమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని, ఆసుపత్రి ప్రాంగణం ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్‌కు మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. గిరిజన ప్రాంత ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ కావాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి, ట్రైకార్ బోర్డు మెంబర్ పువ్వల లావణ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పి. విజయలక్ష్మి, జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డా. జి. నాగభూషణ రావు, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డా. టి. జగన్మోహ నరావు, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఇంజనీరింగ్ విభాగ సిబ్బంది, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మంగినపూడి బీచ్‌ను 'వరల్డ్ క్లాస్' పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దుతాం

**మచిలీపట్నంలో 63 అడుగుల భారీ మట్టి గణపతి పనులను పరిశీలించిన మంత్రి కొల్లు రవీంద్ర**

**స్వయంగా గుర్రపు స్వారీ, బైక్ రైడింగ్ చేస్తూ సందడి చేసిన మంత్రిస్థానిక వ్యాపారులు, పర్యాటకులతో నేరుగా ముచ్చటించి సమస్యల సేకరణ**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా



మంగినపూడి బీచ్‌ను ఆంధ్రప్ర దేశ్‌లోనే అత్యుత్తమ, సుందరమైన పర్యాటక రత్నంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. మచిలీపట్నం బీచ్‌లో విస్తృతంగా పర్యటించిన ఆయన, రాబోయే వినాయక చవితి ఉత్స వాల ఏర్పాట్లను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.ముఖ్య విశేషాలు & ప్రాధాన్యతలు: 63 అడుగుల ఆధ్యా త్మిక ఆకర్షణ: వినాయక చవితి సందర్భంగా బీచ్‌లో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న 63 అడుగుల భారీ మట్టి గణపతి విగ్రహంతో పాటు ఉపాలయాల పనులను మంత్రి పరిశీలించారు. భక్తులు, పర్యాటకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.జనంలో మంత్రి – పర్యాటకులతో ఆత్మీయ భేటీ: బీచ్‌లోని సందర్శకులతో ఆత్మీయంగా ముచ్చ టించిన మంత్రి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. పర్యాటకుల సలహాల మేరకు బీచ్‌లో మరిన్ని ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి తెస్తా మని హామీ ఇచ్చారు.స్థానిక ఉపాధికి పెద్దపీట: ఫొటో గ్రాఫర్లు, గుర్రపు స్వారీ నిర్వాహకులు, చిరుతిళ్ల వ్యాపా రుల సమస్యలను నేరుగా విని, పర్యాటకం ద్వారా స్థానికులకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు పెరిగేలా చర్యలు తీసుకుంటామని భరోసానిచ్చారు.జనంతో మమేకం: మంత్రి స్వయంగా గుర్రపు స్వారీని ఆస్వాదించడమే కాకుండా, మోటార్ బైక్‌పై బీచ్ తీరంలో పర్యటిస్తూ అక్కడ ఉన్న ఆహ్లాదకరమైన వాతావరణాన్ని పరిశీలించారు.రాష్ట్రం నలుమూలల నుంచి పర్యాటకులను ఆకర్షించేలా మంగినపూడి బీచ్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకువస్తామని, ప్రభుత్వం ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించిందని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు ఈ కార్యక్రమంలో మంత్రి వెంట మోటమర్రి బాబా ప్రసాదు, టౌన్ పార్టీ అధ్యక్షులు లోగిశెట్టి స్వామి కొనకల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.




Printed by MK PUBLICATIONS AND OFFSET PRINTERS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at visakhapatnam and published at D. No.k31-27-31/3,oppsite pavanpublic school,duvvada station road,kurmnnapalem, visakhapatnam, editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1888.cell:9502116677.

# డిఎస్సీ అక్రమాలపై సిబిఐతో విచారణ చేపట్టాలి

## 3వ రోజు రిలే నిరాహార దీక్షలో వైసిపి ఇన్చార్జి సూర్యప్రకాష్.



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

2005 డిఎస్సీ నియామక ప్రక్రియలో జరిగిన అక్రమాలపై సిబిఐతో విచారణ చేపట్టి న్యాయం చేయాలని రామచంద్రపురం వైసిపి కోఆర్డినేటర్ పిల్లి సూర్య ప్రకాష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం రామచంద్రపురం పట్టణంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మూడో రోజు చేరుకుంది. ఈ దీక్షా శిబిరంలో రామచంద్రపురం పట్టణం, గంగవరం మండల వైఎస్సార్సీపీ నాయకుల రిలే నిరాహార దీక్ష చేపట్టి శిబిరంలో పాల్గొన్నారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు నియోజకవర్గ వైఎస్సార్సీపీ కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ దీక్షల్లో రామచంద్రపురం టౌన్ మాజీ చైర్మన్, మాజీ వైస్ చైర్మన్లు, మాజీ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, గంగవరం మండల జడ్పీటీసీ, ఎంపీపీలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యువజన, విద్యార్థి విభాగాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పిల్లి సూర్యప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో డీఎస్సీ-2025 నియామక ప్రక్రియలో చోటుచేసుకున్న అక్రమాలపై సమగ్ర సీబీఐ విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని కోరారు.

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రజా సమస్యలను విస్మరిస్తూ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వైఎస్సార్సీపీ తీవ్రంగా ఖండిస్తుందని, ప్రజల హక్కులు, సంక్షేమం మరియు భవిష్యత్తు కోసం పార్టీ నిరంతరం పోరాడుతుందని పిల్లి సూర్యప్రకాష్ స్పష్టం చేశారు. ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించే వరకు వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో ఉద్యమాలు కొనసాగుతాయని ఈసందర్భంగా పేర్కొన్నారు..

# ప్రతి అర్జీకి పరిష్కారం: మంత్రి వాసంశెట్టి సుభాష్

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం



ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించేందుకు "ప్రజా దర్బార్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. శనివారం రామచంద్రపురంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి మంత్రి అర్జీలు స్వీకరించారు. ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పింఛన్లు, రోడ్ల నిర్మాణం, తాగునీటి సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, ఉపాధి అవకాశాలు తదితర అంశాలపై మొత్తం 34 అర్జీలు అందాయి. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించిన మంత్రి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా వారి సమస్యలు ఒకే వేదికపై పరిష్కారం పొందేలా ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజాసేవ అనే మూడు ప్రధాన లక్ష్యాలతో ముందుకు సాగుతోందన్నారు. ప్రజల కష్టాలు తెలుసుకోవడం మాత్రమే కాకుండా వాటికి శాశ్వత పరిష్కారాలు చూపించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని చివరి దశ వరకు పర్యవేక్షిస్తూ, అర్హులందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేస్తూ వేగవంతమైన చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. ప్రజా దర్బార్ ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకురావడంతో పాటు త్వరితగతిన పరిష్కారం పొందుతున్నారని, ఇది ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తోందని మంత్రి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల వద్దకే పాలన అనే లక్ష్యంతో ముందుకు సాగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిద ప్రాంతం నుంచి వచ్చిన అర్జీదారులు కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు

కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం కలిదిండి గ్రామంలో ఈ నెల 10వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా ముందస్తు ఏర్పాట్లను శనివారం ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి మంత్రి పార్థసారధి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండు హెలిప్యాడ్ , అగ్రికల్చర్ మార్కెటు కమిటీ కార్యాలయం ప్రక్కన ఖాళీస్థలంలో ప్రజావేదిక, అగ్రికల్చర్ మార్కెటు కమిటీ కార్యాలయం క్యాడరు మీటింగు సభాస్థలి, తదితర ప్రాంతాలను మంత్రి పరిశీలించారు. రాష్ట్ర మంత్రితో పాటు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్, ఎమ్మెల్యే డా.కామినేని శ్రీనివాస్, బడేటి రాధాకృష్ణయ్య (చంటి), ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేశ్వరరావు, ముఖ్యమంత్రి భద్రతా అధికారులు, జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీన కలిదిండి మండలంలో "మీ భూమి-మీహక్కు' రాజముద్రతో రూపొందించిన పట్టదారు పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొంటారన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్రంలోని ఏ గ్రామం పర్యటించినా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పట్ల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. గత పాలకులు రాష్ట్రంలో అభివృద్ధి లేకుండా విధ్వంసం సృష్టించారన్నారు. రాష్ట్రంలో అందరి సంక్షేమం, అన్ని ప్రాంతాలు అభివృద్ధి, సుపరిపాలన అందిస్తామని హామీ ఇచ్చి ఆ దిశగానే రాష్ట్ర ప్రభుత్వం ముందుకువెళుతుందన్నారు. రెవెన్యూ శాఖలో చేసిన విధ్వంసం కారణంగా దానిని పునరుద్ధరించడానికి ఇన్ని నెలలు పట్టిందని, ప్రజలు ఆస్తులకు భరోసా, ప్రజలు జీవితాలకు విశ్వాసం కల్పించాలన్న కారణంగా రెవెన్యూ రికార్డులను ప్రక్షాళన చేస్తున్నామని తెలిపారు. గత పాలకులు మీఆస్తిపై వారి బొమ్మలు వేసుకున్నారని, ఆస్తిమీది, ఫోటో ఆయనది అన్నారు. సరిహద్దు రాళ్లపై కూడా ఆయన బొమ్మ చెక్కించుకున్నారని, 77 ఏళ్ల చరిత్రలో ఇలాంటి వ్యక్తిని ఎప్పుడూ చూడలేదని అన్నారు. 2019-24 మధ్య జరిగిన వ్యవహారాలు కారణంగా పెద్ద ఎత్తున భూవివాదాలు వచ్చాయని, మేము అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలు నుంచి వచ్చిన అర్జీల్లో ఎక్కువ శాతం భూ సమస్యలేనని అన్నారు. అందుకే శాశ్వతంగా భూసమస్యల్ని పరిష్కారం చేసి భూమిని హక్కుగా మీకు కల్పించాలనే ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు.



గతపాలకులు ల్యాండు టైటిలింగు యాక్టు ద్వారా బెదిరించి మీ ఆస్తుల్ని కాజేయాలని చూశారని, మేము అధికారంలోకి వస్తూనే ఆ చట్టాన్ని రద్దుచేసి మీకు న్యాయం చేశామని అన్నారు. సచివాలయం లోనే భూమి రికార్డులకు సంబంధించిన వివరాలను సరిచేసుకునే అవకాశాన్ని కూడా స్వర్ణవార్డు, స్వర్ణ గ్రామ కార్యాలయాల్లో చేసుకోవచ్చునని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వ అధినేత జగన్మోహన్ రెడ్డి అన్ని వ్యవస్థలను చిన్నాభిన్నం చేశారని, ముఖ్యమంత్రి చంద్రబాబు అపార అనుభవంతో అతి తక్కువ సమయంలో గాడిలో పెడుతున్నారని అన్నారు. అమరావతి, పోలవరం, రాష్ట్రంలో వివిధ నీటి ప్రాజెక్టులు, పెట్టుబడులు, పరిశ్రమలు స్థాపనలు నిరంతరం ముఖ్యమంత్రి ఎంతో శ్రమిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో పట్టాదారు పాసుపుస్తకాలు వారి బొమ్మలు వేసుకుని రూ 400 కోట్లు వృధా చేశారని తెలిపారు. కైకలూరు నియోజకవర్గంలో 22(ఏ) క్రింద 3,850 ఎకరాలకు మోక్షం కలిగిందని, ఎంతో మంది ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇందులో స్వాతంత్ర సమర యోధులు, ప్రజలు, రైతులు తమకు జరిగిన లబ్దిని ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలియజెప్పడానికి, కార్యక్రమం విజయవంతం చేయడానికి ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు.

# కీ.శే.మండలి శతజయంతి స్మారక సాహితీ సభ నిర్వహణ అభినందనీయం

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలకొల్లులో శ్రీ కృష్ణదేవరాయ సాంస్కృతిక విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో కీ.శే.మండలి శతజయంతి స్మారక సాహితీ సభ ఘనంగా జరిగింది. దేశభాషలందు తెలుగు లెస్స అంటూ., తెలుగు భాష గొప్పదనాన్ని ఎలుగెత్తి చాటిచెప్పిన శ్రీ కృష్ణ దేవరాయల 518 వ పట్టాభిషేకం సందర్భంగా తెలుగు జాతిరత్న, దివిసీమ గాంధీ కీ.శే.మండలి వెంకట కృష్ణారావు శతజయంతి స్మారక వేడుక నిర్వహించడం అంటే తెలుగు భాష కు, రాయలు రచించిన ఆముక్త మాల్యాద మహా కావ్యానికి, పట్టాభిషేక మహోత్సవం పాలకొల్లులోజరుగుతున్నట్లు సంతోషంగా ఉందని ఆంధ్రప్రదేశ్ నాటక పరిషత్‌ల సమాఖ్య అధ్యక్షులు బుద్దాల వెంకట రామారావు సాహితీ ప్రియుల హర్షధ్వనుల మధ్య ప్రస్తుతించారు. పాలకొల్లు తృవటపల్లి సత్యవతి మెమోరియల్ లయన్స్ కమ్యూనిటీ హాల్ నందు శ్రీ కృష్ణ దేవరాయ సాంస్కృతిక విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన సాహితీ సభ, సాంస్కృతిక ప్రతిభా సత్కారాల కార్యక్రమానికి ముఖ్యఅతిధిలు గా సంస్థ గౌరవ అధ్యక్షులు, యు కె ఎస్ సి గవర్నర్ పెనుమాక రామమోహన రావు, వీరవాసరం నాటక కళా పరిషత్ అధ్యక్షులు గుండా రామకృష్ణ, ఆంధ్ర సారస్వత్ ఉపాధ్యక్షులు కడిమిళ్ల వరప్రసాద్ శతావధాని, సంస్కార భారతి జిల్లా అధ్యక్షులు సివివి సత్యనారాయణ



మూర్తి ముఖ్య వక్తలుగా భీమవరం విశ్రాంత తెలుగు పండితులు కలిగొట్ల గోపాలశర్మ, కళారంజని నాటక పరిషత్ అధ్యక్షులు జవ్వాది ధాశరధి శ్రీనివాస్ లు మాట్లాడుతూ... విజయనగర సామ్రాజ్యము కీ.శ.1336 నుండి 1665 వరకు ఎందరో రాజులు పరిపాలించినా 1509 నుండి 1529 వరకు పరిపాలించిన ఓటమిఎరుగని విజేత, సాహితీ సమరాంగాణ సార్వభౌముడు శ్రీ కృష్ణదేవరాయలు ఎనలేని కిర్తికెక్కారని, అలాగే మాజీ మంత్రివర్యులు, నిరాడంబర ప్రజా నాయకుడు, ప్రపంచంచం లో వున్న తెలుగు భాషభిమానులు అందరిని ఏకం చేసి 1975 ప్రపంచ తెలుగు మహాసభలకు సారద్యం వహించి విజయవంతం చేసి తెలుగు భాషకు, తెలుగు వారికి గౌరవాన్ని చేకూర్చిన తెలుగు జాతిరత్న, దివిసీమ ప్రజల గుండెల్లో కొలువైవున్న, కీ. శే. మండలి వెంకట కృష్ణారావు గారి శత జయంతి స్మారక సాహితీ సభ శ్రీ కృష్ణ దేవ సాంస్కృతిక విజ్ఞాన కేంద్రం పాలకొల్లు లో నిర్వహించడం అభినందనీయ మని కొనియాడారు. ఈ సభకు అధ్యక్షత వహించిన సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు యర్రంశెట్టి వెంకట రత్నం మాట్లాడుతూ....చారిత్రక మహనీయులను గౌరవించడం, పూజించడం, స్మరించడం మన తెలుగు వారి సంప్రదాయంఅని, చరిత్రలో మరుగున పడిన చారిత్రక సత్యాలను పరిశోదించడం మన భాద్యతని, ఆచరిత్రక సత్యాలను వెలికితీసి భవితరాలకు, సమాజానికి తెలియజెప్పడం....సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో అసమానతలు లేని సమసమాజ నిర్మాణానికి అవగాహన కల్పించడమే మా ధ్యేయం అని.... మండలి వారి శతజయంతి వేడుక ప్రభుత్వ పండుగగా నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కు హృదయ పూర్వక ధన్యవాదములు అని నిండు సభలో తెలియజేశారు. ముఖ్య అతిధులు, అభిమానులు మండలి వారి స్మారక సాహితీ సభలో ... రాయల విగ్రహానికి, మండలి వారి చిత్ర పటానికి పూలమాలలతో... ఘనంగా నివాళులు సమర్పించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగం గా అందరూ విద్యార్థినులు తో " భువనవిజయం " సాహితీ రూపకం, ప్రజా గాయకులు చైతన్య ప్రసాద్ అభ్యుదయ గీతాలు, నాట్యచార్యులు ప్రసాద్, పాలేశ్వరి గార్ల కూచిపూడి నృత్య ప్రదర్శనలు సభికులను రంజింపజేసాయి.

కళాకారులందరిని గౌరవ అధ్యక్షులు పెనుమాక రాంమోహన రావు, సంగీనీడి వెంకట రంగారావు, కామిశెట్టి అయ్యప్పనాయుడు ఘనంగా సత్కరించారు. సమాజానికి విశిష్ట సేవలంధించిన డా. పెద్దిభోట్ల లక్ష్మీనారాయణ, వంగా నరసింహారావు, మేడికొండ శ్రీనివాసరావు చౌదరి, పెన్మత్స సత్య నారాయణరాజు (బాబు శ్రీ ) డా. మల్లుల జ్ఞానేశ్వరి సురేష్, తటవర్తి సుధాకర్, డా. చిన పెద్దిరాజు కోలాటి లకు ఘనంగా ప్రతిభా సత్కారించి, జ్ఞాపికలు అందించారు. సంస్థకార్యదర్శి కొమ్ముల మురళీ కృష్ణ స్వాగతం పలుక గా కోశాధికారి జక్కంపూడి మదన్ వందన సమర్పణ చేసారు.

ఈకార్యక్రమంలో... సంస్థ సభ్యులు కటారి నాగేంద్ర, అడ్డాల వాసుదేవరావు, గణేష్ణ రవి, విటాకుల రమణ, కానూరి ప్రభాకర్,చినిమిల్లి శ్రీనివాస్, గంధం యేసుపాదం,నవతా భాస్కరరావు, డా.చవాకుల నరేష్, ఇనుకొండ శేషాద్రి, యర్రంశెట్టి సృజన, శిద్దిరెడ్డి శైలజా రాణి, తోట గాయత్రీ,తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ శ్రేణుల ఆధ్వర్యంలో మాజీ రాజ్యసభ సభ్యులు బోస్ పుట్టినరోజు వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

మాజీ రాజ్యసభ సభ్యులు, సీనియర్ వైసిపి నాయకులు పిల్లి సుభాష్ చంద్రబోస్ పురస్కరించుకుని రామచంద్రపురం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కుమారులు రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జ్ శ్రీ పిల్లి సూర్య ప్రకాష్ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొని సుభాష్ చంద్రబోస్‌కి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారు.

## సకాలంలో టీకాలతో చిన్నారులకు వ్యాధుల నుంచి రక్షణ

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ప్రాణాంతక వ్యాధుల నుంచి చిన్నారులను రక్షించేందుకు వైద్యుల సూచనల మేరకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని సగ్గూరు ప్రాథమిక వైద్యశాల వైద్యురాలు సూచించారు. శనివారం సగ్గూరు ప్రాథమిక వైద్యశాల పరిధిలో నిర్వహించిన టీకాల కార్యక్రమాన్ని ఆకస్మి కంగా తనిఖీ చేసి, మాతా శిశు సంరక్షణ కార్డులను పరిశీలించారు. చిన్నారులకు నిర్ణీత వయ సులో టీకాలు అందుతున్నాయా లేదా తల్లులను అడిగి తెలుసుకున్నారు. వేసిన ప్రతి టీకా వివరాలను మాతా శిశు సంరక్షణ కార్డులో నమోదు చేస్తారని తెలిపారు. సగ్గూరు ప్రాథమిక వైద్యశాల పరిధిలోని గ్రామాల్లో ప్రతి నెల బుధ, శనివారాల్లో షెడ్యూల్ ప్రకారం టీకాల కార్యక్రమం జరుగుతుందని, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇదే కార్యక్రమం ఈదర ప్రాథమిక వైద్యశాల పరిధిలోని బొద్దనపల్లి, ఆగిరిపల్లి ప్రాథమిక వైద్యశాల పరిధిలోని నెక్కలం గొల్లగూడెం, అడవినెక్కలం గ్రామాల్లో నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శాంతకుమారి, విజయ,జోషి, ఏఎన్ఎంలు కృష్ణకుమారి, సుహాసిని, సత్యవతి, ఆరోగ్య కార్యకర్త స్వర్ణలత, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి కోసం రోడ్డెక్కిన కృష్ణా డెల్టా రైతులు.

-రైతు సంఘం ఆధ్వర్యంలో కొత్తూరులో రైతుల రాస్తారోకో.




ప్రజాభూమి ప్రతినిధి-పెదపాడు.

సాగునీటి కోసం కృష్ణా డెల్టా రైతాంగం రోడ్డెక్కారు.. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పెదపాడు మండలం కొత్తూరులో పెదపాడు,దెందులూరు,ఏలూరు మండలాల కృష్ణా డెల్టా రైతులు, కౌలు రైతులు పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. సాగునీరు ఇచ్చి పంటలు సాగు చేసుకునే అవకాశం కల్పించాలంటూ నినాదాలు చేశారు. రాస్తారోకోతో ట్రాఫిక్ స్తంభించింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె. శ్రీనివాస్ మాట్లాడుతూ ఏలూరు జిల్లా పరిధిలోని కృష్ణా డెల్టా ఆయకట్టు భూములకు గోదావరి జలాలు అందించే అవకాశం ఉన్నా ప్రభుత్వం,అధికారులు నిర్లక్ష్యం చేయడం తగదని విమర్శించారు. కృష్ణా డెల్టా ఆయకట్టు భూములకు గోదావరి జలాలు అందించాలని డిమాండ్ చేశారు. గోదావరి ప్రధాన కాలువకు అదనపు జలాలు విడుదల చేసి పోణంగి పుంత కాలువ ద్వారా ఏలూరు రూరల్ మండలం కృష్ణా డెల్టాకు 10 వేల ఎకరాలకు, పెదపాడు మండలం ఆయకట్టు భూములకు తూర్పు లాకులు వద్ద మోటార్లు పెట్టి తోడి సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దెందులూరు మండలం సీతంపేట ఛానల్ కు గోదావరి జలాలు మళ్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణా డెల్టా రైతులు ఆవాల మోహన రావు, పల్లపోతు రెడ్డియ్య, బండి శ్రీనివాసరావు, తలారి జయరాజు, శలా సూరిబాబు, పంది వెంకటేశ్వరరావు, కడిమి సాంబశివరావు, చెడుగొండి సూర్యనారాయణ, ఆవాల వరప్రసాద్, శనగల సత్యనారాయణ, అలుగులు హనుమంతరావు, మల్లవరపు రాంబాబు, కడిమి రాజు, గోపాల వెంకటేశ్వరరావు, బాల్ద ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అద్లెటిక్ పోటీల్లో రెండో స్థానంలో నిలిచిన రామచంద్రపురం డిగ్రీ కళాశాల విద్యార్థిని లోవలక్ష్మి.

-పలువురు ప్రసన్నసలు అభినందనలు.

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.



ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామచంద్రపురం లో డిగ్రీ మూడవ సంవత్సరం చదువుతున్న జి.లోవ లక్ష్మి అమరావతి ఛాంపియన్ షిప్ తూర్పుగోదావరి జిల్లా స్థాయిలో రాజమండ్రిలో నిర్వ హించిన అథ్లెటిక్ పోటీల్లో రెండవ స్థానంలో నిలిచిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.చిట్టి బాబు తెలియజేశారు. ఈ మేరకు ఆయన శనివారం ప్రకటన విషయం తెలియజేస్తూ విద్యార్థు లను చదువుతోపాటు ఆటల్లో కూడా ముందుండే విధంగా తయారు చేయడంలో కళాశాల ఉంటుందని ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని తెలియజేశారు. పిజికల్ డైరెక్టర్ పి.నూకరాజు ఈనెల రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీల్లో, షార్ట్ పుట్లో పాల్గొనడానికి అర్హత సాధించిందని ఆనందా న్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థిని ఫిజికల్ డిపార్ట్మెంట్ ఇంచార్జ్ టి .శ్రీనివాస్ రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ .శ్రీనివాస్ , సీనియర్ అధ్యాపకులు డాక్టర్ ఎన్వి. రమణ , అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

# ప్రజాభూమి

జనరల్ 14

ఆదివారం 9 ఆగస్టు 2026


## రోడ్లపై గోవుల సంచారం.. వాహనదారులకు ఇక్కట్లు

### ఇష్టారాజ్యంగా పశువులను వదిలేస్తున్న పెంపకందారులు.. చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల విజ్ఞప్తి



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి గ్రామంలోని ప్రధాన రహదారులు, మెయిన్ బజార్‌లో గోవులు, పశువులు విచ్చలవిడిగా సంచరిస్తుండటంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశువుల పెంపకందారులు వాటిని ఇష్టారాజ్యంగా రోడ్లపై వదిలివేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు గోవులను తప్పించుకునే క్రమంలో అదుపుతప్పి కిందపడటంతో గాయపడిన సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. రద్దీగా ఉండే మెయిన్ బజార్‌లో పశువులు రోడ్లపై అడ్డంగా నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోందని గ్రామస్తులు తెలిపారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని రోడ్లపై పశువులను వదిలే పెంపకందారులపై పంచాయతీ అధికారులు తగిన చర్యలు తీసుకుని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## తోటపల్లిలో గడపగడపకు తెలుగుదేశం



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలం తోటపల్లిలో మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశాలతో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు నక్కనబోయిన వేణు ఆధ్వర్యంలో ఆరేపల్లి శ్రీనివాసరావు గడపగడపకు తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి, ఉపాధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆరేపల్లి సాయికృష్ణ మరియు పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఏలూరు ఆటోనగర్ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి.

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా



ఏలూరులో గుర్తుతెలియని వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య సంఘటనను పోలీసులు గుర్తించారు. మృతుని వివరాల కోసం ఏలూరు పోలీసుల విచారణ చేపట్టారు. ఈ సంఘటన ఏలూరు ఆటో నగర్ ప్రాంతంలో జరిగింది.అనుమానాస్పద మృతిగా పోలీసులు గుర్తించారు.మృతుని వయస్సు సుమారు 30 నుండి 40 సంవత్సరాలు ఉండవచ్చు.ఘటన స్థలం ఏలూరు ఆటో నగర్ సమీపంలోని మురుగు కాల్వ వద్ద ఉన్న చెట్టుకు ఉరివేసుకుని



మృతి చెందారు.మృతునికి సంబంధించిన ఏవైనా వివరాలు తెలిసిన వారు వెంటనే సంప్రదించవలసిన ఫోన్ నెంబర్‌లు ఏలూరు రూరల్ ఎస్ఐ 944079 6636. సీఐ, ఏలూరు వన్ టౌన్ 9440796604 తెలపాలన్నారు.

## బాలల భవిష్యత్తుకు ఆధ్యాత్మిక శిక్షణ




ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లిలోని శ్రీ గరికపాటి పిరమిడ్ ధ్యాన మందిరంలో ప్రతి ఆదివారం ఉదయం 10 నుంచి 11 గంటల వరకు చిన్నారులకు ఉచిత ధ్యాన శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లలకు నీతి కథలు, మనోనడత, ఆత్మస్థైర్యం తదితర అంశాలపై శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ చిన్నారులను ఈ కార్యక్రమంలో పాల్గొనేలా ప్రోత్సహించాలని నిర్వాహకులు కోరారు.

## మాతృభూమిపై మమకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం

- విదేశాల్లో ఉన్నా సొంత గ్రామాన్ని మరువని ప్రవాసులు.
- 97 మందికి ఉచిత కంటి శస్త్రచికిత్సలు





ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

కీర్తిశేషులు ఖండభట్టు సీతారామరాజు, కృష్ణంరాజు, చిన్న కృష్ణంరాజు జ్ఞాపకార్థం వారి కుటుం బ సభ్యులు, బంధుమిత్రులు సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కృష్ణంరాజు కుమారుడు ఖండభట్టు శేషసాయి, అమెరికాలోని ఎన్నారై మిత్రబృందం సహకారంతో చెన్నై శంకర నేత్రా లయ కంటి వైద్యశాల ఆధ్వర్యంలో ఆగిరిపల్లి మండలం నరసింగపాలెం గ్రామంలో జూలై 30వ తేదీ నుంచి శనివారం వరకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో సుమారు 200 మంది కంటి పరీక్షలు చేయించుకోగా, వారిలో 97 మందికి ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు నిర్వహించి, అవసరమైన వారికి కంటి అంతర్గత కటకాలు, కంటి అద్దాలు, మం దులు అందించారు. శస్త్రచికిత్సలకు వచ్చిన వారికి ఉచిత భోజన సదుపాయాన్ని కూడా నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులైన విజయలక్ష్మి ప్రసూన, ఆరుష భట్టు శ్రీవాణి, శ్రీగిరి గంగాధర్ తదితర కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమ పూర్వీకుల జ్ఞాప కార్థం సొంత గ్రామ ప్రజలకు ఉపయోగపడేలా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనం దంగా ఉందన్నారు. విదేశాల్లో నివసిస్తున్నప్పటికీ నరసింగపాలెం గ్రామంతో తమ అనుబంధా న్ని కొనసాగిస్తూ, మాతృభూమిని మరువకుండా గ్రామ ప్రజల ఆరోగ్యానికి అండగా నిలవడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఖరీదైన కంటి వైద్యం భారం కాకుండా ఉచితంగా శస్త్రచికిత్సలు, కంటి అద్దాలు, మందులు అందించ డం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు. తమ పూర్వీకుల జ్ఞాపకాలను సేవా కార్యక్ర మాల ద్వారా చిరస్థాయిగా నిలుపుతున్న ఖశీడభట్టు కుటుంబ సభ్యులు వారి మిత్రబృందరానికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు

## ఏలూరు జిల్లాలో
## జలధార జలహారతి కార్యక్రమం వివరాలు ముఖ్యమంత్రికి తెలియజేసిన జిల్లా కలెక్టర్.

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా



ఏలూరు జిల్లాలో జలధార-జలహారతి కార్యక్ర మం ద్వారా 184. 19 కోట్ల రూపాయలతో 1943 పనులు చేపట్టి 1939 పనులు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు తెలిపారు. జలధార-జలహారతి కార్యక్రమంపై రాష్ట్ర సచివాలయం నుండి శనివారం సంబం ధిత శాఖల కార్యదర్శులతో కలిసి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో ముఖ్యమం త్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమం త్రి నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ జలధార-జలహారతి కార్యక్రమం రాష్ట్రంలో 100 రోజులలో విజయవంతంగా పూర్తిచేసి, జలసంరక్షణ పనులు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమం 100 రోజులకె పరిమితం కాకుండా నిరంతర ప్రక్రియ లాగా కొనసాగా లన్నారు. జలసంరక్షణ కు తీసుకోవలసిన మరిన్ని చర్యలను జలవనరుల శాఖ ద్వారా అధ్యయనం చేసి, ఇరిగేషన్ శాఖ నిధులతో పనులు చేపట్టాలన్నారు. త్రాగునీటి వనరులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ఈ సందర్భంగా కలిదిండిలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలన అనంతరం కలిదిండి ఎంపిడిఓ కార్యాలయం నుండి జూమ్ కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఏలూరు జిల్లాలో చేపట్టిన పనుల ప్రగతిని ముఖ్యమం త్రికి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో గతంలో గ్రామీణ ఉపాధిహామీ పథకం ప్రస్తుతం విభిజి రామ్ జి కార్యక్రమంలో జలధార-జలహారతి కార్యక్రమంలో 1912 పనులు సిఎస్ఆర్ నిధుల ద్వారా 31 పనులు మొత్తం 1943 పనులకుగాను 1939 పనులు పూర్తిచేశామ న్నారు. సాగునీటి వినియోగదారుల సంఘాల ద్వారా 91. 67 కోట్ల రూపాయలతో 378 ఓ అండ్ పనులు చేపట్టామన్నారు. వీటిలో 634 మైనర్ ఇరిగేషన్ చెరువులు పునరుద్ధరణ పనులు, 403 ఫీడర్ చానెల్స్ లో పూడిక తీత పనులు, 866 మైనర్ కెనాల్స్ మరమ్మత్తులు , సీఎస్ఆర్ నిధుల ద్వారా 33 పనులు చేపట్టామన్నారు. వీటి ద్వారా జిల్లాలోని కాల్వలు, చెరువులు, నీటి వనరులలో నీటి నిల్వ సామర్థ్యం పెరిగిందన్నారు.డ్వామా పీడీ కె. వి. సుబ్బారావు, ఇరిగేషన్ శాఖాధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.

## గిరిజనుల అభివృద్ధి, సంస్కృతికి అద్దం పట్టేలా ప్రదర్శన స్టాళ్లు

ప్రజాభూమి ప్రతినిధి-పార్వతీపురం



గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానంతో పాటు వారి అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లు ఆకట్టుకున్నాయి. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా పార్వతీపురంలో ఏర్పాటు చేసిన వివిధ ప్రభుత్వ శాఖల ప్రదర్శన స్టాళ్లను రాష్ట్ర వ్యవసాయ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, రాష్ట్ర మహిళా, శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణితో కలిసి ప్రత్యేకంగా సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు వివిధ శాఖల స్టాళ్లను ఆసక్తిగా పరిశీలించి, గిరిజన ప్రాంతాల్లో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గిరిజనుల ఆర్థిక, సామాజిక అభివృద్ధితో పాటు వ్యవసాయం, ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్య, వైద్య ఆరోగ్య రంగాల్లో ప్రభుత్వం అందిస్తున్న సేవలు, సౌకర్యాలను పరిశీలించారు.

### గిరిజన సంస్కృతి ప్రత్యేక ఆకర్షణ

గిరిజనుల సంప్రదాయాలు, ఆచార వ్యవహారా లు, జీవన విధానం, వారు వినియోగించే సంప్రదాయ వస్తువులతో ఏర్పాటు చేసిన ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఐటిడిఏ పరిధిలో అమలు చేస్తున్న వివిధ అభి వృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన ఛాయాచిత్ర ప్రదర్శనను మంత్రులు పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఐటిడిఏ చేపడుతున్న కార్యక్రమాల వివరాలను డిఐపిఆర్ఓ కెబిఎం సింగ్, డీపీఆర్ఓ ఐ. శ్రీనివాసరావు, డివిజనల్ పిఆర్ఓ జి.వి. రవికుమార్ మంత్రులకు వివరించారు.

ఐటిడిఏ ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్‌తో పాటు గిరిజన సంక్షేమ శాఖ, వీబీ జీ రామ్ జీ, వాటర్‌షెడ్ 2.0, వైద్య ఆరోగ్య, మత్స్య, పశు సంవర్ధక, ఉద్యానవన, వ్యవసాయ, సూక్ష్మ నీటిపారుదల, డీఆర్డీఏ, జీసీసీ తదితర శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రి అచ్చెన్నాయుడు పరిశీలించారు.

న్యాయ శాఖ ఏర్పాటు చేసిన స్టాల్‌ను కూడా మంత్రులు సందర్శించారు. మండల న్యాయ సేవాధికార సంస్థల ద్వారా ప్రజలకు అందు తున్న ఉచిత న్యాయ సేవలు, న్యాయ సహా యం, ప్రజలకు అందుబాటులో ఉన్న సేవల గురించి అధికారులు వివరించారు.ఈ కార్యక్ర మంలో శాసనమండలి సభ్యులు గాదె శ్రీనివా సులు నాయుడు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, ఎమ్మెల్యేలు బోనెల విజయచంద్ర, నిమ్మక జయకృష్ణ, జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి, ఎస్పీ ఎస్.వి. మాధవ్ రెడ్డి, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇక నిరంతర కార్యక్రమంగా జలధార- జలహారతి

- తాగు నీటికి ఇబ్బంది లేకుండా ముందస్తు ప్రణాళిక
- సాధారణం కంటే 39 శాతం మేర లోటు వర్షపాతం సూచనలు
- ఎల్ నినోపై ప్రజలకు పూర్తి స్థాయి అవగాహన కల్పించాలి
- జలధార-జలహారతి పై సీఎం చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్



ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి

జలధార- జలహారతి కార్యక్రమాన్ని నిరంతర కార్యక్రమంగా చేపట్టాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావం అంచనాలకు మించి ఉన్నందున నీటి వనరుల పరిరక్షణ, తాగు నీటి సరఫరా, పంటల రక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జలధార- జలహారతి కార్యక్రమంపై శనివారం క్యాంప్ కార్యాలయం నుంచి సీఎం చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జలధార-- జలహారతి కింద మొత్తంగా 82,865 పనులను గుర్తించగా..79,826 పనులు పూర్తి చేసినట్టు అధికారులు సీఎంకు వివరించారు. మొత్తం రూ.3,409.35 కోట్ల పనులు మంజూరు చేసినట్లు తెలిపారు. చెరువులు, ఫీడర్ ఛానళ్లు, ఫార్మ్ పాండ్లు, ట్రెంచ్‌ల తవ్వకం వంటి పనులను చేపట్టినట్టు స్పష్టం చేశారు. ఈ ఏడాది ఎల్ నినో తీవ్రస్థాయిలో ప్రభావం చూపుతుందని అంచనాలు ఉన్నాయని తద్వారా వర్షపాతం సాధారణం కంటే 39 శాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. జూన్--డిసెంబర్ మధ్య సాధారణ వర్షపాతం 867 మిల్లీ మీటర్ల మేర నమోదు అవుతుందని ప్రస్తుతం 525 మి.మీ. మాత్రమే నమోదు అవ్వుతుందన్న అంచనాలు వస్తున్నాయని అధికారులు తెలిపారు. ఆగస్టులో 56 శాతం మేర లోటు వర్షపాతం ఉండే ప్రమాదం ఉందని చెప్పారు. రిజర్వాయర్ల నీటి నిల్వలపైనా ఎల్‌నినో ప్రభావం కనిపిస్తోందని అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ బేసిన్లల్లో ప్రస్తుతం 563.05 టీఎంసీల నీటి నిల్వలు మాత్రమే ఉన్నాయని...గత ఏడాది ఇదే సమయానికి 825.67 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు వివరించారు. ఆగస్టు నుంచి భూగర్భజల మట్టాలు మరింత పడిపోయే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉండే సూచనలు ఉండటంతో తాగు నీటి నిల్వలు, సరఫరా పై పక్కాగా ప్రణాళికలు చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వెలుగోడు, గోరకల్లు, అవుకు, జీడిపల్లి, చెర్లోపల్లి తదితర రిజర్వాయర్లలో తాగు నీటి అవసరాల కోసం నీటిని నిల్వ చేయాలని సూచించారు. నాగార్జునసాగర్ కాలువల ద్వారా వివిధ జిల్లాల తాగునీటి అవసరాలకు నీటి కేటాయింపులను సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారు.

**అందుబాటులోకి వచ్చిన నీటిని ఒడిసి పట్టండి**

ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు వస్తున్నప్పటికీ రాష్ట్రంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవడం లేదని...ప్రాజెక్టుల్లోకి వస్తున్న నీటిని సమర్థంగా వినియోగించుకుని రిజర్వాయర్‌లను వీలైనంత మేర నింపాలని సూచించారు. ఇప్పటికే అందుబాటులో ఉన్న నీటి వనరులను జాగ్రత్తగా వినియోగించుకో వడంతో పాటు భూగర్భ జలాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. తాగు నీటి వసతి పూర్తిస్థాయిలో అందుబాటులో లేని ప్రాంతాలను గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. అవసరమైన ప్రాంతాలకు నీటిని సరఫరా చేసేందుకు ట్యాంకర్లను ముందుగానే సిద్ధం చేసుకోవాలని చెప్పారు. వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పటికీ ఇప్పటికే సాగులో ఉన్న పంటలను కాపాడేం దుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. అందుబాటులో ఉన్న నీటిని ప్రాధాన్యతల మేరకు వినియోగిస్తూ పంటలకు అవసరమైన నీటి సరఫరా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్‌లో తక్కువ నీటి వినియోగంతో సాగు చేసే పంట లను ప్రోత్సహించాలని సూచించారు. నీటి లభ్యత తగ్గిన పరిస్థితుల్లోనూ పరిశ్రమలకు అవసరమైన నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు తెలిపారు. నీటి వినియోగంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సీఎం సూచించారు. ఈ విష యంలో జిల్లా కలెక్టర్లు క్రియాశీలకంగా వ్యవ హరించి, క్షేత్రస్థాయిలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

**పశుగ్రాసం కొరత రాకుండా చర్యలు**

వర్షాభావ పరిస్థితుల కారణంగా పశుగ్రాసం కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. పశువులకు అవసరమైన మేత, నీటి లభ్యతను నిర్ధారించడంతో పాటు అవసరమైన చోట్ల గోకులాలను సిద్ధం చేయాలని సూచించారు. పశు సంపదకు ఎలాంటి ఇబ్బంది తలెత్త కుండా జిల్లా స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని చెప్పారు. ముందస్తు ప్రణాళికతో పనిచేస్తే భవిష్యత్‌లో ఇబ్బందుల ను సమర్థంగా ఎదుర్కోవచ్చని పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సీఎం ఆదేశించారు. నీటి వనరుల సంరక్షణ అనేది నిత్యం జరగాలని చెప్పారు. వివిధ కారణాల వల్ల చాలా కాలంగా నీటి లభ్యత లేని చెరువులు, కాల్వలను గుర్తించి నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే అదనపు నీరు ఉన్న ప్రాంతాల నుంచి నీటి కొరత ఉన్న ప్రాంతాల కు మైక్రో బేసిన్ అనుసంధాన అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమావేశంలో మంత్రి నిమ్మల రామానాయుడు, ఇరిగేషన్, వ్యవసాయ, పంచాయతీరాజ్ శాఖల ఉన్నతాధికారులు, వివిధ జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.